


సూర్య
www.suryaa.com
19వ వసంతంలోకి ...

ఉత్తరాంధ్ర
విశాఖపట్నం, శ్రీకాకుళం
విజయనగరం

సోమవారం 17-11-2025 పేజీలు : 16


## వైభవంగా అప్పన్న స్వర్ణ తులసీదళార్చన వేడుక..



2వ పేజీలో

శ్రీ రాధామదన మోహన స్వామి ఆలయంలో

## లక్ష దీపోత్సవ ఉత్సాహం..



2వ పేజీలో

చురుగ్గా మార్గశిర మాస

## ఉత్సవ ఏర్పాట్లు



విశాఖపట్నం, నవంబర్ 16, మేజర్‌న్యూస్: ఉత్తరాంధ్ర ఇలవేల్పు శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి మార్గశిర మాస ఉత్సవ ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయి.

(తరువాయి 2వ పేజీలో)

# సీపీ యాక్షన్ ప్లాన్‌పై సర్వత్రా ఆసక్తి...!

- సర్కార్ కు చుక్కలు చూపిస్తున్న గో మాంసం నిల్వ కేసు..!
- కూటమి ప్రభుత్వంపై విపక్షాల ఎదురుదాడి
- ఇప్పటికే కేసు నమోదు చేసిన పోలీసులు
- విచారణలో జాప్యం పై విమర్శలు
- సిపిని కేసు వివరాలు అడిగి తెలుసుకున్న డీసీఎం
- సమగ్ర విచారణ చేయాలని ఆదేశాలు
- ఈ కేసు పై లోతుగా విచారణ జరుగుతుందంటున్న సిపి






(క్రైం బ్యూరో : మేజర్ న్యూస్)

విశాఖ..ఆనందపురం మండలం సమీపంలో ఉన్న శ్రీ మిత్ర కోల్డ్ స్టోరేజ్ లో భారీ మొత్తంలో గో మాంసం నిల్వ చేసిన కేసుపై విచారణ జరుగుతోందన్న విషయం తెలిసిందే. అయితే కేసు పురోగతిపై పెద్ద ఎత్తున విమర్శలు వస్తున్నాయి. ప్రతిపక్ష పార్టీ నేతలు కూటమి ప్రభుత్వంపై ఆరోపణలు గుప్పిస్తున్నారు.అధికార పార్టీ నేతల సహకారంతో ఆనందపురం సమీపంలో ఉన్న మిత్ర కోల్డ్ స్టోరేజ్ లో భారీ మొత్తంలో గో మాంసం నిల్వ చేసి విదేశాలకు ఈ మాంసం ఎగుమతి చేస్తున్నారంటూ ఎదురు దాడి చేస్తున్నారు.మరోపక్క హిందూ సంఘాలు కూడా ఈ వ్యవహారంపై తీవ్ర అభ్యంతరం

(తరువాయి 2వ పేజీలో)

## మాయల్లో మహానీయుడు..బాబు..!



- మాజీమంత్రి గుడివాడ అమర్నాథ్ ఘటన వాక్యాలు
- సీఐఐ సదస్సులో పెట్టుబడులన్నీ ఒక మిథ్య
- పబ్లిసిటీ పీక్  రియాలిటీ టోటల్ ల్యాప్స్
- వైజాగ్ సమ్మిట్‌లో వేదిక మీద మంత్రులు తప్ప కనిపించని పారిశ్రామికవేత్తలు
- కొత్త పెట్టుబడులేమిటో స్పష్టంగా చెప్పలేని కూటమి ప్రభుత్వం

3 లో

## యలమంచిలి ఎమ్మెల్యే సుందరపు వివరణ..!



- ప్రజాసేవకే తన జీవితం అంకితం
- పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ సూచనల మేరకు పనిచేసుకుంటూ వెళ్తా
- ల్యాండ్ విషయంలో నన్ను ఇరికించే ప్రయత్నం చేశారు..!
- తనపై వచ్చిన ఆరోపణలన్నీ అవాస్తవాలే
- నేను పుట్టక ముందు నుండే ఆ స్థల వివాదం ఉంది..
- నా నియోజకవర్గంలో అబివృద్ధి ఏంటో ప్రజల కు చూపించా

\- ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్

2వ పేజీలో

# సిపి యాక్షన్ ప్లాన్ పై సర్వత్రా ఆసక్తి !

**మొదటిపేజీ తరువాయి**

వ్యక్తం చేస్తున్నాయి.కూటమి సర్కార్ లో ఉన్న బిజెపి నేతల సైతం ధ్వజమెత్తుతున్నారు. నిందితులపై ప్రభుత్వం మెతక వైఖరి ప్రదర్శిస్తుందంటూ మండిపడుతున్నారు!!మొత్తానికి ఈ వ్యవహారం కూటమి పెద్దల మధ్య చిచ్చు రేపే విధంగా మారింది.గో మాంసం నిల్వ ఉంచిన గోడౌన్ నిర్వహకులు కూటమిలోని ఒక పార్టీకి చెందిన వ్యక్తి అంటూ ఇప్పటికే వైసిపి చెబుతూ వస్తుంది.అధికార పార్టీ నేతలకు ఈ వ్యవహారంలో సంబంధాలు ఉన్నట్లు ఆరోపణలు గుప్పిస్తుంది.ఈ కేసు విచారణలో జాప్యం నిందితులను కాపాడటం కోసమేనని వైసీపీ నేతలు ఆరోపిస్తున్నారు.మరోపక్క బిజెపి అధిష్టానం కూడా సీరియస్ గా ఉంది.పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ కూడా దీనిపై స్పందిస్తూ పూర్తిస్థాయిలో సమగ్ర విచారణ జరిపి నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలంటూ డిమాండ్ చేస్తున్నారు.డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సైతం స్పందించి విశాఖ సిపి డాక్టర్ శంఖబ్రత బాగ్చి ని నేరుగా వివరాలు అడిగి తెలుసుకుని ఈ విచారణ వేగవంతం చేయాలని ఆదేశాలు జారీ చేసినట్లు తెలుస్తుంది. అటు టిడిపి కూడా స్పందించి సమగ్ర విచారణ జరపాలని చెప్పడం జరిగింది.అయితే కూటమి నేతలనుంచి తీవ్ర ఒత్తిళ్లు ఉండటంతో విశాఖ సిపి తొందర పడకుండా కూలంకషంగా కేసు వివరాలను పూర్తిస్థాయిలో రాబట్టి అసలు నిందితులెవరు ఈ వ్యవహారం వెనకాల ఉన్న పెద్ద తలకాయలు ఎవరు అనే విషయం తెలుసుకునేందుకు విచారణ వేగవంతం చేసినట్లు తెలుస్తుంది.ఒక వెటర్నరీ వైద్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు విజిలెన్స్ అధికారులు స్థానిక పోలీసులు కలిపి ఆనందపురం మండలం, మామిడిలోవ పంచాయతీలోని మిత్ర కోల్డ్ స్టోరేజ్ లో లక్షా 89 వేల కిలోల (189 టన్నులు) గో మాంసాన్ని స్వాధీనం చేసుకున్న సంగతి తెలిసిందే. ఇది గేదె మాంసం అని చెప్పి అనుమతులు




పొంది అక్రమంగా నిల్వ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. గేదె మాంసం అని చెప్పి అనుమతులు పొంది, నిషేధిత గో మాంసాన్ని అక్రమంగా నిల్వ చేసి, విదేశాలకు ఎగుమతి చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.గో మాంసం బాపట్ల నుంచి హైదరాబాద్ వెళ్లి అక్కడి నుంచి విశాఖపట్నం ఆనందపురంలో కోల్డేజ్ స్టోర్ కి చేరుకోవడం లో అధికారి పార్టీ నాయకుల పాత్ర ఉందని ప్రతిపక్ష పార్టీల నేతలు తీవ్రంగా ఆరోపిస్తున్నాయి.ఇక్కడ పట్టుబడిన మాంసాన్ని హైదరాబాద్ ల్యాబ్ కు పంపించి తర్వాత వచ్చిన నివేదికలు చూస్తే చాలావరకు గో మాంసం, ఎద్దు మాంసం ఇక్కడ లభించినట్లు తెలుస్తుంది అన్నారు. ఇంత భారీ ఎత్తున ఒక్కసారిగా గోమాంసం దొరకడంతో హిందూ సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. కూటమి ప్రభుత్వం కళ్ళు మూసుకుని పాలన చేస్తుందని విమర్శలు గుప్పిస్తున్నాయి. బిజెపి కూడా ఈ వ్యవహారంపై మెతక వైఖరి ప్రదర్శిస్తుండడం పట్ల మండిపడుతున్నాయి.కోల్డ్ స్టోరేజ్ నిర్వాహకులు ఈ వ్యవహారం పెద్దది కాకుండా ఉండేందుకు కొంతమంది రాజకీయ నాయకులకు భారీగా ముడుపుల చెల్లించినట్లు ఆరోపణలు కూడా వస్తున్నాయి.అందుకే ఈ కేసు విషయంలో జాప్యం జరుగుతుందని పలువురు గుసగుసలాడుతున్నారు.ఏదైనప్పటికీ కూడా విశాఖలోని ఆనందపురంలో భారీగా పట్టుబడిన గోమాంసం కూటమి ప్రభుత్వానికి చెడ్డ పేరుని తీసుకువచ్చే విధంగా ఉందని కూటమి నేతలే చెప్పడం విశేషం.అయితే ఇది ఇలా ఉండగా విశాఖ సిపి మాత్రం ఈ కేసు పై సీరియస్గా దృష్టి సారించినట్లు తెలుస్తుంది.ఈ కేసుకు సంబంధించి ఇప్పటికి డైరెక్ట్ ఇంటెలిజెన్స్ అధికారులు కీలక నిందితుడు ను అరెస్టు చేశారు.ప్రస్తుతం సెంట్రల్ జైల్లో రిమాండ్ ఖాదీ గా ఉన్నాడు. కీలక నిందితుడు నుండి అసలైన సమాచారం రాబట్టేందుకు అనందపురం పోలీసులు మూడు రోజుల క్రితమే న్యాయస్థానం లో ,పిటి వారెంట్ దాఖలు చేశారు.కానీ ఇప్పటి వరకు న్యాయస్థానం నుండి ఎటువంటి అనుమతి రాలేనట్లు తెలుస్తోంది. గో మాంసం కేసు లోతదుపరి విచారణను మరెంత వేగవంతం చేశారు.దీని వెనుకున్న పెద్ద తలకాయలను పట్టుకునేందుకు లోతుగా దర్యాప్తు చేస్తున్నారు.రాజకీయ ఒత్తిళ్లు ఉన్నప్పటికీ కూడా ఒక మంచి అధికారిగా పేరున్న సిపి చాకచక్యంగా వ్యవహరిస్తూ ఈ కేసు విచారణను ముందుకు నడిపిస్తున్నారు. ఈ కేసులో అసలు నిందితులను పట్టుకునేందుకు సన్నద్ధమవుతున్నారు.ఒక్క పక్క కేసు ను సీరియస్ గా తీసుకున్న సీపీ..ఈ కేసులో ఎంత మంది దొంగలు ఉన్నారో తెలియాల్సి ఉంది.

**హిందూ ధర్మ సంఘాలు ఆగ్రహం..!**

విశాఖ అనందపురం మండలం మామిడి లోవ శ్రీమిత్ర కోల్డ్ స్టోరేజ్ లో గత అక్టోబర్ 3 తేదీన 189 టన్నుల గో మాంసం దొరకని విషయం తెలిసిందే.ఇంత పెద్ద గో మాంసం దొరకడంతో విశ్వ హిందు పర్షిత్ సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి.హిందువుల మనోభావాలను దెబ్బ తీసేందుకే గో మాంసలు పేరుతో అమ్మకాలు చేస్తూ ఇతర దేశాలకు ఎగుమతులు చేస్తున్నారని మండిపడ్డాతున్నారు. ఇంత దారుణ ఘటన పై కఠినమైన చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో ఆందోళన మరెంత ఉద్రిక్తత చేస్తామని హెచ్చరిస్తున్నారు!

# యలమంచిలి ఎమ్మెల్యే సుందరపు వివరణ..!

**విశాఖ సిటీ, నవంబర్ 16, మేజర్‌న్యూస్:** ఓ ల్యాండ్ విషయంలో తనను అనవసరంగా ఇరికించి తన ప్రతిష్టకు భంగం కలిగించిన వారిని వదిలే ప్రసక్తి లేదని ఎలమంచిలి జనసేన ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ పేర్కొన్నారు.ఆదివారం ఆయన విశాఖలో మీడియాతో మాట్లాడుతూ ఒక ల్యాండ్ విషయంలో తాను తల దూర్చి సెటిల్మెంట్ చేస్తున్నట్లు కొందరు అసత్య ఆరోపణలు చేశారని అలాగే ఈ వ్యవహారంలో ఇరు పార్టీలను బ్లాక్ మెయిల్ చేసి భారీగా డబ్బులు డిమాండ్ చేసినట్లు వస్తున్న ఆరోపణలు నిజం కావని చెప్పారు. ఒక ప్రజాప్రతినిధిగా తన నియోజకవర్గంలో ప్రతి సమస్య తన దృష్టికి వస్తుందని ఆ సమస్యలను పరిష్కరించేందుకు తాను చొరవ చూపిస్తానని తెలిపారు.ఇలా ప్రతి సమస్య పరిష్కారానికి తాను కృషి చేస్తూ ఉంటే మరో పక్క కొందరు పనిగట్టుకుని తనపై బురద చల్లడానికి ప్రయత్నాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు.విపక్ష పార్టీకి చెందిన ఒక పత్రిక తనపై తప్పుడు రాతలు రాసి తన ప్రతిష్టకు భంగం కలిగే విధంగా వ్యవహరించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.జనసేన పార్టీ అధినేత అలాగే రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి ప్రతి ఎమ్మెల్యే సంబంధించిన అప్డేట్స్ వెళ్తూ ఉంటాయని,ముఖ్యంగా జనసేన ఎమ్మెల్యేలకు సంబంధించి ప్రతి వివరము ఆయన నోటీస్ కి వెళుతుందన్నారు.ఈ క్రమంలోనే తనపై వచ్చిన ఆరోపణలు ఆయన దృష్టికి వెళ్లాయని అన్నారు.అయితే ఆయన దృష్టికి వెళ్లడం తప్పులేదు అయితే అవి తప్పుడు ఆరోపణలు అనే విషయం ఆయన దృష్టికి కూడా వచ్చిందని చెప్పారు.తాను ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి ఇప్పటివరకు ఏనాడు కూడా అధికార దుర్వినియోగ పాల్పడలేదని స్పష్టం చేశారు. తాను అధికారంలో లేనప్పుడు కూడా ప్రజలకు మంచే చేశానని చెప్పారు.ప్రజలకు సేవ చేయడమే తన జీవిత ఆశయమని పేర్కొన్నారు.తన మీద ఎవరు ఎన్ని రాళ్లు వేసిన తనకు ఒరిగేది ఏమీ లేదని చెప్పారు. కానీ ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా తన మీద లేనిపోని ఆరోపణలు చేస్తూ అటు జనసేన పార్టీకి ఇటు రాష్ట్ర ప్రభుత్వానికి చెడ్డ పేరు తేవాలని తీసుకు వస్తున్న కొందరు ప్రయత్నాలు నెరవేరవని వెల్లడించారు. ఈ విషయంలో అనవసరంగా ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను తీసుకురావడం సరైంది కాదని అన్నారు. తాను ఎప్పుడూ ప్రజల కోసమే పని చేస్తానని, ప్రజల మంచి కోసమే పని చేస్తానని, ప్రజా సంక్షేమమే బాధ్యతగా భావించి తాను ముందుకు వెళ్తానని ఆయన స్పష్టం చేశారు.

## వైభవంగా అప్పన్న స్వర్ణ తులసీదళార్చన వేడుక..

(ప్రత్యేక ప్రతినిధి : మేజర్ న్యూస్)



సింహాచలం సింహాద్రిప్పన్న కు స్వర్ణ తులసీదళార్చన ప్రధాన అర్చకులు,ఆలయ అధికారులు ఆధ్వర్యంలో శాస్త్రోక్తముగా స్వామివారికి 108 బంగారు పుష్పాలతో అత్యంత వైభవంగా స్వర్ణ తులసీదళార్చన నిర్వహించారు. స్వర్ణ,తులసీదళార్చనలో భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వర్ణ తులసీదళార్చన వైభవంగా జరిపారు, సింహాచల పుణ్య క్షేత్రములో దేవస్థాన వేదపండితుల వేదమంత్రాల, నాదస్వర మంగళ వాయిద్యాలతో శాస్త్రోక్తంగా స్వర్ణ తులసీదళార్చన వైభవంగా నిర్వహించారు. అర్చకులు వేకువ జామున స్వామిని సుప్రభాత సేవతో మేల్కొలిపి ప్రాతఃకాల పూజలు సాంప్రదాయ బద్దంగా నిర్వహించారు. శ్రీ దేవి, భూదేవి సమేత శ్రీ గోవింద రాజు స్వామి వారిని సర్వాంగ సుందరంగా అలంకరించి ఆలయ కల్యాణ మండపములో వేదికపై అధీష్టింప జేసి వేద మంత్రాలు నాధ స్వర మంగళ వాయిద్యాల నడుమ స్వామి వారి స్వర్ణ తులసీదళార్చన, సేవ వైభవంగా..కన్నుల పండుగగా చేశారు. ప్రత్యక్షంగా భక్తులు స్వామి వారి ఆర్జిత సేవలలో పాల్గొని తరించారు.

# చురుగ్గా మార్గశిర మాస ఉత్సవ ఏర్పాట్లు

**మొదటిపేజీ తరువాయి**



దేవస్థానంలో ప్రతి ఏడాది మార్గశిర మాస ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. ఇందులో భాగంగా ఈ ఏడాది మార్గశిర మాస ఉత్సవాలు ఈనెల 21 తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. ఉత్సవాలు ప్రారంభానికి ముందుగా ప్రతి ఏడాది కార్తీక శుద్ధ ఏకాదశి పర్వదినాన ఉత్సవ రాట వేసి న అనంతరం ఉత్సవ పనులు ప్రారంభమవుతాయి. ఇప్పటికే అమ్మవారి దేవస్థానంలో ఉత్సవ రాట వేసిన అధికారులు ఉత్సవ పనులను వేగవంతం చేశారు. ఇప్పటికే రెండు పర్యాయాలు వివిధ శాఖల అధికారులతో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ అధ్యక్షతన తొలి ఉత్సవ సమన్వయ సమావేశం వివిధ అధికారులతో జరిగింది. ఆయా శాఖ అధికారులు సిబ్బంది చేయాల్సిన పనులపై దిశా నిర్దేశం చేశారు. మరోవైపు ఉత్సవ పనులకు సంబంధించి ఆలయ అధికారులు టెండర్లు పిలిచి ఖరారు చేశారు. అలాగే ఆహ్వాన పత్రికలు ముద్రించి ప్రముఖులకు స్వయంగా అధికారులు అందజేస్తున్నారు.నెలరోజులపాటు జరగనున్న ఉత్సవాలకు లక్షలాది మంది భక్తులు అమ్మవారి ఆలయానికి తరలి వస్తారు. అందుకు అనుగుణంగా ఉత్సవ ఏర్పాట్లను దేవాదాయశాఖ అధికారులు చేస్తున్నారు. దేవస్థానం నుంచి టౌన్ కొత్త రోడ్ వరకు క్యూ లైన్లు ఏర్పాటు చేస్తున్నారు. అలాగే ఉత్సవాల్లో ప్రతిరోజు 3000 మంది నుంచి 5000 మంది భక్తులకు అన్నదానం నిర్వహించేలా కొత్త రోడ్ లోని జగన్నాథ స్వామి దేవస్థానం ప్రాంగణాన్ని తీర్చిదిద్దుతున్నారు. అలాగే జీజే సత్రం వద్ద వంటలు వండే కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నారు. ఉత్సవాలు అందరికీ తెలిసేలా ఉత్తరాంధ్రవ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో వాల్ పోస్టర్లు అంటిస్తున్నారు.మరోవైపు ఉత్సవాల్లో సేవలందించడానికి సుమారు 200 మంది వాలంటీర్లను ఎంపిక చేస్తున్నారు. ఉత్తరాంధ్రలోని వివిధ ఆలయాల్లో పనిచేస్తున్న ఉద్యోగులను ఉత్సవాల్లో డిప్టేషన్ పై నియమించే అంశాన్ని దేవదేశాక ఉన్నతాధికారులు పరిశీలిస్తున్నారు. ఉత్సవ ఏర్పాట్లను ఎప్పటికప్పుడు అధికారులు పర్యవేక్షిస్తున్నారు. మరోవైపు జిల్లా కలెక్టర్ కూడా ఉత్సవ పనులపై దేవస్థానం అధికారులతో ఎప్పటికప్పుడు చర్చిస్తున్నారు.

## శ్రీ రాధామదన మోహన స్వామి ఆలయంలో లక్ష దీపోత్సవ ఉత్సాహం..

**విశాఖ సిటీ, నవంబర్ 16, మేజర్‌న్యూస్:**విశాఖ..ఆనందపురం మండలం గంభీరం లో శ్రీ రాధామదన మోహన స్వామి ఆలయంలో హరే కృష్ణ మూవ్మెంట్ ఆధ్వర్యంలో ఆదివారం లక్ష దీపోత్సవం ఘనంగా నిర్వహించారు.మొదటి గా హరే కృష్ణ మూవ్మెంట్ ప్రెసిడెంట్ నిష్కించన భక్త దాస్ ఆకాశ దీపాన్ని వెలిగించి దిపోత్సవం ప్రారంభించారు.అనంతరం తులసి పూజ, శ్రీ రాధామదన మోహన విగ్రహాలకు నూతన అలంకరణతో దీప,దూప హారతిలతో స్వామికి అందించారు.నాట్య రసజ్ఞ స్కూల్ అఫ్ డ్యాన్స్ చిన్నారులతో హేమ, సాయి.. కృష్ణ లీలలను నృత్యంగా ప్రదర్శించారు.దిపోత్సవం కార్యక్రమం కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యదురాజా దాస, అంబరీషదాస్ తదితరులు పాల్గొన్నారు.

# మాయల్లో మహనీయుడు..బాబు..!

- **గతంలో కుదుర్చుకున్న వాటితోనే మరలా కొత్త ఒప్పందాలు**
- **పాత సినిమాకే కొత్త పేరు పెట్టిన చంద్రబాబు**
- **సమ్మిట్ పేరుతో తండ్రీ కొడుకుల పరస్పర డబ్బా**
- **ప్రచారం కోసం కోట్లాది రూపాయల ప్రజాధనం వృధా**
- **2023లో అదే వైజాగ్‌లో జీఐఎస్ గ్రాండ్ సక్సెస్**

**విశాఖ సిటీ, నవంబర్ 16, మేజర్‌న్యూస్:** వైజాగ్ వేదికగా కూటమి ప్రభుత్వం నిర్వహించిన సీఐఐ భాగస్వామ్య సదస్సు ఒట్టి బూటకమని వైయస్సార్‌సీపీ అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ స్పష్టం చేశారు. విశాఖపట్నంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ... వైజాగ్ సమ్మిట్‌లో వేదిక మీద మంత్రుల తప్ప పారిశ్రామికవేత్తలెవరూ కనిపించలేదని ఆరోపణ చేశారు. 2023లో అదే విశాఖలో నిర్వహించిన జీఐఎస్‌లో నాటి సీఎం వైయస్ జగన్‌తో పాటు, భారత పారిశ్రామిక దిగ్గజాలు ముఖేష్ అంబానీ, కరణ్ ఆదానీ, దాల్మియా, నవీన్ జిందాల్, సంజయ్ బంగర్, భజంకా తదితరులు ఒకే వేదికపై కూర్చున్నారని గుర్తు చేశారు . అప్పటి, ఇప్పటి రెండు వేదికలను చూస్తే ఎవరు పారిశ్రామిక వేత్తలను బెదిరించారో తెలుస్తుందని అన్నారు. వైయస్సార్సీపీ పథకాలను పేర్లు మార్చి అమలు చేస్తున్న చంద్రబాబు కేవలం క్రెడిట్ చోరీ మాత్రమే కాదని విజన్ చోరీ కూడా అని మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ వ్యాఖ్యానించారు. నాలుగు దఫాలు ముఖ్యమంత్రిగా పని చేసిన చంద్రబాబుకు ఏనాడూ 974 కిలోమీటర్ల తీర ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలన్న ఆలోచన రాలేదని వైయస్.జగన్ హయాంలో ప్రతి 50 కిలోమీటర్లకు షిషింగ్ హార్బర్ లేదా పోర్టు నిర్మాణం ప్రారంభిస్తే.. అది కూడా తన ఆలోచన అని చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. సముద్ర తీరంలో పోర్టులు, ఫిషింగ్ హార్బర్ల నిర్మాణం వైయస్.జగన్ విజన్ అయితే.. బికినీ ఫెస్టివల్స్ పేరుతో జల్సాలు చంద్రబాబు ప్రభుత్వ విజన్ అని మండిపడ్డారు. స్టీల్ ప్లాంట్ పై చంద్రబాబు వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన అమర్నాథ్ రాష్ట్రంలో అతిపెద్ద పరిశ్రమను కాపాడలేక, ఉద్యోగులను నిందిస్తున్న కూటమి ప్రభుత్వం రానున్న రెండేళ్లలో ఏ విధంగా 40 లక్షల ఉద్యోగాలిస్తుందని నిలదీశారు.చంద్రబాబు పెట్టుబడుల లెక్క ఓ మోసం... విశాఖ వేదికగా జరిగిన పార్టనర్ షిప్ సమ్మిట్ లో చంద్రబాబు చేసిన ఎంఓయూలు.. పెట్టుబడులకు సంబంధించి ఆయన చెప్పిన మాటలమీద ఎవరికీ పెద్దగా ఆశల్లేవు అన్నారు. కారణం చంద్రబాబు చేసిన కార్యక్రమాలు, గతంలో జరిగిన అనుభవాలే దానికి ప్రామాణికం అని చెప్పారు. 2014%-%19 మధ్యలో చంద్రబాబు విశాఖ వేదికగా మూడు దఫాల్లో పార్టనర్ షిప్ సమ్మిట్స్ నిర్వహించి ఒక దఫా రూ.6 లక్షల కోట్లు, మరోసారి రూ.4 లక్షల కోట్లు, ఇంకోసారి రూ.9 లక్షల కోట్లు కలిపి రూ.19 లక్షల కోట్లు పెట్టుబడులు, 40 లక్షల మందికి ఉద్యోగాలు కల్పిస్తామని మూడో దఫా ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు చంద్రబాబు చెప్పారు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చంద్రబాబు ప్రభుత్వం 2015, 2016, 2017లో చెప్పిన ఒప్పందాలు ఏ మేరకు కార్యరూపం దాల్చాయి, ఎంత మేరకు పెట్టుబడులుగా రూపాంతరం చెందాయో చూస్తే కేవలం రూ.35 వేల కోట్లు మాత్రమే వచ్చాయి అని. అంటే వారు చేసుకున్న ఒప్పందాలతో పోల్చి చూస్తే... కేవలం 2శాతం పెట్టుబడులు మాత్రమే కార్యరూపం దాల్చాయి అని చెప్పారు. వాస్తవానికి పెట్టుబడి కింద మారే ఒప్పందాలకు సంబంధించిన వాస్తవాలు మాత్రమే చెప్పాలి తప్ప.. ప్రజలకు లేనిపోని ఆశలు కలిపించి, యువతకు లేని భ్రమలు కల్పించి మోసం చేయవద్దని ఇప్పటికే అనేకసార్లు చెప్పమని గుర్తు చేశారు.2019 లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చిన తర్వాత 2020 మార్చి నుంచి ఆగష్టు వరకు ఒక దశ, మరలా ఏప్రిల్ నుంచి రెండో దశ కోవిడ్, మరలా 2022 జనవరి వరకు మూడోదశ కోవిడ్ ను చూశాం అన్నారు. అన్నీ సద్దుమణిగిన తర్వాత విశాఖ వేదికగా ఒక ఇన్వెస్టర్స్ సమ్మిట్ ను ఏర్పాటు చేయాలని నిర్ణయించి 2023 మార్చిలో నిర్వహించాం అని చెప్పారు. ఆ రోజు ముఖ్యమంత్రిగా వైయస్.జగన్ చాలా స్పష్టంగా మనం చేసుకున్న ఎంఓయూ పెట్టుబడిగా మారుతుందనుకుంటేనే.. ఒప్పందం కుదుర్చుకోవాలని చెప్పారు. లక్షల కోట్లు అని చెప్పి... అవి వాస్తవ రూపంలోకి రాకపోతే క్రెడిబులిటీ పోయే ప్రమాదం ఉందని కూడా చెప్పారు.



### ఎవరిది విధ్వంసం? ఎవరిది అభివృద్ధి?.:

2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జరుగుతున్న మొదటి సమ్మిట్ ఇది అని ఇందులో కొత్తగా ఏ ఏ పెట్టుబడులను ఆకర్షించారన్నది ఇప్పటికీ కూటమి నేతలు చెప్పడం లేదు అన్నారు. రెండు రోజుల పాటు సభలు జరిగాయని. దేశ వ్యాప్తంగా పారిశ్రామిక వేత్తలు వచ్చి రాష్ట్ర ప్రజలకు ఒక మెసేజ్ ఇస్తారని అనుకున్నట్లు తెలిపారు. అయితే చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ 2019%-%24 మధ్యలో పారిశ్రామిక వేత్తలు అందరూ భయపడిపోయారు, విధ్వంసం చూసి పెట్టుబడికి ముందుకు రాలేదన్నారు. 14 న తొలిరోజు సభ జరిగిందని. చంద్రబాబుతో పాటు వేదిక మీద ఉన్న వ్యాపారవేత్తలు ఫోటో.. వైయస్.జగన్ హయాంలో నిర్వహించిన సమ్మిట్ లో పాల్గొన్న వ్యాపారవేత్తలను చూస్తే.. వాస్తవం అర్ధం అవుతుంది అన్నారు. వైయస్సార్సీపీ హయాంలో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి భయపడి రావడం లేదని దుష్ప్రచారం చేస్తున్న తండ్రీ కొడుకులు 2023లో జరిగిన గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ లో ఆ రోజు వైయస్.జగన్ తో పాటు వేదిక మీద ఉన్న వ్యాపార దిగ్గజాలును గుర్తు చేసుకొవాలి అని చెప్పారు. రిలయన్స్ సంస్థల నుంచి ముఖేష్ అంబానీ, ఆదానీ సంస్థల నుంచి కరణ్ ఆదానీ, దాల్మియాలు, జిందాల్ సంస్థ నుంచి నవీన్ జిందాల్, ఒబెరాయ్ లు, బంగర్ సంస్థల నుంచి సంజయ్ బంగర్, సెంచురీ ప్లైవుడ్స్ నుంచి భజంకా, సైంట్ టెక్నాలజీస్ నుంచి బీ వీ ఆర్ మోహన్ రెడ్డి, జిమ్మార్ సంస్థల నుంచి మల్లిఖార్జున రావు సహా పెద్ద సంఖ్యలో వ్యాపార వేత్తలు గుర్తు చేశారు.

## మారికవలసలో మెడికల్ కళాశాలలు ప్రైవేటికరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ

**మధురవాడ, నవంబర్ 16, మేజర్‌న్యూస్:** గత ప్రభుత్వం వైఎస్ఆర్ సిపి అధ్యక్షుడు జగన్ మోహన్ రెడ్డి ప్రారంభించిన 17 మెడికల్ కాలేజి లను 5 కాలేజి లను ప్రారంభించారు. మిగతా వాటిని కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత అ మెడికల్ కాలేజ్ లను పిపిపి పద్దతి ద్వారా ప్రైవేట్ వ్యక్తులకు దారా దత్తం చేసె విధంగా ప్రయత్నం చేస్తుంది కూటమి ప్రభుత్వం. మెడికల్ కళాశాల ప్రవేటికరణకు వ్యతిరేఖంగా జగన్ మోహన్ ఆదేశాల మేరకు ప్రజా పోరాటంగా ప్రజా వైద్యం ప్రజల హాక్కు అనే నినాదంతో కోటి సంతకాల సేకరణ చేపట్టడం జరిగింది. ఆదివారం మారికవలసలో కోటి సంతకాల సేకరణలో భాగంగా ఈ ప్రాంతంలో ప్రజల మద్దతు సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం 5వ వార్డు అధ్యక్షులు హానుమంతరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భీమిలి నియోజకవర్గం సమన్వయ కర్త మజ్జి శ్రీనివాసరావు పాల్గొని కార్యక్రమం ప్రారంభించారు. అనంతరం ఈ కార్యక్రమం ను ఉద్దేశించి మాట్లాడారు. ప్రజా వైద్యం ప్రజల హాక్కు ప్రతి పేద వారికి విద్యా వైద్యం ఉచితంగా అందించాలనేది రాజ్యంగం హాక్కు ప్రభుత్వం ఎప్పుడు పేద మధ్య తరగతి వారి కోసం పని చేయాలని అన్నారు. ఈ కూటమి ప్రభుత్వం పెద్ద పెద్ద కార్పరేట్ లకే పీపీపీ వారికి ఇవ్వటానికి ప్రధాన్యత ఇస్తున్నారు అని మండిపడ్డారు. జగన్ ప్రతి పక్షం పార్టీ గా ప్రభుత్వం వ్యతి రేఖం గా చేసె కార్యక్రమాలకి వ్యతిరేకంగా మెడికల్ కళాశాల ప్రవేటికరణ వ్యతి రేఖంగా సంతకాల ద్వారా ప్రజా ఉద్యమం చేస్తామని అన్నారు. 2వేల 35 కోట్లు అప్పు చేసారు. అందులో 5 కోట్లు చేయలేరా 50 మెడికల్ కళాశాలలు పూర్తి అవ్వటానికి 3 ఎళ్ళు పడుతుంది. కాని మీరు అది పూర్తి చేయకుండా మీరు



ప్రవేటికరణ చేస్తాంటున్నారు. కాని మీరు లులూ కంపెనీ వారి కోసం ఎకరాలు ఇస్తున్నారు. సాఫ్ట్ వేర్ కంపెనీ అంటున్నారు కాని ఊరు పేరు లేని వారి పిలుస్తున్నారు. పేదవాడు ఎప్పుడు బాగుంటె అప్పుడు అ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. పేదలకు నచ్చే కార్యక్రమం ఒక్కటైనా చేసారా మీరు అని ప్రశ్నించారు. మహిళలకు 15 వందలు అందిందా డ్వాక్ర మాఫీ జరిగిందా అని అడిగారు. ఈ ప్రభుత్వం ఇప్పటికి ఎటువంటి పథకాలు ఇవ్వటం జరగలేదు. కూటమి ప్రభుత్వం లో ఒక్క ఇల్లు ఇచ్చారా వైకాపా ప్రభుత్వం ఎన్ని ఇళ్ళులు ఇచ్చారో ప్రజలందరి కి తెలుసు. చంద్ర బాబుకి ప్రభుత్వం అంటె ప్రవేట్ అని అర్దం అని అన్నారు. ఈ కార్యక్రమంలో 7 వార్డు అధ్యక్షులు పోతిన శ్రీనివాసరావు, జె.ఎస్ రెడ్డి, రిషి కుమార్, లక్ష్మి,కోండమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గ్రంధాలయ వారోత్సవాలు




**విశాఖపట్నం, నవంబర్ 16, మేజర్‌న్యూస్:** నగర శాఖ గ్రంధాలయం ఎంవీపీ కాలనీ విశాఖపట్నం తేదీ ఆదివారం 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవములు సందర్భంగా పాఠశాల విద్యార్థులకు ఈరోజు చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మరియు గ్రంథాలయాధికారి కె వి ఏ ఉమామహేశ్వరరావు పర్యవేక్షణలో నిర్వహించినట్టు తెలిపారు.

## ఘనంగా శ్రీ సత్య సాయి వ్రత పూజలు



**ఆరిలోవ, నవంబర్ 16, మేజర్‌న్యూస్:** పరిపూర్ణ ప్రేమావతారులు, సేవాస్ఫూర్తిప్రదాత,సర్వదేవతాస్వరూపులు భగవాన్ శ్రీ సత్య సాయి బాబా వారి శతవర్ష జన్మదినోత్సవ వేడుకలు సందర్భంగా బి టి ఆర్ నగర్ , ఆరిలోవ లో ఉన్న ఓంకారమందిరం,ఆరిలోవభజన మండలి,సత్యసాయి సేవా సంస్థలు ఆధ్వర్యంలో మల్లేష్ చే 100 గృహాలలో సత్యసాయి దివ్యవ్రతాలు నిర్వహించబడినవి. 101 వ దివ్యవ్రతం ఆదివారం ఉదయం 9 గంటల నుండి 100 మంది కి పైగా దంపతుల తో తోటగరువులో ఉన్న శ్రీ ఎర్ని దుర్గమాంబ కళావేదిక లో ఎం ఎస్ ప్రకాశరావు చే ఎంతో వైభవంగా నిర్వహించారు . విశాఖ జిల్లా సత్యసాయి సేవా సంస్థలు, భక్తులు పాల్గొన్నారు.

## గొన్న కళాశాలలో జాతీయ గ్రంధాలయం వారోత్సవాలు




**విశాఖ ఎడ్యుకేషన్, నవంబర్ 16, మేజర్‌న్యూస్:** గొన్న కళాశాలలో జాతీయ గ్రంధాలయం వారోత్సవాలు ఘనగా ఆదివారం నిర్వహించారు. ఈ వారోత్సవాలు సందర్భంగా గొన్న కాలేజీ కరెస్పాండంట్ హేమచంద్ నాయుడు చీఫ్ గెస్ట్ గా పాల్గొని మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నవంబర్ 14 నుండి 20 వ తేదీ వరకు ఈ జాతీయ వారోత్సవాలు నిర్వహిస్తామన్నారు. విద్యార్థులకు వక్తృత్వ పోటీలు కళాశాలలో నిర్వహించి ప్రతిభ గల వారిని ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. పి. ఎస్.న్.మూర్తి, అకడమిక్ ఇంచార్జి సి.హెచ్. భారతి, లైబ్రేరియన్స్ శ్రీరామ్ మూర్తి, శ్యామలరావు, కళాశాల ఆచార్యులు విద్యార్థులు పాల్గొన్నారు.




## వైసీపీకి బూపాలరాజుపురం సర్పంచ్ రాజీనామా



**దత్తిరాజేరు (మేజర్ న్యూస్) :** మండలంలోని బూపాలరాజపురం గ్రామ పంచాయతీ సర్పంచ్ నేరేడు బిల్లి గురునాయుడు వైసీపీ పార్టీకి రాజీనామా చేసినట్లు తెలిపారు. ఆదివారం పెదమానాపురం సంతతోట వద్ద నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పార్టీలో తనకు గుర్తింపు లేదని, సర్పంచ్ గా గౌరవం లేదని, వైసిపి పార్టీని నమ్ముకుని ఆర్థికంగా నష్టపోయేనని ఆవేదన వ్యక్తం చేశారు. కొంతమంది నాయకులు తనని ఇబ్బంది పెడుతున్నారని, ఇదే విషయం గజపతినగరం మాజీ శాసనసభ్యులు బొత్స అప్పల నరసయ్య వద్ద తన గోడు వినిపించుకున్నప్పటికీ పట్టించుకోలేదని వాపోయారు. దీంతో వైసీపీ పార్టీలోఉన్నా, లేకున్నా, ఒకటేనని నిర్ణయించు కొని పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు.

# రుద్ర దర్శనానికి ఏర్పాట్లు పూర్తి

## లక్ష దీపార్చన కార్యక్రమం పరిసర ప్రాంతాల్ని పరిశీలిస్తున్న పోలీసులు





**పూసపాటిరేగ, నవంబర్ 16, మేజర్ న్యూస్ :** కొవ్వాడలో కార్తీక సోమవార పర్వదినాన నిర్వహించబోయే లక్ష దీపార్చన మహా యజ్ఞం కు సకల ఏర్పాట్లు పూర్తయినట్లు ప్రముఖ ఆధ్యాత్మిక నిర్వాహకుడు, కొవ్వాడ సర్పంచ్ కోట్ల రఘు స్పష్టం చేశారు. అందులో భాగంగా ప్రముఖుల తాకిడితోపాటు భక్తులు సంఖ్య విపరీతంగా పెరగనున్నట్లు అంచనాలు నిన్నంటడంతో చారిత్రాత్మక రుద్ర ప్రదేశాన్ని సీఐ రామకృష్ణ సిబ్బందితో కలిసి ఆదివారం పరిశీలించారు. కార్యక్రమాల విధివిధానాలను, భక్తుల సౌకర్యాలు, అధిక సంఖ్యలో వచ్చే వాహనాలను పార్కింగ్ చేసే స్థలాలపై ఆధ్యాత్మిక నిర్వాహకుడు కోట్ల రఘు తో సిఐ రామకృష్ణ చర్చించారు. భక్తులు అసౌకర్యం లేకుండా కిలోమీటర్ దూరంలోనే పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేసినట్లు రఘు సీఐటీ వివరించారు. అదే విధంగా వాహనాలు, కొవ్వాడ మహిమాన్విత రుద్రుని వద్దకు చేరుకునేందుకు ఆరు రూట్లో ఉన్నట్లు పోలీసులకు స్పష్టం చేశారు. తన సొంత నిధులతో రహదారులను కొవ్వాడకు చేరుకునేందుకు చోడమగ్రహారం జాతీయ రహదారి నుంచి, అదేవిధంగా గొల్లపేట నుంచి ప్రముఖ చారిత్రిక రుద్రను వద్దకు చేరుకునేందుకు మార్కు ఉన్నట్లు తెలిపారు అదేవిధంగా కందివలస సాయిబాబా పుణ్యక్షేత్రం నుంచి నేరుగా మహిమాన్విత శివ క్షేత్రానికి చేరుకునేందుకు మార్గం ఉండగా, తాళ్ల పేట, గుంపాం రూట్ లతోపాటు చింతపల్లి వెళ్లే రహదారి మార్గంలో సబూరి పరిశ్రమ నుంచి కూడా భక్తులు మహిమాన్విత రుద్ర ప్రదేశానికి చేరుకునేందుకు మార్గాలని ఏర్పాటు చేసినట్లు ఈ సందర్భంగా సిఐ కి వివరించారు. అదే విధంగా ఉదయం 6 గంటల నుంచి మహన్యాస రుద్రాభిషేకాలు, కుంకుమ పూజలు, దేవతారాధనలు, మరో అపురూప ఘట్టమైన వెయ్యి బిందువులతో ముత్తైదువులు వచ్చి మహిమాన్విత రుద్రునికి జలాభిషేకాలను నిర్వహించే కార్యక్రమం ఉంటుందన్నారు. అదే విధంగా జిల్లా నలుమూలల నుంచి వచ్చే అయ్యప్ప స్వాములకు పదివేల వరకు వస్తారన్న హంసనాలు ఉండడంతో వారికి అల్పాహారాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. చివరి ఘట్టమైన లక్షద్వీపోత్సవ కార్యక్రమం సాయంత్రం నాలుగు గంటల నుంచి ఏర్పాటు చేసినందున ఈ కార్యక్రమాన్ని జిల్లా నలుమూల నుంచి భక్తులు వచ్చి దీపారాధన చేస్తారన్న నమ్మకంతో ఈ కార్యక్రమము విజయవంత అవుతుందన్న బలంగా విశ్వసిస్తున్నట్లు ఆధ్యాత్మిక నిర్వాహకులు కోట్ల రఘు పోలీసులకు తమ కార్యక్రమాల విధివిధానాలను వివరించారు. ఈ కార్యక్రమాలకు మంత్రి కొండపల్లి తో పాటు ఎమ్మెల్యేలు, ఎంపీలు ఎమ్మెల్సీలు, పలువురు ప్రముఖులు కూడా వస్తారని కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు పోలీసులు కూడా పూర్తిస్థాయిలో సహకరించి విజయవంతం చేసేలా చూడాలని ఈ సందర్భంగా సిఐ రామకృష్ణకు ఆధ్యాత్మిక నిర్వాహకులు కోట్ల రఘు సూచించారు.

## ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య పత్రికలు వారధి

– రాష్ట్రమంత్రి కొండపల్లి శ్రీనివాస్



**విజయనగరం కార్పొరేషన్, నవంబర్ 16 మేజర్ న్యూస్ :** ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య పత్రికలు వారధిలా పనిచేయాలని రాష్ట్రమంత్రి కొండపల్లి శ్రీనివాసరావు అన్నారు. జాతీయ పత్రికా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం సాయంత్రం అశోక్ బంగ్లాలో ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రటరీ శివ ప్రసాద్ ను రాష్ట్రమంత్రి కొండపల్లి శ్రీనివాసరావు సన్మానించారు. ఈ కార్యక్రమంలో విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, మార్కెఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు, టిడిపి నాయకులు కడగల ఆనంద్, ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎంఎస్ ఎన్ రాజు, విజయనగరం జర్నలిస్టుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు లింగాల నరసింగరావు, ఏపీయూడబ్ల్యూజే జిల్లా ఉపాధ్యక్షుడు పంచాది అప్పారావు , హిందూ రిపోర్టర్ కుసుమంచి శ్రీనివాసరావు, సీవీఆర్ రిపోర్టర్ దేవి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి రైతు కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి

గత ఏడాది కన్నా ఈ ఏడాది ఎక్కువ ధరకు కొంటున్నాం
ఈ ఏడాది లక్ష్యం 4 వేల మెట్రి టన్నుల
ధాన్యం సేకరణ కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి కొండపల్లి



**విజయనగరం, నవంబర్ 16, మేజర్ న్యూస్ :** ప్రతి రైతు తన పంటను కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. ఆదివారం గజపతినగరంలో మంత్రి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూగత ఏడాది 3 లక్షల 34 వేలు టన్నులు ధాన్యం కొనుగోలు చేసామని, ఈ ఏడాది 4 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయుటకు లక్ష్యంగా నిర్ణయించడం జరిగిందని తెలిపారు. కనీస మద్దతు ధర క్వింటాకు–కామన్ వెరైటీ రూ.2369 గ్రేడ్ ఏ రూ.2389 లు గా ఉంటుందని, ఇది గత ఏడాది కంటే 69 రుపాయలు ఎక్కువని తెలిపారు. ధాన్యం సేకరణ కు జిల్లాలో 382 కొనుగోలు కేంద్రాలను , 261 క్లస్టర్లను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రతి రైతుసేవా కేంద్రం లో సేకరణకు అవసరమగు సామగ్రిని సిద్ధం చేయడం జరిగిందన్నారు. 159 మిల్లులను గుర్తించడం జరిగిందని, వాటి సామర్థ్యాన్ని బట్టి ధాన్యం సిద్ధం చేయవలసి ఉంటుందని తెలిపారు. ఈ ఏడాది ఆర్.ఎస్.కేలలో ఉండే తేమ యంత్రాలనే మిల్లుల వద్ద కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. చెల్లింపులు 48 గంటల్లోనే పూర్తయ్యేలా చర్యలు తీసుకున్నామని అన్నారు. జిల్లా స్థాయిలో 89789 75284 కాంట్రోల్ రూం ఏర్పాటు చేయడమైనదని, మండల స్థాయిలో కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేసామని తెలిపారు. అలాగే సేకరణ పై 1967 టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయడం జరిగిందని, ఏ ఒక్క రైతు కు నష్టం జరగకుండా సేకరణ చేయడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పడాల అరుణ,జనసేన ఇంచార్జ్ సురేష్, ఏ.ఎం.సి చైర్మన్, డి.ఆర్.ఓ శ్రీనివాస మూర్తి పౌర పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ బి.శాంతి, జిల్లా పౌర సరఫరాల అధికారి మురళీ, డి.సి.ఓ రమేష్, జిల్లా వ్యవసాయ అధికారి తారక రామా రావు, మార్క్ఫెడ్ డి.ఎం వెంకటేశ్వర రావు, తహసిల్దార్లు, ఎం.పి.డి.ఓలు, డి.టిలు, వి.ఆర్.ఓలు, వి.ఆర్.ఏలు, పాక్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి పడి పూజలో ప్రదీప్ నాయుడు, సిరమ్మ



**విజయనగరం టౌన్, నవంబరు 16, మేజర్ న్యూస్ :** విజయనగరం ఐస్ ఫ్యాక్టరీ జంక్షన్ లో నిర్వహిస్తున్న అయ్యప్ప స్వామి పడి పూజ లో ఉమ్మడి విజయనగరం జిల్లా పరిషత్ చైర్ పర్సన్, వైయస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు మరియు భీమిలి నియోజకవర్గం సమన్వయ కర్త మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) అల్లుడు ప్రదీప్ నాయుడు కుమార్తె చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరమ్మ పాల్గొని అయ్యప్ప స్వామి కి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అక్కడ తాము స్వయంగా ఏర్పాటు చేసిన అన్న ప్రసాదం కార్య కార్యక్రమం లో పాల్గొని అయ్యప్ప స్వామి భక్తులకు ప్రసాదం వితరణ గావించారు. ఈ కార్యక్రమంలో ఒమ్మిశ్రీను, లాయర్ అంజనీ కుమార్, చిన్న శ్రీను సోల్జర్స్ ఉపాధ్యక్షుడు తోట వాసు, చిన్న శ్రీను సోల్జర్స్ సభ్యులు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కత్తి కంటే కలం గొప్పది

– నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి





**విజయనగరం కార్పొరేషన్, నవంబర్ 16, మేజర్ న్యూస్ :** కత్తి కంటే కలం గొప్పదని నగర మేయర్ విజయలక్ష్మి అన్నారు. ఈరోజు జాతీయ పత్రిక దినోత్సవాన్ని పరిష్కరించుకుని స్థానిక అంబటిసత్రం జంక్షన్ వద్ద నున్న సర్ సి.వై.చింతామణి విగ్రహానికి ఆమె పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ లో జరిగిన కార్యక్రమంలో పలువురు సీనియర్ జర్నలిస్టులను ఆమె సత్కరించారు. ఈ సందర్భంగా మేయర్ విజయలక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య పత్రికలు వారధి లాంటివన్నారు.

స్వాతంత్ర ఉద్యమంలో పత్రికలు ఎంతో కీలక పాత్ర పోషించాయని శ్లాఘించారు. సమాజాన్ని జాగృతి చేసి మంచి ఫలితాలను రాబట్టడంలో పత్రికా ప్రతినిధులు అహర్నిశలు శ్రమించడం గొప్ప విషయమన్నారు. పత్రిక ప్రతినిధులకు అవసరమైన అన్ని సదుపాయాలను ప్రభుత్వాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు శివప్రసాద్, మహాపాత్రో, లింగాల నరసింగరావు, ఎంఎస్ఎన్ రాజు, పంచాది అప్పారావు,రాధ కృష్ణ, సముద్రాల నాగరాజు, డేవిడ్ రాజ్, ఎలిశెట్టి సురేష్, జీవి ప్రసాద్,లక్ష్మణ రావు, వైఎస్ పంతులు, విజయ భాస్కర్ పలువురు జాతీయ, రాష్ట్ర స్థాయి నాయకులు పాల్గొన్నారు.

# అక్రమ కేసుల నమోదుకు నిరసనగా..

**– నరసన్నపేట, జలుమూరు మండలాల్లో కొవ్వొత్తుల ప్రదర్శన..**

**నరసన్నపేట, నవంబర్ 16, మేజర్‌న్యూస్:** మెడికల్ కళాశాలలో ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ నరసన్నపేట పట్టణంలో శాంతియుతంగా చేపట్టిన నిరసన ర్యాలీ చేపట్టిన యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య తోపాటు పలువురి నాయకుల్ని అక్రమ కేసులు పెట్టడంపై యువజన, విద్యార్థి విభాగాలు తీవ్రంగా ఖండించాయి. నరసన్నపేట పట్టణం వైయస్సార్ జంక్షన్ వద్ద, అలాగే జలుమూరు మండలం కొమనాపల్లి వైయస్సార్ కూడలి వద్ద కొవ్వొత్తుల ప్రదర్శన చాపట్టారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ నిరుపేద విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేసే కూటమి ప్రభుత్వ విధానాన్ని శాంతియుతంగా నిరసన ర్యాలీ చేపట్టడం తప్పా..!! అని మీరు ప్రశ్నించారు. వైద్య విద్యను అభ్యసించి రాజకీయ రంగంలో దూసుకుపోతున్న డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య పై అక్రమ కేసు బనాయించడం సరికాదు అన్నారు. వైద్యవిద్య ప్రైవేటుపరం చేస్తే పేదోడికి వచ్చిన ఇబ్బందులు తెలిసిన వ్యక్తిగా.. నిరసన ర్యాలీ చేపడితే అక్రమంగా కేసు నమోదు చేయడం పై వీరు తీవ్రంగా ఖండించారు. అక్రమ కేసు వెంటనే ఎత్తివేయాలని వీరు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం యువజన విభాగం అధ్యక్షులు దండి జయప్రకాష్, నరసన్నపేట మండల యువజన విభాగం అధ్యక్షులు బుద్దల రాజశేఖర్ , విద్యార్థి విభాగం అధ్యక్షులు పాగోటి రమణ భరద్వాజ్, బీసీ సెల్ అధ్యక్షులు బగ్గు రమణయ్య, మండల పార్టీ ఉపాధ్యక్షులు తోట భార్గవ్, కార్యదర్శి పోట్నూరు పృధ్విరాజ్, సోషల్ మీడియా విభాగం స్టేట్ కార్యదర్శి కనపల అరవింద్, కె రామకుమార్, విద్యార్థి విభాగం స్టేట్ సంయుక్త కార్యదర్శి ముద్దాడ గోవిందరావు తో పాటు యూత్ సభ్యులందరు పాల్గొన్నారు. అలాగే జలుమూరు మండలం కొమనాపల్లిలో జరిగిన కొవ్వొత్తుల ప్రదర్శన ర్యాలీలో మండల పార్టీ అధ్యక్షులు కనుసు సీతారాం, మండల యువజన విభాగం అధ్యక్షులు జుత్తు నేతాజీ, సోషల్ మీడియా అధ్యక్షులు కర్రి అయ్యప్ప యాదవ్ తదితరులు పాల్గొన్నారు.





# వ్యవసాయంలో సాంకేతికతతో సత్ఫలితాలులి

**– నూతన టెక్నాలజీని రైతులకు అందించండి**

**– వ్యవసాయ శాఖాధికారులతో మంత్రి అచ్చెన్నాయుడు**

**– మంత్రి చొరవతో పదోన్నతితో కృతజ్ఞతలు తెలిపిన వ్యవసాయ శాఖ అధికారులు**

**కోటబొమ్మాళి, నవంబరు 16, మేజర్‌న్యూస్:** వ్యవసాయంలో సాంకేతికతతో సత్ఫలితాలు వస్తాయని, రైతులకు అవగాహన పెంచేలా అధికారులు చర్యలు చేపట్టాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు సూచించారు. ఆదివారం నిమ్మాడ క్యాంప్ కార్యాలయంలో ఇటీవల ప్రమోషన్స్ పొందిన వ్యవసాయ శాఖ అధికారులు మంత్రి వర్యులను కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఎనిమిదేళ్లుగా పరిష్కారానికి నొచుకోని సమస్యను పరిష్కరించడంపై హర్షం వ్యక్తం చేశారు. అన్నివేళలా అన్నదాతలకు అందుబాటులో ఉంటూ సాగు దిగుబడులు పెంచి వ్యవసాయం లాభసాటిగా మార్చాలని మంత్రి సూచించారు. రైతులకు పూర్తి స్థాయిలో సాంకేతిక సలహాలు,అవగాహన కార్యక్రమాలు చేపడతామని మంత్రికి హామీ ఇచ్చారు.ఎనిమిదేళ్లుగా ఎటువంటి పదోన్నతులకు నోచుకోని 22 మందికి డిడిఏల నుంచి జాయింట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ అధికారులుగా మంత్రి కింజరపు అచ్చెన్నాయుడు చొరవతో ప్రమోషన్స్ లభించాయని సంతోషం వ్యక్తం చేశారు.ఈ నేపథ్యంలో రాష్ట్ర వ్యవసాయ అధికారుల సంఘం ఆధ్వర్యంలో నేతలు మంత్రి అచ్చెన్నాయుడును కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డి.ప్రవీణ్, శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.



# పేరుకుపోయిన చెత్తను కొంత తొలగించారు...!

**నరసన్నపేట, నవంబర్ 16, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణంలోని శవపరీక్ష గది ఉన్న పరిస్థితులపై ఈనెల 14వ తేదీన సూర్య దినపత్రికలో "మానవత్వం మరుగున పడిన వేళ " ప్రచురించిన కథనానికి జిల్లా వైద్య అధికారులు స్పందించారు. ఈ మేరకు శవ పరీక్ష గది పరిసరాలను ప్రోక్లైన్ ఉపయోగించి, సిబ్బంది సహాయంతో కొంత చెత్తను తొలగించి, శుభ్రపరిచారు. రెండు రోజుల్లో విద్యుత్ సౌకర్యం కల్పిస్తామని వైద్యాధికారులు తెలియజేశారు. అధికారుల స్పందనకు స్థానికులు కృతజ్ఞతలు తెలియజేశారు.



సూర్య ఎఫెక్ట్




# నేడు ప్రజా ఫిర్యాదుల నమోదు, పరిష్కార వేదిక

**– జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ వెల్లడి**

**శ్రీకాకుళం, నవంబరు 17, మేజర్‌న్యూస్:** నేడు (సోమవారం) ప్రజా ఫిర్యాదుల నమోదు, పరిష్కార వేదిక జిల్లా పరిషత్ లో నిర్వహించబడుతుందని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఒక ప్రకటనలో ఆదివారం వెల్లడించారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ లో వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చునని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. అర్జీ దారుల అర్జీల నమోదు, నమోదైన అర్జీల గురించి వాటి యొక్క స్థితి దానికి సంబంధించి సమాచారం గూర్చి తెలుసుకోవాలంటే 1100 (డబల్ వన్ డబల్ జీరో)కి నేరుగా కాల్ చేయవచ్చని వివరించారు. అర్జీదారులు గమనించి నేడు నిర్వహించే ప్రజా ఫిర్యాదుల నమోదు మరియు పరిష్కార వేదికను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



# అడ్రస్ లేని ధాన్యం కొనుగోలు కేంద్రాలు

**– వైసీపీ నేత, మాజీ కోపరేటివ్ సొసైటీ అధ్యక్షులు చింతాడ**

**కొత్తూరు, నవంబర్ 16, మేజర్‌న్యూస్:** ఖరీఫ్ వరి కోతలు ప్రారంభమై అరవై శాతం పూర్తయినా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలేదని వైసీపీ నేత కోపరేటివ్ సొసైటీ మాజీ అధ్యక్షులు చింతాడ సూర్య నారాయణ అన్నారు.అరుగాలం కష్టించి పండించిన ఖరీఫ్ రైతుకు మద్దత్తు ధర ప్రకటించక పోవడం వలన దళారీలపై ఆధార పడాల్సి వస్తుందని ఆయన ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారం లోనికి వచ్చిన తర్వాత రైతులకు విత్తనాలు, ఎరువులు సక్రమంగా సరఫరా చేయడంలో ప్రభుత్వం విఫలమైందని రైతు వ్యతిరేక ప్రభుత్వమని కూటమి మూటగట్టుకొందని ఆయన విమర్శించారు. మళ్లీ ఇప్పుడు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించక పోవడం వల్ల రైతాంగం ఆందోళన వ్యక్తం చేస్తుందని అయనన్నారు.ఇటీవల వచ్చిన తుఫాన్ కు మండలంలో ఆరు వేల ఎకరాలు విస్తీర్ణం లో పంట నష్టం జరగగా వ్యవసాయ శాఖ కేవలం రెండు వేల ఎకరాల లో పంట నష్టం జరిగినట్లు గుర్తించడం రైతులను మోసాగించడమే నని అన్నారు. ఉదాహరణ కు కర్లెమ్మ రెవిన్యూ భారీ ఎత్తు ప్రత్తి పంటకు నష్టం వాటిల్లగా అక్కడ వ్యవసాయ అధికార్లు తప్పుడు లెక్కలు చూపించారని ఆయన దుయ్యబట్టారు.రాష్ట్రవ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చేన్నా యు డు జిల్లా కు ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లా రైతాంగానికి తీవ్ర అన్యాయం జరగడం చాలా బాధాకరమని ఆయన అన్నారు. దళారీ వ్యవస్థ బారిన పడకుండా ఈ ఏడాది తక్షణమే ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని చింతాడ డిమాండ్ చేసారు.



# మహిళలు అన్ని రంగాలలో రాణించాలి

**– పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష**

**పలాస, నవంబర్ 16, మేజర్‌న్యూస్:** మహిళలు అన్ని రంగాలలో రాణించాలని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష పేర్కొన్నారు.పలాస కాశీబుగ్గ పురపాలక సంఘం 4 వ వార్డు పద్మనాభపురం లో ఆదివారం మహిళల భవనం ప్రారంభించారు.పద్మానాభపురం కొలనీ లో పాత సచివాలయం నిరుపయోగంగా ఉండటం తో మహిళలు సమావేశాలు జరుపుకునేందుకు ఇబ్బందులు పడుతున్నారు.భవనంలేక అ ప్రాంత డ్వాక్రా మహిళల ఇబ్బందులు గమనించి వార్డు ఇంచార్జ్ చెల్లూరు రామక్రిష్ణ తన స్వంత నిధులు వెచ్చించి పాత సచివాలయం భవనంకు మరమత్తులు చేసి తీర్చిదిద్దారు.ఆదివారం ఎమ్మెల్యే గౌతు శిరిష చేతులు మీదుగా పునః ప్రారంభం చేశారు.ఈకార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసులు,వార్డు ఇంచార్జ్ రామకృష్ణ, తెదేపా నేతలు బడ్డ.నాగరాజు, సప్ప.నవిన్,గాలి క్రిష్ణారావు, మల్లిపెద్ది నరేంద్రకుమార్,సత్యం,సంతోష్ తోపాటు డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.అనంతరం భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి శత జయంతి వేడుకల సందర్భంగా పద్మనాభపురం వద్ద శ్రీ సత్య సాయి స్పిరిచువల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో జరిగినటువంటి ఫోటో ఎగ్జిబిషన్ కార్యక్రమంలో ఎమ్మెల్యే గౌతు శిరీష పాల్గొని ఫోటో ఎగ్జిబిషన్ ను తిలకించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ లో చదువుతున్న విద్యార్థులను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ బాబా గారి ఆశయాలను,ఆలోచనలను, ఆదర్శాలను,మరింత ముందుకు తీసుకువెళ్లాలని ఆకాంక్షించారు.ఈ సేవా కార్యక్రమంలో భాగస్వామ్యం అయినందుకు తనకు ఎంతో ఆనందాన్ని కలిగించిందని అన్నారు.కార్యక్రమంలో స్థానిక ట్రస్ట్ సభ్యులు సి.జే రావు,శ్రీ రామ్ చరణ్ ,లోడగల కామేశ్వరరావు,పీరికట్ల విఠల్ రావు,మల్లిపెద్ది నరేంద్ర కుమార్ (చిన్ని)గురిటి.సూర్యనారాయణ,సప్ప నవీన్, దడియాల నరసింహులు,కొత్త సత్యం తదితరులు పాల్గొన్నారు.



## నేడు జివిఎంసిలో పీజీఆర్ఎస్




**విశాఖపట్నం, నవంబర్ 16, మేజర్‌న్యూస్:** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోను, అన్ని జోనల్ కార్యాలయాలలోనూ "ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం" 2025 సోమవారం ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు నిర్వహించనున్నట్టు విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు, జివిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్ పత్రికా ప్రకటనలో తెలిపారు. నగరంలో పారిశుద్ధ్యం, పట్టణ ప్రణాళిక విభాగం, నీటి సరఫరా, వీధి దీపాలు,హారికల్చర్, రెవిన్యూ, యు సి డి, ఇంజినీరింగ్ మొదలగు జీవీఎంసీ విభాగాలకు సంబంధించిన సమస్యలపై ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో నగర ప్రజలు అర్జీల ద్వారా సమస్యలను తెలియపరుచుకోవచ్చునని నగర ప్రజలకు విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు, జివిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్ తెలియచేశారు.

## మెడికవర్ ఆధ్వర్యంలో ప్రపంచ ప్రీమెచ్యూరిటీ డే

### - ఘనంగా జరుపుకున్న మెడికవర్ ఉమెన్ చైల్డ్ హాస్పిటల్స్




**ఆరిలోవ, నవంబర్ 16, మేజర్‌న్యూస్:** నెలలు నిండకుండానే జన్మించిన శిశువుల గురించి అవగాహన కల్పించేందుకు ఏటా నవంబర్ 17న ప్రపంచ ప్రీమెచ్యూరిటీ దినోత్సవాన్ని జరుపుకుంటారు. ఆదివారం ఉదయం బీచ్ రోడ్ లో టూ. కే వాకతోన్ కార్యక్రమానికి ముఖ్య అతిధి విశాఖ పోలీస్ కమిషనర్ సంఖబ్రత బాగుచ్చి, జండా ఊపి ప్రారంభించారు. సాయంత్రం ఈ కార్యక్రమం డాక్టర్ సాయి సునీల్ కిషోర్ నియోనాటాలజిస్ట్ ఆధ్వర్యంలో వి.ఎం.ఆర్.డి.ఏ చిల్డ్రన్ థియేటర్లోలో ఘనంగా జరుపుకున్నారు. డాక్టర్. సాయి సునీల్ కిషోర్ నియోనాటాలజిస్ట్ సుమారు 8వే ల ప్రి మెచ్యూర్ శిశువు లకు సేవలందించిన అనుభవం కలిగినవారు. సరైన సమయంలో సరైన హాస్పిటల్ కి మరియు సరైన వైద్యం అందిస్తే ఇటువంటి శిశువులని కాపాడవచ్చు దానికోసం మనం ముందే జాగ్రత్త పడాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సుమారు రెండు వందల కుటుంబాలు పాలుపంచుకున్నారు. డాక్టర్. గరుడ రామ, డాక్టర్. విద్యరమ, డాక్టర్. గీతవందన, డాక్టర్. రాధిక, డాక్టర్. లక్ష్మణ్ , డాక్టర్. విజయ్, డాక్టర్ .మౌనిక డాక్టర్. స్రవంతి, డాక్టర్. ప్రియాంక , డాక్టర్. శ్రీకాంత్ పాల్గొన్నారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు పిల్లలను ఎంతోగానో ఆకట్టుకున్నాయి.

## భక్తిశ్రద్ధలతో సత్యనారాయణ స్వామికి పూజలు

### - పూజలో వార్డు అధ్యక్షులు ఏడువాక, కార్యదర్శి తురకపూడి



**ఆరిలోవ, నవంబర్ 16, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ, 13 వవార్డు కళింగ కోమట్లు సంఘం అధ్యర్యంలో సాగర్ నగర్ దరి శ్రీసత్యనారాయణ స్వామి వ్రతం 108 కుటుంబాలుకు భక్తిశ్రద్ధలతో జరిపించారు. ఆహ్వానం మేరకు 13వ వార్డు టీడీపీ అధ్యక్షులు ఏడువాక సన్యాసిరావు , వార్డు టీడీపీ ప్రధాన కార్యదర్శి తురకపూడి బాలస్వామి ,టీడీపీ ఉపధ్యక్షులు కిల్లంశెట్టి శ్రీనివాస రావు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. శివారు గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు చేశారు.

# మాస్టర్ ప్లాన్ రోడ్లు సత్వరమే పూర్తి చేయాలి



**విశాఖపట్నం, నవంబర్ 16, మేజర్‌న్యూస్:** భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి అనుసంధానం చేసే ఏడు బృహత్తర ప్రణాళిక రహదారులను వేగవంతంగా పూర్తి చేయాలని రాష్ట్ర మున్సిపల్ మరియు పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ అధికారులు ఆదేశించారు. వి.ఎం.ఆర్.డి.ఏ సమావేశ మందిరంలో సంస్థ చేపడుతున్న పలు అభివృద్ధి పనుల పురోగతిపై ఆదివారం ఆయన సమీక్షించారు. పనులలో జాప్యం లేకుండా నిర్దేశించిన సమయంలోపు పూర్తి చేయాలని, గుత్తేదారులు సమయపాలన ఖచ్చితంగా పాటించాలని సూచించారు. భోగాపురం విమానాశ్రయం ప్రారంభం నాటికి బృహత్తర ప్రణాళిక రహదారుల నిర్మాణం పూర్తి కావాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. విశాఖ లో 50 అంతస్తుల ఐకాన్ భవన నిర్మాణాన్ని త్వరలో చేపట్టనున్నట్టు మంత్రి వెల్లడించారు. కొత్తవలసలో 120 ఎకరాలలో, శొంఠ్యాంలో 80 ఎకరాలలో థీమ్ బేస్డ్ సిటీస్ నిర్మాణం, ల్యాండ్ పూలింగ్, పిపిపి ప్రాజెక్టుల స్థితిగతులపై సమీక్షించారు.ఎంఐజి లేఅవుట్లలో మౌలిక సదుపాయాలు కల్పన పనులను కొన్ని డిసెంబర్ నెలాఖరుకి మరికొన్ని 2026 ఫిబ్రవరి నెలాఖరుకు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. బృహత్తర ప్రణాళిక రివిజన్ నవంబర్ నెలాఖరుకు పూర్తిచేయాలన్నారు. ఎల్ఆర్ఎస్, బిపిఎస్ దరఖాస్తుల పరిశీలన వేగవంతం చేయాలని తద్వారా సంస్థ ఆర్థిక పరిపుష్టి కలిగేవిధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో మున్సిపల్ కమిషనర్ కేతన్ గార్గ్ , మెట్రోపాలిటన్ కమిషనర్ ఎన్ తేజ్ భరత్, జాయింట్ కమిషనర్ రమేష్, కార్యదర్శి మురళీకృష్ణ, ప్రధాన ప్రణాళిక అధికారిని శిల్పా, ప్రధాన ఇంజనీర్ వినయ్ కుమార్, జీవీఎంసీ ఉన్నతాధికారులు, విభాగాధిపతులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో మకరవిళక్కు మహోత్సవం

### - అయ్యప్ప శరణు ఘోషలతో మారుమోగిన తిరువీధులు




**విశాఖపట్నం, నవంబర్ 16, మేజర్‌న్యూస్:** శబరిమల అయ్యప్పస్వామి ఆలయం ఆదివారం సాయంత్రం తెరుచుకున్న నేపథ్యంలో నగరంలోని అల్లిపురం నేరెళ్లకోనేరు ప్రాంతంలోని శ్రీ ధర్మశాస్త్ర పీఠం ఆధ్వర్యంలో మండల-మకరవిళక్కు మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామి వారిని పల్లకిలో కొలువుదీర్చి మేళతాళాల మధ్య తీరు వీధులలో ఊరేగించారు. అర్చకులు కామేశ్వరరావు స్వామివారికి ప్రత్యేక పూజలను చేశారు. అలాగే శ్రీ సిరి వినాయక ఆలయ అభివృద్ధి సంఘం అధ్యక్షుడు కె.రమేష్ (గురుస్వామి) ఆధ్వర్యంలో మండల దీక్షాదారులు, మహిళలు కలశాలతో పసుపు నీళ్లను తీసుకుని పల్లకి ఊరేగింపులో పాల్గొన్నారు. అధిక సంఖ్యలో దీక్షాదారులు, భక్తులు పాల్గొని అయ్యప్ప నామస్మరణ, భక్తి గీతాలు ఆలపించడంతో తిరువీధులు మార్మోగాయి. శ్రీ సిరి వినాయక బృందం చేసిన కోలాట నృత్యాలు విశేషంగా ఆకర్షించాయి. నేరెళ్ల కోనేరు సమీపంలోని ఉన్న సిరి వినాయక ఆలయం వద్ద ప్రారంభమైన ఈ ఊరేగింపు అల్లిపురం తిరువీధుల్లో తిరిగి మళ్ళీ అదే సిరివినాయక ఆల యంకు చేరుకుంది. అక్కడ సిరి వినాయ కునికి, అయ్యప్ప స్వామికి భక్తిశ్రద్ధలతో జలాభిషేకం చేశారు. మాధవస్వామి భక్త బృందం ఆధ్వర్యంలో మరోవైపు అల్లిపురం గాంధీబొమ్మ మెయిన్ రోడ్డులోని శ్రీ కోదండ రామ స్వామి ఆలయంలోని మాధవస్వామి భక్త బృందం అయ్యప్పస్వామి వారిని పల్లకిలో కొలువుదీర్చి మేళతాళాల మధ్య తీరు వీధులలో ఊరేగించారు. అధిక సంఖ్యలో దీక్షాదారులు, భక్తులు పాల్గొని అయ్యప్ప నామస్మరణ, భక్తి గీతాల భక్తి గీతాలతో ఆద్యంతం భక్తి భావనతో తిరువీధి ఉత్సవం సాగింది. కోదండ రామ స్వామి ఆలయ ప్రాంగణం నుంచి ప్రారంభమైన ఈ ఊరేగింపు అల్లిపురం వీధుల్లో తిరిగి మళ్ళీ ఆలయ ప్రాంగణంకు చేరుకుంది. అక్కడ అయ్యప్పస్వామి వారికి పంచామృతాభిషేకం, విశేష పూజలు భక్తిశ్రద్ధలతో చేశారు. అనంతరం మాలాధారణ చేసిన స్వాములకు, భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు.

## ఎంపీడీవో ఆదేశాలతో దీర్ఘకాలిక సమస్యకు పరిష్కారం



**పద్మనాభం, నవంబర్ 16, మేజర్‌న్యూస్:** పద్మనాభం మండలం కృష్ణాపురం పంచాయతీలో సుమారు 10 సంవత్సరాల నుండి ఉన్నటువంటి మురికి కాలువ సమస్యకు స్థానిక ఎంపీడీవో కె రూపేష్ ఆదేశాల మేరకు పరిష్కారం లభించింది. గ్రామంలో ఉన్న రైతులందరూ పొలానికి వెళ్లాలంటే పైడితల్లమ్మ గుడి నుండి వెళ్లే మార్గంలోనే వెళ్లాలి. ఈ మార్గం గుండా డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడంతో స్థానికంగా ఉన్న గృహాల నుండి వచ్చే మురికి నీరు రోడ్డుపై పేరుకుపోయిన పరిస్థితి నెలకొంది. గ్రామంలో ఉన్న రైతులందరూ పొలం పనుల కోసం పొలానికి వెళ్లే సమయంలో ఈ మురికి నీటిలో నడుచుకుంటూ వెళ్లవలసిన పరిస్థితి ఉంది. స్థానిక సర్పంచ్ మొకర లక్ష్మీ భవానీ చొరవ తీసుకొని కాలువ నిర్మాణం కోసం కొన్ని నెలల క్రితం పనులు ప్రారంభించగా స్థానికంగా ఉన్న ప్రజల నుండి వాళ్ల గృహాల వైపు కాలువ నిర్మించవద్దని వ్యతిరేకించడంతో పనులు అర్థవంతంగా నిలిచిపోవడం జరిగినది. అయితే ఈ మురికి నీటి సమస్య పెద్దదవడంతో గ్రామంలో ఉన్న రైతులందరూ తీవ్ర ఇబ్బంది ఎదుర్కోవడంతో స్థానికంగా ఉన్న పద్మనాభం పిఎసిఎస్ చైర్మన్ మొకర అప్పలనాయుడు (అన్నమయ్య) ఈ సమస్యను స్థానిక ఎంపీడీవో కె రూపేష్ దృష్టికి తీసుకొని వెళ్ళగా, స్పందించిన ఎంపీడీవో ఎవరైతే కాలువ నిర్మాణ పనులను అడ్డుకున్నారో వాళ్ల గృహాల సముదాయంలో గ్రామసభ నిర్వహించారు. కొంతమంది వలన గ్రామంలో ఉన్న రైతులందరూ ఇబ్బంది పడే పరిస్థితి ఉండకూడదని, ఎవరు ఇబ్బంది పడే పరిస్థితి లేకుండా ఒక వైపు నుండి కాలువ కోసం త్రవ్వకాలు చేపడతామని తద్వారా ఈ మురికి నీరు రోడ్డు పైకి రాకుండా ఉంటుందని ఆయన స్థానికంగా ఉన్న ప్రజలకు వివరించారు. ఎంపీడీవో ఆదేశాలతో ఆదివారం పద్మనాభం పిఎసిఎస్ చైర్మన్ మొకర అప్పలనాయుడు(అన్నమయ్య) పర్యవేక్షణలో పనులను చేపట్టడం జరిగింది. ఈ దీర్ఘకాలిక సమస్యపై స్పందించిన ఎంపీడీవో కె రూపేష్ కి, స్థానిక సర్పంచ్ మొకర లక్ష్మీ భవానీ కి, పిఎసిఎస్ చైర్మన్ మొకర అప్పలనాయుడికి గ్రామంలో ఉన్న రైతులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# జనరల్ మేనేజ్‌మెంట్‌లో పిజి సర్టిఫికేట్ ప్రోగ్రామ్ ముగింపు



**విశాఖఎడ్యుకేషన్, నవంబర్ 16, మేజర్‌న్యూస్:** ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ విశాఖపట్నం ఐఐఎంవీ. 11 నెలల పోస్ట్ గ్రాడ్యుయేట్ సర్టిఫికేట్ ప్రోగ్రామ్ ఇన్ జనరల్ మేనేజ్‌మెంట్ విత్ డేటా సైన్స్ అనలిటిక్స్ ముగింపు వేడుకను జరుపుకుంది. ఇది కోర్ మేనేజ్‌మెంట్ సూత్రాలను అధునాతన విశ్లేషణాత్మక డేటా-ఆధారిత నిర్ణయం తీసుకునే నైపుణ్యాలతో అనుసంధానించడానికి రూపొందించబడిన ఒక ప్రత్యేకమైన కార్యక్రమం. విభిన్న పరిశ్రమలు వృత్తిపరమైన నేపథ్యాల నుండి 31 మంది ఈ బృందంలో ఉన్నారు. ముగింపు ప్రసంగంలో. ఐఐఎం విశాఖపట్నం డైరెక్టర్ ప్రొ. ఎం. చంద్రశేఖర్ స్ఫూర్తిదాయకమైన ప్రసంగం చేస్తూ, జీవితంలో మనం ఎదుర్కొనే మూడు రకాల వ్యక్తుల గురించి ఆలోచించాలని కోరారు: జరిగేలా చేసేవారు, జరిగేలా చూసేవారు. ఏమి జరిగిందని అడిగేవారు. అర్థవంతమైన ప్రభావాన్ని సృష్టించే మొదటి వర్గం నాయకులు మార్గదర్శకులుగా ఉండటానికి కృషి చేయాలని ఆయన పాల్గొనేవారిని ప్రోత్సహించారు.ఒక వ్యక్తి యొక్క అతిపెద్ద భారం అతని లేదా ఆమె నిజమైన సామర్థ్యం" అనే తన ప్రఖ్యాత పుస్తకం "అగస్టీన్స్ లాస్" నుండి నార్మన్ అగస్టీన్ ప్రతిబింబాన్ని ఆయన మరింతగా ప్రస్తావించారు. ఈ పుస్తకం నిర్వహణ మరియు మానవ సామర్థ్యంపై పదునైన అంతర్దృష్టులు కాలాతీత జ్ఞానానికి ప్రసిద్ధి చెందింద ని అన్నారు.




## కార్తీక వన సమారాధనలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు కార్తీక మాసం ప్రాముఖ్యత

- పిల్లల విద్యపై ప్రసంగంలి



**నర్సీపట్నం, నవంబర్ 16, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ఆదివారం చెట్టుపల్లి రోడ్డు తోట లో జరిగిన గౌరీ శంకర దేవాంగ సంఘం నిర్వహించిన కార్తీక వన సమారాధన మహోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. నర్సీపట్నం, ఛీడుగుమ్మల, చెట్టుపల్లి, రోలుగుంట ప్రాంతాలకు చెందిన దేవాంగ కుల సభ్యులు వారి కుటుంబ సమేతంగా ఈ వన సమారాధన కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఆటపాటలతో కార్యక్రమం ఎంతో ఉల్లాసంగా, ఆహ్లాదకరంగా సాగింది. కార్యక్రమానికి విచ్చేసిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు ముందుగా అందరికీ కార్తీక మాస శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈశ్వరుడికి అత్యంత ఇష్టమైన మాసం కార్తీక మాసం అని, ఈ నెలలో మహిళలు అత్యంత భక్తి శ్రద్ధలతో పూజలు, వ్రతాలు నిర్వహిస్తారని పేర్కొన్నారు. అదేవిధంగా, నర్సీపట్నంలో ఈ టీవీ, శివన్ ఫౌండేషన్ సహకారంతో మహిళలతో కలిసి కార్తీక దీపోత్సవాన్ని అత్యద్భుతంగా నిర్వహించామని గుర్తు చేశారు. శ్రీనివాసుడి కల్యాణం వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలను కూడా నర్సీపట్నంలో దిగ్విజయంగా నిర్వహించినట్లు తెలిపారు. ముఖ్యంగా, స్పీకర్ గారు పిల్లల భవిష్యత్తు గురించి ప్రస్తావిస్తూ, తల్లిదండ్రులు పిల్లలను బాగా చదివించాలని ఉద్బోధించారు. పిల్లలను సెల్ ఫోన్లకు దూరంగా ఉంచాల్సిన ఆవశ్యకతను నొక్కి చెప్పారు. దేవాంగ సంఘం నిర్వహించిన ఈ కార్యక్రమంలో పాల్గొనడం తనకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతంలో సంఘం అధ్యక్షులు వెన్న నెహ్రూ, ఉప అధ్యక్షులు బూడిది గంగబాబు, కార్యదర్శి జెట్టి శంకర్ రావు, సాంబ శివరావు, చందన ఉమమహేశ్వరరావు, కారుపర్తి సురేష్, టీడీపీ నాయకులు గజాల సూరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## అచ్చుతాపురం జంక్షన్ లో ఘోర రోడ్డు ప్రమాదం వ్యక్తి మృతి

**అచ్చుతాపురం, నవంబర్ 16, మేజర్‌న్యూస్:** శనివారం రాత్రి ఎస్ ఇ జడ్ కాలనీకి చెందిన రాజాన అప్పలనాయుడు హరిపాలెం నుండి ఎలక్ట్రికల్ వెహికల్ టూ వీలర్ పైన నాయనమ్మ పాలెం వస్తుండగా అచ్చుతాపురం నాలుగు రోడ్ల జంక్షన్ దగ్గర రాత్రి సుమారు 10 గంటల సమయంలో ఎలమంచిలి నుండి అనకాపల్లి వైపు పోవుచున్న సి జి 08బి ఎ 4911 నెంబర్ గల లారీ డ్రైవర్ స్పీడ్ గా, నిర్లక్ష్యంగా అజాగ్రత్తగా నడుపుతూ, తన ముందు ఉన్న లారీని ఓవర్ టేక్ చేసి, రాజాన అప్పలనాయుడుని గుద్దగా లారీ ముందు చక్రము కింద తల నలిగి నుజ్జు అయి అక్కడికక్కడే చనిపోయినాడు. కేసు కట్టి దర్యాప్తు చేస్తున్నాము.





# నేడుకలెక్టర్ కార్యాలయములో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్)

- అర్జీలు మీ కోసం వెబ్ సైట్ లో కూడ నమోదు చేయవచ్చు

: జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్

**అనకాపల్లి ప్రతినిధి, నవంబర్ 16, మేజర్‌న్యూస్:** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను (పి జి ఆర్ ఎస్ ) నేడు సోమవారం ఉదయం 10 గంటలకు కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ ఈ మేరకు ఆదివారం ప్రకటన లో తెలిపారు. ఈ కార్యక్రమాన్ని కలెక్టరేట్ తో పాటు జిల్లాలో అన్ని మండల, డివిజన్ స్థాయి కార్యాలయాల్లో సోమవారం పి జి ఆర్ ఎస్ కార్యక్రమం నిర్వహించి అర్జీలు స్వీకరించడం జరుగుతుందని, కలెక్టర్ అ ప్రకటన లో తెలిపారు. పి.జి.ఆర్.ఎస్ లో సమర్పించిన అర్జీల సమాచారం కోసం 1100 టోల్ ఫ్రీ నంబరుకి నేరుగా కాల్ చేసి తెలుసుకోవాలని అర్జీదారులకు కలెక్టర్ సూచించారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు.పి జి ఆర్ ఎస్ కు హాజరు కాని అర్జీదారులు (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ ద్వారా కూడ అర్జీలు నమోదు చేసుకోవచ్చని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.



# మహిళలకు ఒకటొచ్చినా.. రెండొచ్చినా.. ఆపుకోవాల్సిందే

- రద్దీ ప్రాంతాలలో బయో టాయిలెట్లు ఏవి
- అచ్చుతాపురం రాంబిల్లి మెయిన్ రోడ్ లో మరుగుదొడ్లు లేక ఇబ్బందులు
- సావిత్రిబాయి పూలే నారి శక్తి సంక్షేమ భరోసా కేంద్ర సంఘం అధ్యక్షురాలు

: కేశవభట్ల వాణిశ్రీ

అచ్చుతాపురం నవంబర్ 16 మేజర్ న్యూస్: అచ్చుతాపురం జంక్షన్ సమీపంలో మరియు బాసిల్లుతున్న ప్రసిద్ధిగాంచిన అచ్చుతాపురం రాంబిల్లి జంక్షన్ లలో జన సాంద్రత ఎక్కువ కలిగిన ప్రాంతాలలో మరుగుదొడ్లు, మూత్రశాలలు లేక మహిళలు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఎలమంచిలి నియోజకవర్గం సావిత్రిబాయి పూలే నారి సంక్షేమ భరోసా సంఘం అధ్యక్షురాలు కేశవభట్ల వాణిశ్రీ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆదివారం ఆమె మాట్లాడుతూ ప్రతినిత్యం అచ్చుతాపురం రాంబిల్లి జంక్షన్లో మహిళలు కు ప్రయాణంలో తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని ప్రజలు నానా అగచాట్లకు గురవుతున్నారు. అచ్చుతాపురంలో బస్సులెక్కి స్థలం దగ్గర గాని ఆటో వాళ్ళ దగ్గర గాని ఎమ్మార్వో ఆఫీస్ ఎండిఓ ఆఫీస్ పోలీస్ స్టేషన్ ఆసుపత్రి ఇలాంటి ప్రాంతాల్లో నిత్యం రద్దీగా కనిపిస్తారు. . ఇవి ఎంత దూరంలో ఉన్నాయో పరిస్థితి చెప్పనలవి కాదు. మూత్ర విసర్జనకు అటు వెళ్ళలేక ఇటు ఆపుకోలేక ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. జన సాంద్రత కలిగిన, అచ్చుతాపురం రాంబిల్లి ప్రాంతాల్లో సంబంధించిన అధికారులు చర్యలు తీసుకొని మహిళలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు,



## ఉరి వేసుకొని మహిళ మృతి

**నర్సీపట్నం, నవంబర్ 16, మేజర్‌న్యూస్:** ఆదివారం మధ్యాహ్నం 2 గంటల సమయంలో నర్సీపట్నం, శారదానగర్ లో ఆర్చ్ లైన్ వద్ద సాయిబాబా గుడి వెనుక భాగంలో అద్దెకు నివసిస్తున్న కుంద్రాపు దుర్గ దేవి (28 సంవత్సరాలు), మెట్టపాలెం గ్రామం చెందినది. ఆమె నర్సీపట్నంలో ముత్తట్ ఫైనాన్స్ లో గత ఒకటిన్నర సంవత్సరాలుగా పనిచేస్తోంది. ఈ రోజు ఆమె అద్దెకు ఉంటున్న పెంట్ హౌస్ గది లోపల నుంచి గడియ వేసుకుని, ఫ్యాన్‌కు తన చున్నీతో ఉరివేసుకుని మృతి చెందిందని సర్కిల్ ఇన్స్పెక్టర్ గోవిందరావు తెలిపారు. కుమార్తె మృతి చెందిన విషయం గమనించిన ఇంటి యజమాని, మృతురాలి తల్లి కుంద్రాపు మంగ మరియు పోలీసులకు సమాచారమిచ్చారు. వెంటనే ఆమె తల్లి మరియు కుటుంబ సభ్యులు మరియు పోలీసులు అక్కడికి చేరుకుని, ఆ ఇంటి గ్రిల్స్ లేని కిటికీ నుండి వెళ్లి లోపల నుండి తలుపు తీసి, మృతదేహాన్ని ఉరి నుండి దించి నర్సీపట్నం ఏరియా ఆసుపత్రి మార్చురీకి తరలించారు. ఈ మేరకు మృతురాలి తల్లి కుంద్రాపు మంగ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని తెలిపారు. శవపంచనామా అనంతరం.మృతికి సంబంధించి దర్యాప్తు చేస్తున్నామని సర్కిల్ ఇన్స్పెక్టర్ తెలిపారు.



## పదిమందికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే రాజు



**రావికమతం, నవంబర్ 16, మేజర్‌న్యూస్:** మండలంలో పదిమందికి మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ రాజు ఆదివారం అందజేశారు. చోడవరం క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో 56, 66, 695 రూపాయల విలువైన చెక్కులను లబ్దారులకు అందజేశారు. కొత్తకోట గ్రామానికి చెందిన పి రాజేశ్వరి, ఎన్ సుహాసిని, టి అర్జపురం గ్రామానికి చెందిన ఎస్ సరస్వతి, రవికమతం గ్రామానికి చెందిన జి. గౌరీ నాయుడు, గుమ్మలపాడు చెందిన బి రామ నాయుడు, మరి పక్కకు చెందిన ఆకుల లక్ష్మి, గుడివాడకు చెందిన కాంతమ్మ గొంప కు చెందిన కే సత్యవతి, తోటకూర పాలెం చెందిన రాజులమ్మ, నూకరాజులు అస్వస్థకు గురి కావడంతో సస్త్రచికిత్స నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేశారు. అక్కడినుంచి మంజూరైన చెక్కులను లబ్ధిర్లకు అందజేశారు ఈ కార్యక్రమంలో గల్లా నాని బాబు రాజాన కొండ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## బిర్సా ముండా విగ్రహా ఆవిష్కరణకు తరలి వెళ్లిన మండల బిజెపి కార్యకర్తలు

**రావికమతం, నవంబర్ 16, మేజర్‌న్యూస్:** ప్రముఖ స్వతంత్ర సమర యోధుడు బిర్సా ముండా 150వ జయంతి పురస్కరించుకొని కాంస్య విగ్రహా ఆవిష్కరణలో రావికమతం మండలం బిజెపి అధ్యక్షుడు గుటాల చిన్న పాల్గొన్నారు పాడేరులో ఆదివారం నిర్వహించిన బిర్సా ముండా విగ్రహా ఆవిష్కరణ లో. రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు మాధవ్ ఒరిస్సా ముఖ్యమంత్రి మొహన్ చరణ్ లు తో పాటు తాము పాల్గొనడం ఆనందంగా ఉందని చిన్న తెలిపారు. బిర్సా ముండా జీవిత చరిత్ర తెలుసుకున్న తమకు విగ్రహా ఆవిష్కరణకు స్వయంగా వెళ్లి స్వతంత్ర సమర యోధుడకు నివాళులు అర్పించడం గర్వంగా ఉందని తెలిపారు.







## శ్రీ కోటదుర్గ అమ్మవారిని తాకిన సూర్యకిరణాలు



**పాలకొండ, మేజర్ న్యూస్ :** పాలకొండ శ్రీకోటదుర్గమ్మ వారిపై ఆదివారం సూర్యకిరణాలు స్పర్శ అద్భుతం ఆవిష్కృత మైంది. ఉదయాన్నే దర్శనం కోసం వచ్చిన భక్తులు అమ్మవారిపై సూర్యకిరణాలు స్పర్శించటం చూసి తన్మయానికి లోనయ్యారు. ఈ విషయం తెలుసుకున్న భక్తులు అత్రుతగా అమ్మవారికి ఆలయానికి చేరుకుని దర్శనానికి ఆసక్తి చూపారు. ప్రధాన అర్చకులు దార్లపూడి లక్ష్మీప్రసాద శర్మ మాట్లాడుతూ అమ్మవారిపై సూర్యకిరణాలు స్పర్శన అద్భుతమని అభివర్ణిం చారు. ఇలా జరగడంతో అందరికి మంచి జరుగుతుందన్నారు.

## సందర్శకులతో సీతంపేట కళ కళ







**సీతంపేట నవంబర్ 16మేజర్ న్యూస్ :** కార్తీక మాసం కొద్ది రోజుల్లో ముగుస్తున్న తరుణంలో సీతంపేట కళ కళ లాడుతుంది. ఆదివారం సీతంపేట అడ్వాంచర్ పార్కు, మెట్టుగూడ జలపాతం వద్ద పెద్దలు, చిన్నలు తేడా లేకుండా బోటు షికారు, ట్రై సైక్లింగ్, జారుడు బల్ల , రైల్ ట్రాక్, తదితర ప్రదర్శనలతో సందర్శకులు ఆస్వాదించారు. హెూటల్స్,చిరు వ్యాపారులకు లబ్దికలిగింది.

## కళింగ వైశ్యుల సేవానిరతి అందరికీ ఆదర్శప్రాయం : నియోజకవర్గం ఎమ్మెల్యే విజయచంద్ర





**పార్వతీపురం, నవంబర్ 16, మేజర్ న్యూస్ :** కళింగ వైశ్యులు నిర్వహిస్తున్న ఆర్థిక, సామాజిక, ఆధ్యాత్మిక సేవలు అందరికీ ఆదర్శప్రాయమని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర అన్నారు. ఆదివారం పార్వతీపురం మండల శివారులలోని సీతారాంపురం మామిడి తోటలో జరిగిన కళింగ వైశ్యుల వన సమారాధనకు ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ సామాజిక బాధ్యతగా కళింగ వైశ్యులు నిర్వహించే కార్యక్రమాలు గమనిస్తుంటే సమాజంపై వారికి ఉన్న బాధ్యత అర్థమవుతుందని అన్నారు. వారు వ్యాపారాలు వారు చేసుకుంటూ మిగిలిన సమయాన్ని ఆధ్యాత్మిక, సామాజిక సేవలో గడపడం వారికే చెల్లిందని అన్నారు. పండగ వాతావరణాన్ని తలపించే విధంగా వనసమారాధనలు నిర్వహించడం ఆనందించదగ్గ విషయమని అన్నారు. ఇటువంటి కార్యక్రమాల నిర్వహణ వలన వారిలో ఐక్యమత్య వాతావరణం నెలకొని, మరిన్ని మంచి కార్యక్రమాల నిర్వహణకు స్ఫూర్తిగా నిలుస్తుందని అన్నారు. ఇటువంటి మంచి కార్యక్రమంలో పాల్గొనే అవకాశం ఇచ్చిన కళింగ వైశ్యుల కు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానని, వారికి ఏ అవసరం వచ్చినా అండగా నిలబడి తన సంపూర్ణ సహాయ సహకారాలతో పాటు ప్రభుత్వం తరపున సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. అనంతరం కళింగవైశ్యులు ఎమ్మెల్యే విజయచంద్రకు ఘనంగా సత్కరించారు.

## బిర్సా ముండా 150వ జయంతి వేడుకల్లో పాల్గొన్న పాలకొండ ఎమ్మెల్యే జయ క్రిష్ణ



**సీతంపేట నవంబర్ 16మేజర్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు గ్రామంలో జూనియర్ కళాశాల నందు జరిగిన భగవాన్ శ్రీ బిర్సా ముండా150వ జయంతి సందర్భంగాఆదివారం జన జాతీయ గౌరవ దివస్ జరిగిన బహిరంగ సభలో పాలకొండ నియోజకవర్గ శాసనసభ్యులు నిమ్మక జయక్రిష్ణ పాల్గొన్నారు ఈ సందర్భంగా గౌరవ ఒడిస్సా రాష్ట్ర ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝిగారి ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు జిల్లా గిరిజనుల ఆరాధ్య దైవం బిర్సాముండా150వ జయంతిని పురస్కరించుకుని లగిశపల్లిలో ఆయన విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గున్నారు.

## అయ్యప్పలకు బిక్ష ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే విజయ్ చంద్ర





**పార్వతీపురం, నవంబర్ 16, మేజర్ న్యూస్ :** విశాఖ నగరం అక్కయ్యపాలెంలో ఎరుమేలి అయ్యప్ప అన్నసమారాధన సేవా ట్రస్టు ద్వారా అయ్యప్ప మాలధారులకు ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర బిక్షను ఏర్పాటు చేసారు. బలిజిపేట మండలం, అజ్జాడ గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు అక్కెన జగన్మోహన్ స్వామి ఆహ్వానం మేరకు అయ్యప్పమాలధారులకు ఎమ్మెల్యే విజయ్ చంద్ర ఆదివారం బిక్షను సమకూర్చారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే అక్కడ ప్రత్యేక పూజలు చేసిన అనంతరం అయ్యప్ప మాలదారులకు స్వయంగా వడ్డించి భక్తిభావాన్ని చాటుకున్నారు. అంతకు ముందు పీఠానికి వచ్చిన ఎమ్మెల్యేకు స్థానికులు ఘనస్వాగతం పలికారు.

## పిజిఆర్ఎస్ అర్జీల వివరాలు మీ కోసం వెబ్ సైట్‌లో నమోదు చేయవచ్చు

– పార్వతీపురం జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర రెడ్డి



**పార్వతీపురం, నవంబర్ 16: మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్) లో అర్జీల వివరాలు మీ కోసం వెబ్ సైట్ లో నమోదు చేయవచ్చని జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర రెడ్డి తెలిపారు. సమర్పించిన అర్జీల స్థాయిని 1100 టోల్ ఫ్రీ నంబరుకు ఫోన్ చేసి వివరాలు తెలుసుకోవచ్చని జిల్లా కలెక్టర్ చెప్పారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. అన్ని కార్యాలయాల్లో ప్రజల సమస్యలు సోమవారం స్వీకరించడం జరుగుతుందని ఆయన తెలిపారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రతి రోజూ ప్రజల నుంచి వినతులు స్వీకరించుటకు సెల్లార్ లో ప్రత్యేకంగా సెల్ ను ఏర్పాటు చేశామని ఆయన చెప్పారు. అర్జీదారులు మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్)వెబ్సైట్ లో అర్జీలు నమోదు చేసుకోవచ్చని ఆయన పేర్కొన్నారు. అర్జీల నమోదు, నమోదైన అర్జీల స్థితి, దానికి సంబంధించి సమాచారం తెలుసుకొనుటకు 1100 (డబల్ వన్ డబల్ జీరో) కి నేరుగా కాల్ చేయవచ్చని తెలిపారు.

## బలిజిపేటలో ఐసీడీఎస్ ప్రాజెక్టు సమావేశం




**బలిజిపేట నవంబర్ 16 మేజర్ న్యూస్ :** సిడిపిఓ కె రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో 180 అంగన్వాడి కేంద్రాల అంగన్వాడి కార్యకర్తలకు ప్రాజెక్ట్ సమావేశాము నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగనవాడి కేంద్రాల సమయపాలన, మరియు పరిసరాలు పరిశుభ్రత గురించి మూడు నుంచి ఆరు సంవత్సరాల పిల్లల రోజువారి ప్రీ స్కూల్ కార్యక్రమాలు పిల్లలు బరువులు ఎత్తులు కరెక్టుగా తుయాలి వాళ్ల బరువు ఎత్తు ను బట్టి పెరుగుదల . పోషణ స్థితి తెలుసుకోవాలని ప్రతి బిడ్డ ఆరోగ్యంగా ఉండాలి. ప్రధానమంత్రి మాతృత్వ వందన పథకం కి అర్హులైన లబ్ధిదారులను రిజిస్ట్రేషన్ చేయాలి . ఇల్లీగల్ అడాప్షన్ జరిగినప్పుడు తమ దృష్టికి వస్తే తగు చర్యలు తీసుకోబడతాయని తెలియజేశారు, దత్తత ప్రక్రియ, వంటి అంశాలపై ప్రతి ఒక్కరూ అంగన్వాడి టీచర్స్ అవగాహన కలిగి ఉండాలి అని అన్నారు. టాటా ట్రస్ట్ చారిటబుల్ ఫౌండేషన్ సౌజన్యంతో 70 ఆడాల్ట్ వేయింగ్ మిషన్ లు అంగన్వాడి సిబ్బందికి అందజేశారు. అనంతరం పిఓఎన్ఐసి ఎం ఏ.నాయుడు మాట్లాడుతూ దత్తత ప్రక్రియ, మిషన్ వాత్సల్య వెబ్ సైట్ ద్వారా పిల్లలను దత్తత తీసుకోవడం సరియైన పద్ధతి అని , ఫోస్టర్ కేర్ అండ్ ఫోస్టర్ అడాప్షన్ పై అవగాహన కల్పించారు. సమాజంలో మానవత్వం నెలకొల్పి బాలల భవిష్యత్తు నిర్మాణంలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఎస్ఏఏ మేనేజర్ సి.హెచ్. రమణమ్మ మాట్లాడుతూ దత్తత నిబంధనల ప్రకారం అనాథ,వదిలిపెట్టిన అప్పగించబడిన పిల్లల దత్తత ప్రక్రియ గురించి చెప్పారు. ఈ సందర్భంగా జిల్లా బాలల సంరక్షణ విభాగం సోషల్ వర్కర్ తాడ్డి పైడిపునాయుడు మాట్లాడుతూ దత్తత ప్రక్రియ లో అప్ లోడ్ చేయవలసిన ధృవ పత్రాలు, దత్తత రుసుము వివరాలు, తల్లిదండ్రులు అర్హతలు,ప్రత్యేక అవసరాలు గల పిల్లలను దత్తత తీసుకోవడం గురించి, ముస్తాబు కార్యక్రమం, బాల్యవివాహాలు గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ పద్మావతి, రేవతి, సులేక, బిపిసి కామేష్, టాటా ట్రస్ట్ జగన్ అంగన్వాడి టీచర్స్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి

– ఎమ్మెల్సీ సురేష్ బాబు



**నెల్లిమర్ల, నవంబరు 16, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని ఎమ్మెల్సీ డాక్టర్ సురేష్ బాబు డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన మండలంలోని మొయిద గ్రామంలో నిర్వహించిన కోటి సంతకాల కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యకళాశాలల ప్రైవేటీకరణతో పేద ప్రజలకు ఖరీదైన వైద్యం దూరమవుతుందని అన్నారు. వైద్య కళాశాలలు ప్రభుత్వం నడపడం వల్ల ఉచిత పేద విద్యార్థులకు ఉచిత అందుతుందని చెప్పారు. విద్య, వైద్య రంగాన్ని పేద ప్రజలకు దూరం చేయడానికా కూటమి ప్రభుత్వాన్ని ప్రజలు ఎన్నుకున్నారని ప్రశ్నించారు. పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వైద్యకళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రజలందరూ ఏకమై కూటమి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి కార్మిక విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి దవళ లక్ష్మణరావు. సర్పంచి అట్టాడ కృష్ణ, గ్రామ పెద్దలు జమ్ము సూర్యసత్యం చనమల్లు గౌతమి, పి శ్రీను, ధర్మ, ఎం లక్ష్మణరావు, మీసాల అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీకి బూపాలరాజుపురం సర్పంచ్ రాజీనామా



దత్తిరాజేరు (మేజర్ న్యూస్): మండలంలోని బూపాలరాజుపురం గ్రామపంచాయతీ సర్పంచ్ నేరేడు బిల్లి గురునాయుడు వైసీపీ పార్టీకి రాజీనామా చేసినట్లు తెలిపారు. ఆదివారం పెదమానాపురం సంతతోట వద్ద నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పార్టీలో తనకు గుర్తింపు లేదని, సర్పంచ్‌గా గౌరవం లేదని, వైసిపి పార్టీని నమ్ముకుని ఆర్థికంగా నష్టపోయేనని ఆవేదన వ్యక్తం చేశారు. కొంతమంది నాయకులు తనని ఇబ్బంది పెడుతున్నారని, ఇదే విషయం గజపతినగరం మాజీ శాసన సభ్యులు బొత్స అప్పల నరసయ్య వద్ద తన గోడు వినిపించుకున్నప్పటికీ పట్టించుకోలేదని వాపోయారు. దీంతో వైసీపీ పార్టీలోఉన్నా, లేకున్నా, ఒకటేనని నిర్ణయించు కొని పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు.


## సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి




విజయనగరం కార్పొరేషన్, నవంబర్ 16 : మేజర్ న్యూస్ : సమస్యల పరిష్కారంపై ప్రత్యేకంగా దృష్టి సారించామని విజయనగరం జిల్లా ప్లానింగ్ సెక్రెటరీస్ టెక్నికల్ అసోసియేషన్ (పీఎస్ టీఏ) జిల్లా అధ్యక్షుడు పోట్నూరు శ్రీకాంత్ అన్నారు. ఆదివారం జరిగిన అసోసియేషన్ సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్లానింగ్ సెక్రెటరీస్ సమస్యలు, పదోన్నతులు కోసం మద్దతు తెలియజేసిన ఏపీ మున్సిపల్ టౌన్ ప్లానింగ్ టెక్నికల్ అఫీషియల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కొన్నా వెంకటేశ్వర రావుకి కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే సెక్రెటరీస్ సంక్షేమం, గ్రూప్ ఇన్సూరెన్స్ పాలసీ, ప్రమోషన్స్ కోసం తదితర అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రాజేష్, వైస్ ప్రెసిడెంట్లు గురజాడ అశోక్, ఉరిటి చైతన్య సాయి, మహిళా అధ్యక్షురాలు ప్రియాంక, కోశాధికారి వెత్సా మణికంఠ, జాయింట్ సెక్రెటరీస్ త్రిపురాన సందీప్ చంద్ర, మూకల మోహన్ తదితరులు పాల్గొన్నారు.

### భీమవరం గ్రామంలో 35 వేల మొక్కల నర్సరీ

# పచ్చదనం, ఉపాధి, సాధికారతకు నూతన దిశ



**బాడంగి, నవంబర్ 16, మేజర్ న్యూస్ :** గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద భీమవరం గ్రామంలోని ఎం.పి.యు.పి పాఠశాల ఆవరణలో డీడబ్ల్యూఎంఏ ఆధ్వర్యంలో నర్సరీ పనులు విస్తృతంగా నిర్వహించారని ప్రోగ్రాం అధికారిఎంపీడీవో ఎస్ రామకృష్ణ తెలిపారు ఓ సందర్భంలో ఆయన సూర్యా ప్రతినిధితో మాట్లాడుతూ. తుప్పలతో నిండిపోయిన ఖాళీ ప్రదేశాన్ని లబ్ధిదారులు శుభ్రం చేసి పచ్చదనం చిగురించే నర్సరీగా మార్చడం గ్రామంలో ఆదర్శంగా నిలిచిందని. ఎంపీడీవో పర్యవేక్షణలో ఉపాధి హామీ పథకం అధికారుల సూచనలతో దీనిని లబ్ధిదారులైన రెడ్డి లక్ష్మి పనస, మారేడు, జామి, టేకూ, కాగు, తురాయి, బాదం, మునగ, చింత, ఇప్ప, వేప వంటి జాతులకు చెందిన 35,000 మొక్కలను విజయవంతంగా పెంచారు. వీటిలో పనస మొక్కలు బొబ్బిలి వీణల తయారీలో వినియోగించబడుతాయి. నిత్యాదాయం మహిళా సాధికారత పర్యావరణ పరిరక్షణనర్సరీల పెంపకం ద్వారా మహిళలకు నైపుణ్యాభివృద్ధి, ఆర్థిక స్వాలంబన లభిస్తుండగా, పర్యావరణ పరిరక్షణలో గ్రామస్తులు ప్రత్యక్షంగా భాగస్వాములు అవుతున్నారు. ప్రభుత్వం మంజూరు చేసిన 4,29793/ రూపాయలు లోప్రస్తుతం ఈఏడాది 353 రోజులలో ఖర్చు అయింది 1,72,305 అని చెప్పారు. ఈ పనులు కుటుంబాలకు వందరోజుల ఉపాధినూ నిర్ధారిస్తున్నాయి.నర్సరీ విజయానికి ముఖ్యాంశాలుపనులు సాఫీగా సాగాలంటే నీటి వసతి గల ప్రదేశం, సరిపడా మానవ వనరులు, చుట్టుపక్కల గ్రామాల అవసరాలకు అనుగుణంగా మొక్కల ఎంపిక పెంపకం అత్యవసరమని ఎంపీడీవో ఎస్.రామకృష్ణ సూచించారు.గ్రామాలకు, రైతులకు దీర్ఘకాల లాభాలునర్సరీల్లో పెంచిన మొక్కలు గ్రామీణ ప్రాంతాల్లో నేల సంరక్షణ, తేమ నిల్వ, జీవవైవిధ్యం పెరుగుదల, వాతావరణ మెరుగుదల వంటి ప్రయోజనాలతో పాటు వ్యవసాయ ఉత్పాదకతను పెంచుతున్నాయి. ఈ కారణంగా ప్రభుత్వం వ్యవసాయ, ఉద్యాన, అటవీ శాఖలతో నర్సరీ కార్యకలాపాలను అనుసంధానం చేసింది.అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో విజ్ఞప్తిఈ సందర్భంగా ఎంపీడీవో ఎస్. రామకృష్ణ , నర్సరీ పనుల ద్వారా గ్రామీణ కుటుంబాలకు ఉపాధితో పాటు పర్యావరణ పరిరక్షణకు పెద్దపీట వేస్తున్నామన్నారు. అర్హులైన గ్రామస్తులు, మహిళా సంఘాల సభ్యులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని పథకాల్లో చురుకుగా పాల్గొనాలని కోరారు.

# బొబ్బిలిలో ఘనంగా పత్రికా దినోత్సవం

– నివాళులు అర్పించిన ఎమ్మెల్యే బేబినాయన



**బొబ్బిలి, నవంబర్ 16 :** కీర్తిశేషులు సి.వై. చింతామణికి ఎమ్మెల్యే బేబీ నాయన నివాళులు అర్పించారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఆదివారం (నవంబర్ 16) బొబ్బిలి పట్టణంలో పత్రికా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పత్రికా విలువలు, స్వేచ్ఛ కోసం కృషి చేసిన మహనీయులను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమానికి బొబ్బిలి శాసనసభ్యులు బేబీ నాయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. బొబ్బిలిలోని పత్రికా విలేకరులు, పాత్రికేయులు కలిసి కీర్తిశేషులు సి.వై. చింతామణి విగ్రహం వద్దకు చేరుకున్నారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే బేబీ నాయన గారు, కీర్తిశేషులు సి.వై. చింతామణి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ప్రజాస్వామ్యంలో పత్రికా రంగం నాలుగో స్తంభం లాంటిది. పత్రికా స్వేచ్ఛను కాపాడుకోవడం మనందరి బాధ్యత. బొబ్బిలి అభివృద్ధిలో విలేకరులందరూ తమ వంతు పాత్ర పోషించి, నిష్పక్షపాతంగా వార్తలను అందించి, సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకురావాలని కోరుతున్నాను అని బేబీ నాయన గారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలికి చెందిన ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, సీనియర్ జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అంతర్జాతీయ క్రీడాకారులను స్ఫూర్తిగా తీసుకోవాలి

– ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు – రాష్ట్ర స్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో మెన్, ఉమెన్ ఓవరాల్ ఛాంపియన్ షిప్ సాధించిన విజయనగరం జిల్లా క్రీడాకారులు






**నెల్లిమర్ల, నవంబరు 16, మేజర్ న్యూస్ :** అంతర్జాతీయ క్రీడాకారులను స్ఫూర్తిగా తీసుకుని రాణించాలని ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు అన్నారు. మండలంలోని కొండవెలగాడలో మూడు రోజులు పాటు నిర్వహించిన 12వ రాష్ట్ర స్థాయి మెన్ అండ్ ఉమెన్ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్ పోటీలు ఆదివారం ముగిశాయి. విజేతలకు ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఏపీ మార్క్‌ఫెడ్ ఛైర్మన్ కర్రోతు బంగార్రాజు, వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి నీలంశెట్టి లక్ష్మి, టిడిపి మండల అధ్యక్షులు కడగల ఆనంద్ కుమార్, నగరపంచాయతీ అధ్యక్షులు లెంక అప్పలనాయుడు, టిడిపి నాయ కులు దంతులూరి అజయ్ బాబు చేతులు మీదుగా బహుమతులు ప్రదానం చేశారు.

ఈ పోటీలలో విజయనగరం క్రీడాకారులు సత్తాచాటారు. ఉమెన్, మెన్ సబ్ జూనియర్, జూనియర్, సీనియర్స్ విభాగంలో ఓవరాల్ ఛాంపియన్ సాధించారు. ఉమెన్స్ విభాగంలో బెస్ట్ వెయిట్ లిఫ్టర్ గా విజయ నగరం జిల్లా కొండవెలగాడ క్రీడాకారిణి సుస్మిత నిలిచారు. అలాగే మెన్స్ విభాగంలో కడప జిల్లాకు చెందిన రవిశంకర్ బెస్ట్ లిఫ్టర్ గా సత్తా చాటారు. ఈ సందర్భంగా ఎంపీ కలిశెట్టి మాట్లాడుతూ వెయిట్ లిఫ్టింగ్ క్రీడలో జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీలలో పతకాలు సాధించిన కొండ వెలగాడలో రాష్ట్ర స్థాయి పోటీలు నిర్వహించడం శుభపరిణామని చెప్పారు. త్వరలో గ్రామంలో ఏర్పాటు చేసిన జిమ్‌ని పరిశీలించి అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయడానికి కృషి చేస్తామని చెప్పారు. ముందుగా రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన వెయిట్ లిఫ్టింగ్ క్రీడాకారిణి సత్యజ్యోతి ఆత్మశాంతించాలని మౌనం పాటించారు. కార్యక్రమంలో వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ జిల్లా ప్రతినిధులు అట్టాడ లక్ష్మంనాయుడు, చల్లా రాము, వల్లూరు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# పూసపాటిరేగలో జాతీయ రహదారి చిక్కులు

- హైవే స్థలాల్లో వెలసిపోతున్న దుకాణాలు - దుకాణాలను తొలగించి హైవే నువ్వు విస్తరించాలను కోరుతున్న స్థానికులు
- ఇప్పటికే హైవే అధికారులతో పాటు పోలీసులు కూడా ఫిర్యాదు చేసిన స్థానికులు





**పూసపాటిరేగ, నవంబరు 14, మేజర్ న్యూస్ :** పూసపాటిరేగ జాతీయ రహదారి ఆనుకొని దుకాణాలు వెలిసిపోతుండడంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఫలితంగా ట్రాఫిక్ చిక్కులు కూడా అధికంగా ఉండడంతో వాహనాలు గాని, ద్విచక్ర వాహనాలు గాని రాకపోకలు సాగించలేని పరిస్థితి ఏర్పడుతోంది. పూసపాటి రేగ జాతీయ రహదారి పక్కన ఉన్న దుకాణాలకు గతంలోనే జాతీయ రహదారుల సంస్థ పరిహారాలు కూడా చెల్లించింది. అయినప్పటికీ దుకాణాలు రహదారి ముందుకే వెలిసిపోతుండడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది. పూసపాటిరేగలో ట్రాఫిక్ రోజురోజుకు పెరిగిపోతుండడంతో స్థానికంగా ఉన్న బ్రిడ్జితోపాటు అటువైపు దుకాణాలు ముందుకు ఏర్పాటు చేసుకొని హైవే కాలువలను కూడా కప్పేయడంతో రహదారి ఇరిక్కుగా మారడంతో విజయనగరం, శ్రీకాకుళం నుంచి వచ్చే ఎక్స్ప్రెస్ బస్సులు కూడా ట్రాఫిక్ భయపడి వంతెన పైనుంచే కొన్ని బస్సులు రాకపోకలు సాగిస్తున్నాయి. గురికావడంతో పాత జాతీయ రహదారి మార్గం పూర్తిగా కుషించుకుపోయింది. ఈ పాత జాతీయ రహదారిపైనే ఇరిగేషన్ కి చెందిన చెరువు కూడా ఉండడంతో ఆ చెరువును కూడా కబ్జా చేసి పలువురు ఆక్రమణదారులు సిండికేట్ గా మారడంతో పాత జాతీయ రహదారి కూడా మూసుకుపోతుంది. ఆ పాత జాతీయ రహదారి పైనే పరిసర ప్రాంతాలకు చెందిన నిరుపేదలు కూరగాయల బజార్లను నిర్వహించుకునేవారు. వారు కూడా కనీసం కూరగాయలు అమ్ముకునేందుకు కూడా రహదారులు కూడా కబ్జా చేస్తుండడంతో కూరగాయల బజారుకు వచ్చే రైతులు అమ్మకాలను కూడా నిర్వహించుకోలేని పరిస్థితి ఏర్పడుతోంది. పాత జాతీయ రహదారి ఇరువైపులా కొంతమంది వివిధ పార్టీలకు చెందిన బడా నాయకులు దర్జాగా షాపులను నిర్మించుకునేందుకు గోడలను నిర్మించుకోగా, మరికొందరు ఆ స్థలాలను కబ్జా చేసి సిమెంటు, హార్డ్వేర్, ఇతరత్రా దుకాణాలను కూడా నిర్వహించడంతో పాత జాతీయ రహదారిని మింగేసి నట్లయింది.

ఇదే స్థలాల్లో కొందరు ఇల్లను కూడా నిర్మించుకోవడంతో ఇళ్లను కూడా నిర్మించుకోవడంతో స్థానిక ఎమ్మెల్యే లోకం నాగ మాధవి చొరవ చూపి హైవే స్థలాల్లో గృహాలను నిర్మించుకోకూడదని వారికి వేరే స్థలాల్లో కూడా ఇల్లు నిర్మించుకోవడానికి స్థలాలను ఇవ్వడం జరిగింది. ఆ పక్కన పాత జాతీయ రహదారి ఇరువైపు లో ఉన్న స్థలాల్లో మాత్రం పూర్తి ఆక్రమణలకు గురి కావడంతో కూరగాయల బజార్లను ఏర్పాటు చేసుకొని పరిస్థితి ఏర్పడిందంటూ పలువురు రైతులు పేదలు నిరుత్సాహారణ వ్యక్తం చేస్తున్నారు. ఇదే ప్రదేశంలో చేపలు మార్కెట్లు కూడా బాగా వెలిసిపోతుండడంతో వారు కూడా అక్రమ కట్టడాల నిర్మించి చేపల పొట్టు, ఇతర దుర్గ అందాలను రోడ్డుపక్కలనే పడేయడంతో భరించలేని దుర్వాసన ఏర్పడి వివిధ వ్యాధులు బారిన పడుతున్నామంటూ స్థానికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి కబ్జాలకు గురైన పూసపాటి రాగా నడిబొడ్డున ఉన్న విలువైన స్థలాలను హైవే అథారిటీ సంస్థ స్వాధీనం చేసుకుని చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# కలెక్టరు ఆదేశించినా ఎఫ్ఏల తీరు మారలేదు

- సాంకేతిక సహాయకుల డైరెక్షన్లో క్షేత్ర సహాయకులు.? - పనుల్లో పురోగతి లేదు. కూలీకి ఉపాధి లేదు - అంతర్గత కలహాలతో అట్టుడుకుతున్న ఉపాధి కార్యాలయం.



**మెరకముడిదాం నవంబరు 16 మేజర్ న్యూస్ :** సాక్షాత్తూ జిల్లా కలెక్టర్ వారు ఆదేశించినా, మెరకముడిదాం క్షేత్ర సహాయకుల్లో మార్పు రాలేదు. వ్యవసాయ సీజన్ లో కూలీలు పనులకు రారని మాట చెప్పడం లో వారి వాదనలో తప్పులేదు. కాకపోతే భూమి భౌగోళికంగా పనులకు అనుకూలంగా లేదని చెప్పడం పలు అనుమానాలకు తావిస్తోంది. మిగిలిన మండలాల్లో కూలీలు సంఖ్య నమోదు గణనీయంగా పెరుగుతోందని మెరకముడిదాం మండల అధికారులే సెలవిస్తున్నారు. మరి ఈ మండలం లో పనుల్లో మాత్రం ఎందుకు పురోగతి లేదు. కూలీలకు ఉపాధి ఎందుకు లేదు. దీనికి కారణం సాంకేతిక సహాయకులు తెరవెనుక నుంచి గురించి పనులు పురోగతిపై చన్నీళ్లు జల్లుతున్నారని విమర్శలు గుప్పు మంటున్నాయి.. నిత్యం అంతర్గత కలహాలతో ఉపాధి కార్యాలయం ఉద్యోగులు వార్తల్లోకి ఎక్కుతూ, అభివృద్ధిని గాలికి వదిలేశారని, ఆధారాలతో విమర్శలూ ఉన్నాయి.

దీంతో మండల ఉపాధి హామీ పనుల్లో పురోగతి అంతంత మాత్రంగానే కనిపిస్తోంది. ఉపాధి పనుల విర్వహణ అనేది మూడడుగుల ముందుకు, ఏడడుగుల వెనక్కు వెళుతున్నాయి. రోజు, రోజుకు కూలీల హాజరులో పెరుగుదల రాక పోగా రోజు, రోజుకు కు తగ్గుదల కనిపించడం చర్చనీయాంశంగా మారింది. సాక్షాత్తు జిల్లా కలెక్టర్ వారు రోజు వారి లక్ష్యాలను పూర్తి చేయాలని ఆదేశిస్తున్నప్పటికీ మండల ఉపాధి అధికారులు చర్యలు తీసుకోవడంలో విఫలమయ్యారని వేతన దారులనుండి విమర్శలు వస్తున్నాయి. ప్రతి మండలానికి 1000 మంది శ్రామికులుకు పని కల్పించేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశిస్తున్నా, మండలం లో పనులు పురోగతి అందుకు భిన్నంగా ఉంది. రోజు రోజుకు పెరగవలసిన పనుల పురోగతి రోజు, రోజుకు కు తగ్గుతున్నట్టు అందిన ప్రస్తుత గణాంకాల బట్టి చూస్తుంటే తెలుస్తోంది. "వాతావరణం అనుకూలంగా ఉందని ఎక్కువ మందిని పనులకు " హాజరయ్యాలా చూడాలని కలెక్టర్ వారు సూచిస్తుండగా, క్షేత్ర సహాయకులు మాత్రం కలక్టరు వారి ఆదేశాలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు." మొంతా తుఫాను వల్ల ఉపాధి పనులు చేపట్టుటకు ఏమాత్రం అనుకూలంగా భూమిలేదని, భౌగోళికంగా చూసినా పనులు చేయటం కష్టమవుతుందని మండల ఉపాధి హామీ ప్రోగ్రామింగ్ అధికారి గొర్లె.భాస్కర రావు కు ఫీల్డ్ అసిస్టెంట్లు సంఘం ఈ నెల13 న వినతిపత్రం అందించిన సంగతి పాఠకులకు తెలిసిందే. ఇందులో నిజమెంత! ఫారం పాండ్స్, సోక్ పిట్స్, పండ్ల తోటలు పెంపకం పనులకు, చేపట్టుటకు బౌగోలిక పరిస్థితితులు తో సంబంధం ఏమిటన్నది, పనులు నిరాకరిస్తున్న క్షేత్ర సహాయకులు కే తెలియాలి. ఈ పరిణామాలు బట్టి చూస్తుంటే, మండలంలో ఉపాధి హామీ పనులను పర్యవేక్షించే, ఉపాధి అధికారులు, ఉపాధి పనుల నిర్వహణ, పురోగతిపై నిర్లక్ష్యం వహిస్తున్నారని తేటతెల్లమయ్యిందన్న విమర్శలూ వస్తున్నాయి.

పనుల నిర్వహణ పై ఖచ్చితమైన ఆదేశాలు ఉన్నప్పటికీ వాటిని ఇక్కడ, క్షేత్ర సహాయకులు, తిరస్కరించడానికి మండల సాంకేతిక సహాయకులు, తెరవెనుక డైరక్షన్ చేస్తున్నారన్న ఊహాగానాలపై పై "మేజర్ న్యూస్" లోతైన పరిశీన చేసింది. వ్యక్తి గతంగా క్షేత్ర సహాయకులు వారి యూనియన్ అదేశాలుతో పనులు వాయిదా వేయాలని కోరిన మాట వాస్తవం. అయితే దీనిని అదునుగా తీసుకున్న మండల టెక్నికల్ అసిస్టెంట్లు, పారం పాండ్స్, సోక్ పిట్స్, చేయిస్తే సోషల్ ఆడిట్ లో రికవరీలు వస్తాయన్న ఆలోచనతో ఉపాధి పనులు వాయిదా చేయించుటకు మోకాలడుతున్నట్లు తెలియ వచ్చింది. ఆ కారణంతోనే తెరవెనుక డైరెక్షన్ చేస్తూ, "అగ్నికి వాయువు తోడైనట్లు లాభాపేక్ష లేని" ఈ పనులు ఇప్పుడెందుకు చేయడం అని పనులు పురోగతి పై టెక్నికల్ అసిస్టెంట్లు చన్నీళ్ళు జల్లుతున్నారని గుస గుసలూ వినిపిస్తున్నాయి. కొసమెరుపు ఏమిటంటే గౌరవ కలక్టరు వారు ఆదేశాలతో రోజు, రోజు కు మిగిలిన మండలాల్లో ఉపాధి కూలీలు సంఖ్య పెరుగుతుంటే, మెరకముడిదాం మండలంలో కూలీలు సంఖ్య తగ్గుతుండడం కనిపిస్తోంది. దీనిపై రాజాం క్లస్టర్ ఎపిడి, జిల్లా డ్వామా అధికారులు దృష్టి పెట్టాలని డిమాండ్ వినిపిస్తోంది. దీనికి బాధ్యులు ఎవరు. పనులు పర్యవేక్షించే అధికారులా! సాంకేతిక సహాయకులా! కలెక్టర్ వారు ఆదేశాలు బేఖాతరు చేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్ లా! తెలియాలంటే, దీనిపై పై అధికారులు విచారణ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.

# చట్టాలపై అవగాహన అవసరం

- నందిగాం పంచాయతీ ఆదర్శవంతమైనది
- జిల్లా ప్రధాన న్యాయమూర్తి భబిత



**భోగాపురం, నవంబర్ 16: మేజర్ న్యూస్ :** ప్రతి ఒక్కరు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, సాధ్యమైనంత వరకు ఎలాంటి సమస్యనైనా పరిష్కరించుకునేలా మనకు మనం సహకరించుకోవాలని జిల్లా న్యాయమూర్తి భబిత పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని నందిగాం గ్రామంలో జిల్లా న్యాయ సేవధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన న్యాయ అవగాహన సదస్సులో ఆమెతో పాటు మరో ఐదుగురు న్యాయమూర్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ సదస్సులు ప్రతి ప్రాంతంలోనీ నిర్వహిస్తూ ఉచిత న్యాయ సలహాలు, లీగల్ సర్వీస్ అథారిటీ తొడ్పాటుకు సంబంధించిన అంశాలను వివరించారు. నందిగాం పంచాయతీ ఒక ఆదర్శవంతమైన గ్రామమని ఇక్కడ ఇప్పటివరకు ఒక్క లిటికేషన్ కేసు కూడా నమోదు కాకపోవడం ఎంతైనా అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగాఈ సందర్భంగా గ్రామ పంచాయతీ సర్పంచ్ గరే.మురళీమోహన్ ను అభినందించారు. డిసెంబర్ 13న జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం ఉంటుందని, కోర్టులో ఏవైనా కేసులు ఉన్నా వాటిని అదాలత్ ద్వారా పరిష్కరించుకునే అవకాశం కల్పిస్తామన్నారు. సివిల్, క్రిమినల్, పరిష్కరానికి నోచుకోని కేసులతో పాటు కోర్టులో వెయ్యని కేసులు కూడా రాజీ చేసుకునే అవకాశం ఉంటుందని తెలియజేసారు. న్యాయ సలహాలకు 15100 టోల్ ఫ్రీ నెంబర్ ను ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు జి.దుర్గయ్య, కె.విజయకళ్యాణి, బీ.హెచ్.వి. లక్ష్మి కుమారి, సీఐ దుర్గాప్రసాద్ రావు, ఎస్సై వి.పాపారావు తదితర సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం సమీపంలో ఉన్న ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయాన్ని దర్శించుకున్నారు.

# గ్రంథాలయ ఉద్యమకర్తలకు నివాళులు



**రామభద్రపురం, నవంబరు 16(మేజర్ న్యూస్) :** 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా ఆదివారం గ్రంథాలయ ఉద్యమంలో పాల్గొన్న ఎస్ఆర్.రంగనాథన్, అయ్యంకి వెం కటరమణయ్య, పాతూరు నాగభూషణం, జయంతి రామలక్ష్మణమూర్తిలకు నివాళులు అర్పించారు. లైబ్రేరియన్ సత్యవాణి ఆధ్వర్యంలో వీరు గ్రంథాలయ ఉద్యమానికి చేసిన సేవలను విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులచే గ్రంథాలయ ప్రతిజ్ఞ చేయించి చదవడం మాకిష్టం కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు నీతి కథల పుస్తకాలను చదివించారు.

# విమానాశ్రయం పేరుతో మరో కుట్ర

**– భోగాపురం మండలంలో 5వేల ఎకరాలపై ప్రభుత్వ కన్ను – మండలాన్ని ఖాళీ చేయడమే ప్రభుత్వ ధ్యేయమా**

**– వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు**





**భోగాపురం, నవంబర్ 16, మేజర్ న్యూస్ :** అభివృద్ధి పేరుతో భోగాపురం మండలంలో ఉన్న ప్రజానీకాన్ని పూర్తిగా ఖాళీ చేసి రైతుల భూముల లాక్కునేందుకు ప్రభుత్వం చేస్తున్న కుట్రలో భాగమని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి వెంకటేశ్వర్లు ధ్వజమెత్తారు. భూములు తీసుకున్న నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ కాలనీ పేరుతో ఎలాంటి మౌలిక వసతులు కల్పించుకున్న అధికారులు సైతం పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

నేడు వి ఎం ఆర్ డి ఏ గుట్టుచప్పుడుగా సర్వే నిర్వహిస్తూ మరో 5000 ఎకరాలను రైతుల నుంచి లాక్కునే ప్రయత్నం చేయడం ఎంతవరకు సబబుగా ఉందన్నారు. ఎకానమిక్ సెజ్ పేరుతో బడా బాబులకు ఆర్థిక లావాదేవీలతో పాటు వ్యాపారాలకు అనుగుణంగా ఉంటుందనే ఆలోచనలతో వీఎంఆర్డీఏ పేరుతో భూముల సర్వేలను చేపట్టడం ఎంతవరకు సమంజస మన్నారు. ఇప్పటికే సంబంధిత రైతులతో మాట్లాడగా విమానాశ్రయానికి భూములు ఇచ్చి చాలా మోసపోయామని, ప్రస్తుతం ఉన్న కాలనీలో ఎలాంటి సదుపాయాలు కూడా కల్పించడం లేదని వారంతా ఆవేదన వ్యక్తం చేసినట్లు రుజువైంది. ఇతర దేశాల నుంచి పెట్టుబడులు పెట్టేందుకు ఈ ప్రాంతం అభివృద్ధి వైపు వెళుతుందని చెబుతున్న మీకు నిర్వాసితుల సమస్యలు ఎందుకు గాలికొదలారంటూ దుయ్యబట్టారు. రాష్ట్రంలో జరుగుతున్న ఇలాంటి అన్యాయాలపై ఐక్య సంఘాలతో కలిపి న్యాయపోరాటం దిశగా వెళ్తున్నామని సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి తమ్మినేని సూర్యనారాయణ, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి టీ.వీ. రమణ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జి. శ్రీనివాసు, జి అప్పారావు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి బి. రాంబాబు, సిఐటియు జిల్లా కార్యదర్శి బి. సూర్యనారాయణ పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పీఎస్ టీఏ జిల్లా అధ్యక్షుడు శ్రీకాంత్


**విజయనగరం కార్పొరేషన్, నవంబర్ 16 :** సమస్యల పరిష్కారంపై ప్రత్యేకంగా దృష్టి సారించామని విజయనగరం జిల్లా ప్లానింగ్ సెక్రెటరీస్ టెక్నికల్ అసోసియేషన్ (పీఎస్ టీఏ) జిల్లా అధ్యక్షుడు పోట్నూరు శ్రీకాంత్ అన్నారు. ఆదివారం జరిగిన అసోసియేషన్ సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్లానింగ్ సెక్రెటరీస్ సమస్యలు, పదోన్నతులు కోసం మద్దతు తెలియజేసిన ఏపీ మున్సిపల్ టౌన్ ప్లానింగ్ టెక్నికల్ అఫీషియల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కొన్నా వెంకటేశ్వర రావుకి కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే సెక్రెటరీస్ సంక్షేమం, గ్రూప్ ఇన్సూరెన్స్ పాలసీ, ప్రమోషన్స్ కోసం తదితర అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రాజేష్, వైస్ ప్రెసిడెంట్లు గురజాడ అశోక్, ఉరిటి చైతన్య సాయి, మహిళా అధ్యక్షురాలు ప్రియాంక, కోశాధికారి వెత్సా మణికంఠ, జాయింట్ సెక్రెటరీస్ త్రిపురాన సందీప్ చంద్ర, మూకల మోహన్ తదితరులు పాల్గొన్నారు.సమస్యల పరిష్కారంపై ప్రత్యేకంగా దృష్టి సారించామని విజయనగరం జిల్లా ప్లానింగ్ సెక్రెటరీస్ టెక్నికల్ అసోసియేషన్ (పీఎస్ టీఏ) జిల్లా అధ్యక్షుడు పోట్నూరు శ్రీకాంత్ అన్నారు. ఆదివారం జరిగిన అసోసియేషన్ సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో




ప్లానింగ్ సెక్రెటరీస్ సమస్యలు, పదోన్నతులు కోసం మద్దతు తెలియజేసిన ఏపీ మున్సిపల్ టౌన్ ప్లానింగ్ టెక్నికల్ అఫీషియల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కొన్నా వెంకటేశ్వర రావుకి కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే సెక్రెటరీస్ సంక్షేమం, గ్రూప్ ఇన్సూరెన్స్ పాలసీ, ప్రమోషన్స్ కోసం తదితర అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రాజేష్, వైస్ ప్రెసిడెంట్లు గురజాడ అశోక్, ఉరిటి చైతన్య సాయి, మహిళా అధ్యక్షురాలు ప్రియాంక, కోశాధికారి వెత్సా మణికంఠ, జాయింట్ సెక్రెటరీస్ త్రిపురాన సందీప్ చంద్ర, మూకల మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి శ్రీ సత్య సాయి బాబా జన్మదిన వేడుకలు

## పార్వతీపురం పట్టణ శ్రీ సత్యసాయి సేవా సమితి కన్వీనర్: డి.లక్ష్మణరావు వెల్లడి



**పార్వతీపురం, నవంబర్ 16, మేజర్ న్యూస్ :** అఖిలాండకోటి బ్రహ్మాండనాయకుడు, వేదాంతవేద్యుడు, పురాణ పురుషోత్తముడు, సర్వదేవతాతీత స్వరూపుడు, కోటిసూర్య సమతేజ ప్రకాశుడు, కలియుగ దైవమైన "భగవాన్" శ్రీశ్రీశ్రీ సత్యసాయిబాబా వారి 100 వ జన్మదిన వేడుకలు కంచరవీధి దరిలో ఉన్న, మందిరములో తే 18-11-2025 మంగళవారం నుండి తే 23-11-2025 ది ఆదివారం వరకు 6 దినములు అంగరంగ వైభవముగా నిర్వహించనున్నట్లు శ్రీ సత్య సాయి సేవ సమితి పట్టణ కన్వీనర్: డి. లక్ష్మణరావు తెలిపారు. ఈ సందర్భముగా ప్రతిదినం నగరసంకీర్తన, గురుపాదుక, నామ సంకీర్తన, శ్రీ సత్యసాయి అష్టోత్తర, సహస్రనామార్చనలు, శ్రీ సత్యసాయి దివ్యవ్రతం, సాయి గాయత్రి పారాయణల వంటి ఆధ్యాత్మిక కార్యక్రమములతోపాటు బాలవికాస్ పిల్లల నాటికలు, నృత్య సభలు, దీనజనోద్ధరణ కార్యక్రమములో భాగముగా మహానారాయణసేవ, వస్త్రదానం, అమృత కలశముల పంపిణీ, ఉచిత వైద్య శిబిరం నిర్వహించుట. ఆసుపత్రులలో రోగులకు, జైలులో ఖైదీలకు, పండ్లు, మిఠాయిలు పంచిపెట్టుట వంటి సేవాకార్యక్రమములు నిర్వహించబడును. ఈ ఆధ్యాత్మిక మరియు సేవా కార్యక్రమములలో శ్రీ భక్తజనులు, యువత, బాలవికాస్ గురువులు, బాలవికాస్ విద్యార్థులు, సేవాదళ్ సభ్యులు, ఆస్తిక మహాశయులు, పురజనులు అందరూ తప్పక పాల్గొని "భగవాన్" శ్రీ సత్యసాయి బాబా వారి దివ్య అనుగ్రహ ఆశీస్సులు పొందగలరని లక్ష్మణరావు కోరారు. ఈ కార్యక్రమాల వివరాలను కరపత్రాలు ద్వారా పట్టణంలో పంపిణీ చేయడం జరిగింది అన్నారు. ఈ సందర్భంగా సత్యసాయి భక్తులు విశేషంగా పాల్గొని ఈ కార్యక్రమాల్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## ఘనంగా 72వ అఖిల భారత్ సహకార వారోత్సవాలు





**పార్వతీపురం, నవంబర్ 16, మేజర్ న్యూస్ :** పార్వతీపురం మన్యం జిల్లాలో మండల మహిళా సమాఖ్య సమావేశ మందిరంలో 72వ అఖిలభారత్ సహకార వారోత్సవ కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార యూనియన్ విజయవాడ వారి ఆధ్వర్యంలో పార్వతీపురం మన్యం విభాగం లో జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా సహకార అధికారి వారి కార్యాలయం సూపరిండెంట్ ఆర్. రమణమూర్తి ఎ ఆర్ విచ్చేసిరి. మొదట మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ఎస్ సరోజినీ సహకార పథకాన్ని ఎగురవేసిరి ఎం రమేష్ బాబు సహకార విద్యాధికారి సహకార గీత నాలుపించిరి. అనంతరం జరిగిన సమావేశంలో సభకు ఎంఎంఎస్ అధ్యక్షురాలు ఎస్ సరోజిని సభాదీక్షతో వహించిరి తదుపరి ఆమె ఈ సందర్భంగా మాట్లాడుతూ మాకు ఈ సహకార సంఘంతో విడదీయలేని సంబంధం ఉన్నది మహిళా అభ్యుదయానికి ఎంతో కాలం నుండి మాకు మంచి చేయూతనిచ్చి సహకార వ్యవస్థ తరుపున సహకార అధికారులు మాకు ఆదుకుంటున్నారు ఈ వారోత్సవ కార్యక్రమం మా ఎంఎంఎస్ లో జరపడం మాకు ఆనందదాయకం దీనివలన మాకు మంచి అవగాహన కలుగుతుందని అధికారులు చెప్పినవి తప్పనిసరిగా పాటిస్తామని ఇంకా ముందుకు వెళ్తామని తెలియజేస్తున్నాము అని అన్నారు ముఖ్యఅతిథి ఆర్ రమణ మూర్తి ఉపనిశిస్తూ సహకార వ్యవస్థ 1995 మ్యాక్స్ యాక్ట్ లో రిజిస్టర్ అయిన గ్రామైక సంఘాలను మేము జిల్లా సహకార అధికారి వారి సహకారంతో అనేక సంఘాలను రిజిస్టర్ చేసి వారికి సహకార వ్యవస్థలోకి తీసుకువచ్చి ప్రభుత్వ పథకాలు గాని ఇతర ఇతరమైనవన్నీ కూడా వాళ్లకు వచ్చే విధంగా సహాయ సహకారాలు అందిస్తున్నాము వారి పేదరికాన్ని ప్రత్యక్షంగా పరోక్షంగా అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు ప్రత్యేక అతిథిగా విచ్చేసిన జోనల్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ ఎం రమేష్ బాబు ఈ సందర్భాన్ని పురస్కరించుకొని సభ్యుల ఉద్దేశించి గ్రామ అభివృద్ధిలో సహకార సంఘాలు ఎం లేని కృషి చేస్తూ సంఘ సభ్యులకు ప్రజలకు ముఖ్యంగా మహిళా సంఘాలకు కూడా అభివృద్ధి పథంలో నడిపించుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యూనియన్ విజయవాడ మరియు జాతీయ సర్కార్ యూనియన్ న్యూఢిల్లీ రాష్ట్ర సహకార శాఖ మాత్యులు కింజరా పశ్చిమ నాయుడు ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార సంఘాల కమిషనర్ ఏ బాబు ఉత్తర్వులతో ఏపీఎస్సీయూ మేనేజింగ్ డైరెక్టర్ ఆలీ అక్బర్ భాష సూచనల మేరకు మన రాష్ట్రం మొత్తం మీద అన్ని జిల్లాల్లో అన్ని సంఘాలలో ఈ వారోత్సవములు జవహర్లాల్ నెహ్రూ జన్మదినమైన నవంబర్ 14 నుండి 20 తేది వరకు ప్రతి సంవత్సరం కూడా సహకార వారోత్సవ కార్యక్రమాలు జరుపుతూ వస్తున్నాము ఆ విధంగా ఈ సంవత్సరం 72వ అఖిల భారత సహకార వారోత్సవ కార్యక్రమం అనేది జరుపుతూ మహిళలకు అవగాహన కార్యక్రమం అనేది ఈ వారోత్సవ సందర్భంగా నిర్వహించడం జరుగుతుందని తెలియజేస్తున్నాను అని అన్నారు మరియు ఈ సందర్భంగా వెలుగు సీసీలు సిబ్బంది వివిధ స్వయం సహాయక పరస్పర సహకార సంఘం సభ్యురాలు జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలతో వారోత్సవానికి హాజరైన వారందరితో పూలతో నివాళులర్పించింది చివరగా సహకార శాఖ సీనియర్ ఇన్స్పెక్టర్ మధు వందల సమర్పణతో ఈనాటి 72వ అచ్చుల భారత సహకార వారోత్సవ కార్యక్రమం ముగింపు జరిగినది

# రాష్ట్రానికి వస్తున్న పెట్టుబడులు అభివృద్ధి సాధ్యం

**– ఆమదాలవలస ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవికుమార్**

**ఆమదాలవలస, నవంబర్ 16, మేజర్‌న్యూస్:** రాష్ట్రానికి అభివృద్ధి కోసం వస్తున్న పెట్టుబడులతో నిరుద్యోగ సమస్యను దూరం చేసేందుకు అవకాశం లభిస్తుందని ఆమదాలవలస ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. విశాఖలో రెండు రోజులు పాటు ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న సిఐఐ సదస్సులో ఆయన పాల్గొన్నారు. రాష్ట్రానికి వస్తున్న పెట్టుబడులతో భవిష్యత్తులో రాష్ట్రానికి మేలు జరుగుతుందని ఆయన హర్షం వ్యక్తం చేశారు. సిఐఐ భాగస్వామ్య సదస్సుతో ప్రపంచమంతా విశాఖ వైపు చూస్తుందన్నారు. దేశంలో ఏ రాష్ట్రానికి లేనంత పొడవైన సముద్ర తీర ప్రాంతం మన రాష్ట్రానికి ఉందని, అలానే పరిశ్రమల స్థాపనకు విశాఖలో తగిన వనరులు ఉన్నాయని వీటిని సద్వినియోగం చేసుకునేందుకు భారీగా పెట్టుబడులు వస్తున్నాయని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధిలో భాగంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తీవ్రంగా శ్రమించి పెట్టుబడులను తీసుకొని వస్తున్నారని అన్నారు. ప్రస్తుతం జరుగుతున్న సిఐఐ భాగస్వామి సదస్సుకు దేశ విదేశాల నుండి పెద్ద ఎత్తున పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులు రావటమే ఇందుకు నిదర్శనం అన్నారు. ఈ సదస్సులో మొత్తం 410 ఒప్పందాలతో సుమారు పది లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు రానున్నాయని అన్నారు. ఈ పెట్టుబడుల ద్వారా పెద్ద ఎత్తున యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయని వివరించారు.



విశాఖలో ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ 5 రంగాల్లో 35 సంస్థలతో రూ.3.65 లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడులు రానున్నాయని ఎమ్మెల్యే రవికుమార్ తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ విదేశాల్లో పర్యటించి పలు పరిశ్రమలను రాష్ట్రాలకు రప్పిస్తున్నారని అన్నారు. ప్రజల కోసం నిరంతరం కష్టపడుతున్న చంద్రబాబునాయుడు మనకు ముఖ్యమంత్రిగా ఉండటం రాష్ట్ర ప్రజల అదృష్టమని రవికుమార్ తెలిపారు.

## మండల బిజెపి ఆధ్వర్యంన వసప లో వన సమారాధన



**కొత్తూరు, నవంబర్ 16, మేజర్‌న్యూస్:** భారతీయ జనతా పార్టీ కొత్తూరు మండల కమిటీ ఆధ్వర్యంలో వసప గ్రామంలో కార్తీక వనభోజన కార్యక్రమం ఏర్పాటు చేశారు. వసప పంతులు గారి తోటలో ఈ కార్యక్రమానికి మండలం లోని వివిధ గ్రామాలనుండి మహిళలు అధిక సంఖ్య లో హాజరయ్యారు. ఈ సందర్భంగా సీనియర్ బిజెపి నేత మండా రాంమూర్తి మాట్లాడుతూ దేశం లో భారతీయ జనతా పార్టీ ఆదరణ పెరుగుతోందని, అందుకు నిదర్శనం బీహార్ లో విజయం సాధించడమే నని అన్నారు. మండలంలో పార్టీ అభివృద్ధి కి సమిష్టి గా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో మండల బీజేపీ అధ్యక్షులు బూరాడ భాస్కరరావు, జిల్లా కార్యదర్శి కాపల దమయంతి ,సీనియర్ నేత మండా రాంమూర్తి,వసప సర్పంచ్ వలురౌతు ఆఫీసు, పల్ల అప్పలరాజు ,తవిటి నాయుడు, వసప గ్రామానికి చెందిన మహిళలు పాల్గొన్నారు.

## నందవ లో గిరిజన జనసేన కార్యక్రమం



**మెళియాపుట్టి, నవంబరు, మేజర్‌న్యూస్:** గ్రామ పంచాయతీ అభివృద్ధికి సమిష్టిగా కృషి చేద్దామని మండల జనసేన నాయకులు లక్ష్మీపురం కిరణ్ కుమార్ అన్నారు.ఆదివారం మెళియాపుట్టి మండలంలోని పరుసరాంపురం గ్రామ పంచాయతీలోని నందవ గ్రామంలో యువతతో "గిరిజనసేన" పేరుతో కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పంచాయతీల అభివృద్ధి కై కూటమి ప్రభుత్వం ఏర్పాటు నుంచి కృషి చేస్తున్నారని అన్నారు. దేశ ప్రధాని మోదీ,ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , విద్య శాఖ మంత్రి లోకేష్, పాతపట్నం ఎమ్మెల్యే ఎంజీఆర్ సారథ్యంలో గిరిజన గ్రామాల అభివృద్ధి తో పాటు మౌలిక వసతులు కల్పించడం జరుగుతుందన్నారు.. అలాగే 18 సంవత్సరాలు దాటిన యువతి, యువకులు చే జన సైనికులు ఓటు నమోదు చేయించాలని కోరారు. ఆయన తో పాటు జిల్లా కార్యదర్శి సురవరం రామూర్తి,ఢిల్లీ,వంశీ , కుమార్ ,సోమేశ్, జనసైనికులు పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్ప గురు స్వాములకు సన్మానం



**ఆమదాలవలస, నవంబర్ 16, మేజర్‌న్యూస్:** కార్తీక మాసం సందర్భంగా అయ్యప్ప స్వామి మాలధారణ దీక్ష స్వాములు ప్రత్యేక పూజలు నిర్వహించి అయ్యప్ప పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్తీక మాస సందర్భంగా ఆదివారం ఆమదాలవలస మండలం బొబ్బిలి పేట గ్రామంలో సర్పంచ్ గొండు రమణమూర్తి స్వామి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో అయ్యప్ప అభిషేకం కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ రమణమూర్తి మాలాధారణ ధరించడంతో బొబ్బిలి పేట గ్రామంలో అయ్యప్ప అభిషేకాలతో పాటు భక్తులు భక్తిశ్రద్ధలతో, శరణు ఘోషతో, అయ్యప్ప పాటలతో బొబ్బిలిపేట గ్రామంలో మారు మోగింది. అయ్యప్ప భక్తులకు అన్న వితరణతో పాటు భక్తులకు వస్త్ర దానం నిర్వహించారు. అనంతరం అయ్యప్ప గురుస్వాములైన ఎడ్ల రమణయ్య గురుస్వామి, తమ్మినేని విద్యాసాగర్(తంబి) గురు స్వామి, తమ్మినేని కృష్ణారావు గురుస్వామి, రాము గురుస్వామి, అన్నెపు సురేష్ గురు స్వాములకు సర్పంచ్ రమణమూర్తి ఘనంగా సన్మానించారు. అనంతరం భక్తులకు పలదాన%శీ% తో పాటు వస్త్ర దానం కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప భక్తులు కెవి రమణమూర్తి స్వామి, ముద్దాడ గోవిందరావు స్వామి, రేగన సత్యనారాయణ స్వామి, గొండు మురళి కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి పన్నులు డిజిటల్ చెల్లింపులు మాత్రమే చేయాలి

**– పంచాయతీ ఈఓ వెంకట శ్రీనివాసరావు**

**టెక్కలి, నవంబర్ 16, మేజర్‌న్యూస్:** పంచాయతీ పరిధిలోని ఉన్న ప్రజలు తమ ఇంటి పన్నుల నగదును పంచాయతీ అధికారక ఖాతాకు క్యూఆర్ కోడ్ ద్వారా డిజిటల్ చెల్లింపులు మాత్రమే చేయాలని పంచాయతీ ఈవో వెంకట శ్రీనివాసరావు ఆదివారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఇంటి పన్నులు వసూలు చేసే సిబ్బందికి నగదు చెల్లించవద్దని సూచించారు. డిజిటల్ చెల్లింపుల ద్వారా పంచాయతీ నిధులు దుర్వినియోగం అవ్వకుండా పంచాయతీ అభివృద్ధికి ద్రోహదపడుతుందని తెలియజేశారు.



## సత్యసాయి శత జయంతి ఉత్సవాల్లో ఉచిత వైద్య శిబిరం



**కొత్తూరు, నవంబర్ 16, మేజర్‌న్యూస్:** కొత్తూరు మండలం మెట్టూరు లో దేశం పార్టీ జిల్లా కార్యదర్శి గెడ్డవలస కమలాకరా వు ఆధ్వర్యంలో నిర్వహించిన సత్యసాయి శత జయంతి ఉత్సవాల్లో భాగంగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.శ్రీకాకుళం జిల్లా రాగోలు జేమ్స్ ఆసుపత్రి వైద్యులు పర్యవేక్షణ లో పేద బడుగు వర్గాల ప్రజలకు వైద్య పరీక్షలు చేశారు. ఈ శిబిరం లో కీల్లు సమస్యలు, గుండెకు సంబంధించిన వ్యాధులు, తదితర సమస్యలకు ఆసుపత్రి కి చెందిన అనుభ వజ్ఞులైన డాక్టర్లు వైద్య పరీక్షలు చేశారు.వైద్య పరీక్షలు అనంతరం అవసరమైన వారికి మందులు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ శిబిరానికి మెట్టూరు పరిసర ప్రాంతాల నుండి రోగులు శిబిరానికి తరలి వచ్చారు. వైద్య పరీక్షలకు హాజరైన ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలుగ కుండా కార్యదర్శి కమలాకరరావు ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమానికి కార్డియాజిస్ట్ డాక్టర్ చందనేష్ ,ఆర్థోపెడిక్ డాక్టర్ అనంతరావు, జనరల్ మెడిసిన్ డాక్టర్ పావని ,అప్తాలజిస్ట్ జానకిరామయ్య,ఏ జి యం రాజేశ్వరరావు,పీ ఆర్ ఓ రాము, అరుబోలు దశరథరావు,అన్నెపు పాండు రంగనాథం, గేదెల సోమేశ్వరరావు, కిల్లి గోవిందరావు,పప్పు రఘునందన్ రావు,బర్రె రాంబాబు, కర్రీ మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయాల అభివృద్ధి కి పొత్రకొండ వంశీయులు విరాళం

**కొత్తూరు, నవంబర్ 16, మేజర్‌న్యూస్:** కొత్తూరు మండలం మాకవరం గ్రామానికి చెందిన పొత్రకొండ సరస్వతమ్మ, కుమారులు ఆలయాల అభివృద్ధి కోసం సంభంధిత కమీటిలకు విరాళం అందజేజారు. గ్రామంలో గల వెంకటేశ్వర స్వామి దేవాలయం కు ఇరవై వేలరూపాయలు ,మల్లి కార్జున స్వామి ఆలయానికి ఇరవై వేలు,నీలకంఠ స్వామి ఆలయ అభివృద్ధి కోసం పది వేల రూపాయలు పొత్తరకొండ సరస్వతమ్మ కుమారులు శేషగిరిరావు , మోహనరావు దంపతులు కమిటీ సభ్యులకు అందజేశారు.





## గ్రంథాలయ పితామహులకు ఘన నివాళులు



**మెళియాపుట్టి, నవంబర్ 16, మేజర్‌న్యూస్:** గ్రంథాలయ ఉద్యమానికి ఎస్ఆర్ రంగనాథన్, పాతూరి చేసిన కృషి, సేవలు అమోఘమని గ్రంథాలయాధికారి అనురాధ అన్నారు. 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా ఆదివారం మెళియాపుట్టి గ్రంథాలయములో గ్రంథాలయ ఉద్యమకారులు ఎస్ఆర్ రంగనాథన్, పాతూరి నాగభూషణం, అయ్యంకి వెంకటరమణయ్య చిత్రపటాలకు పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో భారతి ,నలంద పబ్లిక్ స్కూల్ ఉపాధ్యాయులు హరి ,ధర్మారావు , స్వాతి, కేజీ విబి కాలేజ్ లెక్చరర్ స్వరూప ,హేమలత, విద్యార్థిని ,విద్యార్థులు పాల్గొన్నారు.

## దిబ్బపాలెం ఎస్ జెడ్ కాలనీలో భారీ వాహనాలు రాకపోకలను నిలిపివేయాలి సిఐటియు నిరాశన



**అచ్చుతాపురం, నవంబర్ 16, మేజర్‌న్యూస్:** దిబ్బపాలెం ఎస్ఈ జెడ్ కాలనీలో భారీ వాహనాల రాకపోకలు నిషేధించాలి. సీఐటీయు ఆధ్వర్యంలో నిర్వాసితులతో నిరసన సిఐటియు జిల్లా కార్యదర్శి ఆర్ రాము సిఐటియు మండల కన్వీనర్ కె సోము నాయుడు మాట్లాడుతూ ఎస్ఈజెడ్ నిర్వాసిలంతా ఫార్మా కంపెనీలు వ్యర్థాలు కాలుష్యం కోరల్లో ఇబ్బంది పడుతున్నారు మూల్గే నక్క మీద తాటి కాయ పడినట్టుగా ఎస్ఈ జెడ్ కాలనీలో భారీ వాహనాలు రాకపోకలతో రోడ్లు పెద్ద గుంతలు పడ్డాయి దీనివలన వాహనాలు రాకపోకలతో దుమ్ము ధూళి గాల్లో కలిసి చుట్టుపక్కల ఇళ్లపై పెద్ద ఎత్తున దుమ్ము చేరుతుంది పిల్లలు,వృద్ధులు ప్రజలు దుమ్ము ధూళితో దుమ్ము ధూళితో సతమతమవుతున్నారు ఎగురుతున్న దూళిపై కనీసం నీరు కూడా కొట్టడం లేదు వెంటనే అధికారులు ఈ రోడ్లపై భారీ వాహనాలు నియంత్రణ చేసి దుమ్ము ధూళి రాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం ఈ కార్యక్రమంలో లాలం సంజీవి లాలం బుల్లి దొర జి రమేష్ శ్రీను శివ తదితరులు పాల్గొన్నారు.

## పూడిమడకలో నిర్మిస్తున్న ఎన్టిపిసి పనులు నిలిపివేయాలి



**అచ్చుతాపురం, నవంబర్ 16, మేజర్‌న్యూస్:** పూడిమడకలో ఎన్టిపిసి పనులు నిలిపివేయాలని పూడిమడక లో గ్రామ సభ పెట్టి ప్రజల సమస్యలు తెలుసుకుని ఆ మేరకు ప్రభుత్వం నడవాలని కోరుకుంటూ అలాగే పూడిమడకలో ఫిషింగ్ హార్బర్ పనులు వెంటనే ప్రారంభించాలనిపూడిమడకలో పెండింగ్ ఉన్న ప్యాకేజీలు అమలు చేయాలని ఇక్కడ ఉన్న ఎస్ ఈ జెడ్ ద్వంపెనీలో పూడిమడక యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని పూడి దగ్గర ఉన్న ఇప్పుడేంటు ట్రీట్మెంట్ లిమిటెడ్ ప్లాంట్ నుండి విడుదలవుతున్న విషవాయువులు నుండి వచ్చే గాలి కాలుష్యం వల్ల పూడిమడక ప్రజలు తీవ్రమైన అనారోగ్యం గురవుతున్నారని ఈ సమస్యలన్నీ స్థానిక ఎమ్మెల్యే విజయ్ కుమార్ కి చెప్పడానికి పూడిమడ ప్రజలు ప్రయత్నం చేయగా వినకుండా వెళ్లిపోయిన ఎమ్మెల్యే ఇలాగే జరిగితే రానన్న రోజుల్లో పూడిమడక నుండి అతి భారీ స్థాయిలో ఉద్యమాలు జరిగితాయని కూటమి ప్రభుత్వానికివైయస్సార్ పార్టీ పూడిమడక వైయస్సార్ పార్టీ హెచ్చరిస్తుంది ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి ఉమ్మడి జగన్ ఉమ్మడి అప్పారావు పి. అప్పారావు అప్పారావు శ్రీను అప్పలరాజు పోలయ్య మల్లికార్జున జగదీష్ ఎర్రయ్య రాజు తాతారావు నూకరాజు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## 58వ జాతీయ గ్రంథాలయ దినోత్సవం



**అచ్చుతాపురం, నవంబర్ 16, మేజర్‌న్యూస్:** గ్రంథాలయ వారోత్సవాలలో గ్రంథాలయ ఉద్యమ నేతలు సంస్మరణ దినం అచ్యుతాపురం శాఖా గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా ఈరోజు గ్రంథాలయ ఉద్యమ నేతలు సంస్మరణ దినం నిర్వహించడం జరిగినది ముందుగా ఉద్యమనేతలైన పద్మశ్రీ అయ్యంకి వెంకటరమణయ్య గాడిచర్ల హరి సర్వోత్తమరావు డాక్టర్ ఎస్ ఆర్ రంగనాథన్ చిత్రపటాలకు పూలమాలవేసి స్మరించడం జరిగినది స్వతంత్ర ఉద్యమం సమయములో ప్రజలను చైతన్యవంతులుగా తయారు చేయడానికి గ్రంథాలయాలు ఏర్పాటు చేసి ఏ విధంగా ఉత్తేజపరిచింది గ్రంథాలయాధికారి ఎల్వి రమణ వివరించడం జరిగినది అనంతరం వివిధ పాఠశాలల విద్యార్థులకు శివ కృష్ణ గారి ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాఠకులు పాల్గొన్నారు.

## మురుకు గుంటను తలపించిన కేజీబీవీ స్కూల్ ఆవరణ



**కొయ్యూరు, నవంబర్ 16, మేజర్‌న్యూస్:** మండలంలో రాజేంద్రపాలెం కేజీబీవీ గర్ల్స్ పాఠశాల అపరిశుభ్రత లోపించింది. ఆదివారం తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ ఎంపీపీ గొలుసింగి సత్యనారాయణ అలాగే కూటమి నాయకులు రాజేంద్రపాలెం గర్ల్స్ కేజీబీవీ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ సత్యనారాయణ మాట్లాడుతూ కేజీబీవీ పాఠశాలలో ఉన్నటువంటి ప్రహరికి అనుకొని ఇంకుడు గుంత తీసారనీ, ఆ ఇంకుడు గుంత చూస్తే చాలా దారుణంగా మురుగు దోమలతో నిండి ఉందని ఈ కారణంగా ఇక్కడ ఉన్నటువంటి పిల్లలు అనారోగ్యం బారిన పడటానికి అవకాశం ఉందని సత్యనారాయణ ఆరోపించారు. అంతేకాక దుర్వాసన వాయు కాలుష్యంలో కలిసి పిల్లలకు ఊపిరితిత్తుల సమస్యలు కూడా వచ్చే అవకాశం ఉందని పిల్లలకు మలేరియా డెంగ్యూ వంటి రోగాలు కూడా వచ్చే అవకాశం ఉందని దీనికి సంబంధించిన అధికారులు వెంటనే స్పందించి ఆ గుంటను పూడిచేటట్లు చర్య తీసుకోవాలని మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కోరారు . ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి కొర్రు రామమూర్తి, కొయ్యూరు సర్పంచ్ బాలరాజు, అలాగే పోటుకూరి సన్యాసిరావు కొర్రు పుల్లయ్య గ్రామ కమిటీ అధ్యక్షులు పాల్గొన్నారు.

## కార్తీక మాస కాపు వనభోజన మహోత్సవం

### - వంగవీటి మిత్రమండలి కాపు సంఘం మల్లవరం ఆధ్వర్యంలో



**అచ్చుతాపురం, నవంబర్ 16, మేజర్‌న్యూస్:** మండలంలో మల్లవరం గ్రామపంచాయతీలో కార్తీక మాసం సందర్భంగా కార్తీక మాస కాపు వాన భోజన మహోత్సవం వంగవీటి మిత్రమండలి ఘనంగా నిర్వహించారు. మల్లవరం గ్రామంలో వంగవీటి మిత్ర మండలి కాపు సంఘం మరియు మల్లవరం కాపు రాక్స్ యూత్ ఆధ్వర్యంలో కార్తీక మాస వనభోజన కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో గొందేశి అప్పారావు,పతివాడ వరహాలు చోడపల్లి రమణ వెలిశెట్టి రమణ, చల్ల సూరిబాబు పాల్గొన్నారు.

## శాఖా గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన ప్రారంభం



**నర్సీపట్నం, నవంబర్ 16, మేజర్‌న్యూస్:** నర్సీపట్నం శాఖ గ్రంథాలయములో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మరియు పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు గోపీనాథ్ పుస్తక ప్రదర్శనను ప్రారంభించారు. వివిధ పోటీ పరీక్షలకు పనికొచ్చే పుస్తకములతో పాటు ఆరోగ్య ఆధ్యాత్మిక పుస్తకాలను, కథల పుస్తకాలను తిలకించి సంతోషం వ్యక్తపరిచారు. అనంతరం గ్రంథాలయ ఉద్యమకారుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కనకరాజు స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీష్, బి. ఎస్ ప్రసాద్ స్కూల్ అసిస్టెంట్ సోషల్, శ్రీనివాసులు రెడ్డి మెయిన్ స్కూల్ వ్యాయామ ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం జరిగిన స్టోరీ టెల్లింగ్ పోటీలలో సీనియర్ మరియు జూనియర్ బాల బాలికలు పాల్గొన్నారు. కనకరాజు , మరియు రాష్ట్ర ఉత్తమ వ్యాయమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ప్రభాకర్ లు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. విజేతలకు వారోత్సవాల ముగింపు రోజున బహుమతులు అందిస్తామని గ్రంథాలయ అధికారిని పి .దమయంతి అన్నారు.

## యాక్సిడెంట్ బాధితుడు టి. ప్రసాద్ కు జూనియర్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ అసోసియేషన్ అండ



**అచ్చుతాపురం, నవంబర్ 16, మేజర్‌న్యూస్:** అచ్యుతాపురం మండలం చోడపల్లి గ్రామానికి చెందిన జంగాల కాలనీ యువకుడు టి. ప్రసాద్ వారం రోజుల క్రితం జరిగిన ప్రమాదంలో తీవ్రంగా గాయపడి, ప్రస్తుతం అనకాపల్లి బెనర్జీ హాస్పిటల్‌లో ఐసీయూ విభాగంలో చికిత్స పొందుతున్నాడు. ఈ నేపథ్యంలో అచ్యుతాపురం, రాంబిల్లి మండలాల జూనియర్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ అసోసియేషన్ ముందుకు వచ్చి బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం చేసింది. వారు రూ.15,000 చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు పుర్రె రవిచంద్ర యాదవ్, అధ్యక్షులు ఎరిపల్లి ముత్యాలు, జాయింట్ సెక్రటరీ ఆదాడ చిన్న, క్యాషియర్ వసాది ఉదయ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు. గౌరవాధ్యక్షుడు మాట్లాడుతూ ఈ పేద కుటుంబానికి మరింతమంది దాతలు సహకరించాలని కోరారు.

## నందవ లో గిరిజన జనసేన కార్యక్రమం

**మెలియాపుట్టి, నవంబరు 17, మేజర్‌న్యూస్:** గ్రామ పంచాయతీ అభివృద్ధికి సమిష్టిగా కృషి చేద్దామని మండల జనసేన నాయకులు లక్ష్మీపురం కిరణ్ కుమార్ అన్నారు.ఆదివారం మెలియాపుట్టి మండలంలోని పరుసరాంపురం గ్రామ పంచాయతీలోని నందవ గ్రామంలో యువతతో "గిరిజనసేన" పేరుతో కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పంచాయతీల అభివృద్ధి కై కూటమి ప్రభుత్వం ఏర్పాటు నుంచి కృషి చేస్తున్నారని అన్నారు. దేశ ప్రధాని మోదీ,ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , విద్య శాఖ మంత్రి లోకేష్, పాతపట్నం ఎమ్మెల్యే ఎంజీఆర్ సారథ్యంలో గిరిజన గ్రామాల అభివృద్ధి తో పాటు మౌలిక వసతులు కల్పించడం జరుగుతుందన్నారు.. అలాగే 18 సంవత్సరాలు దాటిన యువతి, యువకులు చే జన సైనికులు ఓటు నమోదు చేయించాలని కోరారు. ఆయన తో పాటు జిల్లా కార్యదర్శి సురవరం రామూర్తి,ఢిల్లీ,వంశీ , కుమార్ ,సోమేష్, జనసైనికులు పాల్గొన్నారు.



## ప్రజలు సంతృప్తి చెందేలా అర్జీల పరిష్కారంలి

**– రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు**



**కోటబొమ్మాళి, నవంబరు 16, మేజర్‌న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కార వేదికలో స్వీకరించిన అర్జీలను ప్రజలు సంతృప్తి చెందేలా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. ఈ మేరకు ఆదివారం నిమ్మాడ క్యాంప్ కార్యాలయంలో 'ప్రజాదర్బార్'లో ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. వచ్చిన వినతులు పరిశీలించి సంబంధిత అధికారులకు ఫోన్‌లో మాట్లాడి పలు సూచలను జారీ చేశారు.అధికారులు సమస్యను పరిష్కరిస్తారనే నమ్మకంతో ప్రజలు వినతులు సమర్పిస్తారని, అందుకు తగ్గట్టుగానే అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ప్రజలు పదే పదే అర్జీలు సమర్పించే అవసరం లేకుండా ఆయా సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. జిల్లాలో పలుప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలపై వినతిపత్రాలు అందజేశారు. విజ్ఞప్తులు సాధ్యమైనంత త్వరగా పరిష్కరించి అండగా ఉంటామని భరోసా ఇచ్చిన మంత్రి. నాలుగు మండలాల తెలుగు దేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు మంత్రి వర్యులును కలిసారు.

## ఒడిస్సా సీఎం క్షమాపణ చెప్పాలి

**– ఆదివాసీ మహిళల డిమాండ్**



**అరకులోయ, నవంబర్ 16, మేజర్‌న్యూస్:** గిరిజన మహిళలను అవమానించిన ఒడిస్సా రాష్ట్ర ముఖ్యమంత్రి మహిళలకు వెంటనే క్షమాపణ చెప్పాలని ఆదివాసీ మహిళా సంఘం, అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా) డిమాండ్ చేశాయి.స్థానిక గిరిజన సంఘం కార్యాలయ భవనంలో ఆదివాసీ మహిళా సంఘం అల్లూరి సీతారామరాజు జిల్లా సహాయ కార్యదర్శి కిల్లో.శశికళ,ఐద్వా రాష్ట్ర నాయకురాలు వి.వి. జయ విలేకరులతో మాట్లాడుతూ గిరిజన మహిళలను అత్యంత హీనంగా అవమానిస్తూ వ్యాఖ్యలు చేసిన ఒడిస్సా సీఎం క్షమాపణ చెప్పకపోతే ఆందోళన చేపడతామని హెచ్చరించారు.ఒడిస్సా సీఎం వ్యవహారంపై గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు ఆదివాసీ మహిళలు సంఘటితంగా నిరసన వ్యక్తం చేయడానికి సిద్ధంగా ఉన్నట్టు వారు తెలిపారు.గిరిజన మహిళలు అందంగా ఉండరని,గిరిజన యువతులు నల్లగా అందవికారంగా ఉంటారని,గిరిజన మహిళలంటే అసహ్యమని ఒడిస్సా రాష్ట్ర ముఖ్యమంత్రి వ్యాఖ్యానించడం తగునా? అని వారు ప్రశ్నించారు. గిరిజన మహిళలను కించపరుస్తూ చులకనగా మాట్లాడిన ఒడిస్సా సీఎం గిరిజన ప్రాంతంలో పర్యటించే అర్హత లేదని ప్రకటించినప్పటికీ,ఏజెన్సీలో పర్యటించడం సిగ్గుగా లేదా అన్నారు.గిరిజనుల ఓట్లతో గద్దెనెక్కిన ముఖ్యమంత్రి అదే గిరిజన జాతిపై ఇష్టానుసారంగా వ్యాఖ్యానించడం భవ్యమా? అని వారు ప్రశ్నించారు. ఆదివాసీల భూమి,నీరు, అడవి కోసం పోరాడి అతిపిన్న వయసులో మరణించిన గిరిజన ఉద్యమనేత భగవాన్ బిర్సా ముండా జయంతి వేడుకలను గిరిజన ప్రాంతంలో గిరిజన మహిళలను అవమానించిన ఒడిస్సా సీఎం నిర్వహించడంలో అర్థం లేదని వారు పేర్కొన్నారు.ఆదివాసీ మహిళల పట్ల అత్యంత దారుణంగా మాట్లాడిన సీఎం ఏ ముఖం పెట్టుకొని అల్లూరి సీతారామరాజు జిల్లాలో పర్యటించారో చెప్పాలన్నారు. స్త్రీలంటే గౌరవం,మహిళలంటే మంచి అభిప్రాయం లేనటువంటి ముఖ్యమంత్రికి ఏజెన్సీల్లో పర్యటించేందుకు కూటమి ప్రభుత్వం ఎలా? అనుమతించిందని కిల్లో. శశికళ,వి.వి.జయ ప్రశ్నించారు. మహిళలు,యువతులపై జరుగుతున్న అత్యాచారాలు, దాడులను అరికట్టాలని వారు డిమాండ్ చేశారు.మహిళల భద్రత కోసం ప్రత్యేకంగా రూపొందించిన చట్టాలను సమర్థవంతంగా అమలు చేయాలన్నారు.

## మనిషిలో జ్ఞాన జ్యోతిని విరిగించేది ఆధ్యాత్మిక మార్గం

**: మాజీ మంత్రి గౌతు శివాజీ**

**పలాస, నవంబరు 16, మేజర్‌న్యూస్:** మనిషిలో జ్ఞానజ్యోతిని వెలిగించేది ఆధ్యాత్మిక మార్గమేనని మాజీ మంత్రి,పలాస నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు గౌతు శివాజీ పేర్కొన్నారు.పలాస మండలం మొదుగులపుట్టి గ్రామంలో " శ్రీ రామకృష్ణ పరమహంస – శ్రీ శారదా మాత – వివేకానంద స్వామి సేవాసమితి" ఆధ్వర్యంలో ప్రతి ఏటా జరుగుతున్న భక్తి సమ్మేళన



మహోత్సవ కార్యక్రమం ఆదివారం జరిగింది.కార్యక్రమం లో మాజీ మంత్రి గౌతు శ్యాం సుందర్ శివాజీ,విజయమ్మ దంపతులు,పలాస శాసనసభ్యులు గౌతు శిరీష పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామకృష్ణ పరమహంస కాళీమాతకు గొప్ప భక్తుడు అని అన్నారు. రామకృష్ణ ఒకనాడు ఆలయంలోని కాళీమాతను చూసి, ఆమె ఒక విగ్రహం కాదని, తను పిలిస్తే పలుకుతుందని నమ్మి కాళీమాతకు పూజలు చేస్తూ అహర్నిశలు అమ్మవారి ధ్యానంలో గడిపి కాళీమాత నిజస్వరూపం దర్శనం పొందారని అన్నారు.రామకృష్ణ పరమహంస ఆధ్యాత్మిక చరిత్రలో నిలిచిన గొప్ప వ్యక్తి అని ఆయనను కొనియాడారు. కార్యక్రమంలో తెదేపా నేతలు పీరికట్ల విఠల్ రావు, గురుటి సూర్యనారాయణ, అంబటి కృష్ణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలలో ఖాళీ సీట్ల భర్తీకి చర్యలు

**అరకులోయ, నవంబర్ 16, మేజర్‌న్యూస్:** అరకులోయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఖాళీగా ఉన్న సీట్లను భర్తీ చేసేందుకు చర్యలు తీసుకున్నట్టు ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. భరత్ కుమార్ నాయక్ తెలిపారు.స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో ఆయన విలేకరులతో ఆదివారం మాట్లాడుతూ 2025-2026వ విద్యాసంవత్సరానికి సంబంధించి ప్రథమ సంవత్సరం డిగ్రీలో



చేరేందుకు విద్యార్థినీ,విద్యార్థులు మిగులు సీట్లకు దరఖాస్తులు చేసుకోవచ్చన్నారు.తమ కళాశాలలో బికాం జనరల్, బికాం సి ఏ,బిఎస్సి కెమిస్ట్రీ, బిఎస్సి మ్యాచ్,బిఎస్సి కంప్యూటర్ సైన్స్ కోర్సులకు సంబంధించిన సీట్లు మాత్రమే ఖాళీగా ఉన్నట్టు ఆయన తెలిపారు.డిగ్రీ చదవడానికి ఆసక్తి కనబరిచే విద్యార్థినీ, విద్యార్థులు ఈ నెల 17వ తేదీ సోమవారం నుంచి కళాశాలలో చేరవచ్చని ఆయన చెప్పారు. అవసరమైన విద్యార్హత ధ్రువీకరణ పత్రాలు,కుల, నివాస ధ్రువపత్రాలు, ఆధార్ కార్డు,నాలుగు పాస్ ఫోటోలు తమ వెంట తెచ్చుకొని కళాశాలలో పేర్లు నమోదు చేసుకుని జాయినింగ్ అవ్వవచ్చని ప్రిన్సిపాల్ డాక్టర్ కె.భరత్ కుమార్ నాయక్ తెలిపారు.మరిన్ని వివరాల కోసం సంప్రదించవచ్చన్నారు.

## ఎల్ వీపీఈఐ ఆధ్వర్యంలో

**- మయోపియా కంటి వ్యాధి పై అవగాహన ర్యాలీ**



**విశాఖపట్నం, నవంబర్ 16, మేజర్‌న్యూస్:** ఎల్ వీపీఈఐ ఆధ్వర్యంలో మయోపియా కంటి వ్యాధి పై ప్రజల్లో అవగాహన కల్పించే లక్ష్యంతో ఆదివారం బీచ్ రోడ్ లో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్ వీ ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ కన్సల్టెంట్ పిడియాట్రిక్ ఆప్తాల్మలజిస్ట్ డాక్టర్ అదితి పారిఖ్ సమీర్ మాట్లాడుతూ పిల్లలను తల్లితండ్రులు మరియు ఉపాధ్యాయులు నిశితంగా పరిశీలిస్తుండాలని పిల్లలు అక్షరాలు మరియు వస్తువులను చూడటంలో ఇబ్బంది పడుతుంటే, బ్లాక్ బోర్డుపై అక్షరాలూ స్పష్టంగా కనిపించక పోతే వారికి వెంటనే నేత్ర పరీక్షలు చేయించాలని సూచించారు.

## ప్రజా స్పందన చూసి ఓర్వలేని కూటమి ప్రభుత్వం..

**– మండల విప్ వైశ్యరాజు కేశవరాజు**

**నరసన్నపేట, నవంబర్ 16, మేజర్‌న్యూస్:** పేదవాడి వైద్య విద్య కోసమే వైయస్సార్సీపి పార్టీ అధినేత వైఎస్ జగన్ మహత్తర సంకల్పం. ఆ సంకల్పాన్ని కూటమి ప్రభుత్వం అడ్డుకుంటే ప్రజలు ఎదిరిస్తారు.ప్రైవేట్ మెడికల్ కాలేజీల్లో కోట్ల రూపాయలు ఖర్చు పెట్టే పరిస్థితి వల్ల, పేద కుటుంబాల వారికి వైద్య విద్య అన్నది ఒక కలగానే మారిపోయింది. ఈ కఠిన నిజాన్ని మార్చాలన్న సంకల్పంతో, పేదవాడికి కూడా డాక్టర్ అయ్యే అవకాశం కల్పించాలన్న మహోన్నత ఆలోచనతో, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన



రెడ్డి రాష్ట్రంలో 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీల నిర్మాణాన్ని ప్రారంభించి, అందులో 5 కాలేజీలను తమ పదవీకాలంలో పూర్తి చేసి ప్రజలకు అందించారు.కానీ ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, "నిధులు లేవు" అనే కారణం చూపిస్తూ ఈ మెడికల్ కాలేజీలను ప్రైవేట్ (PPP) విధానానికి అప్పగించే ప్రయత్నం చేస్తూ, పేదల కలలను తాకట్టు పెట్టడం తీవ్రంగా అభ్యంతరకరం. ఈ ప్రజావ్యతిరేక నిర్ణయానికి వ్యతిరేకంగా, ప్రతిపక్షం బాధ్యతగా చేపట్టిన రాష్ట్రవ్యాప్త కోటి సంతకాల సేకరణ వైఎస్ జగన్ ఆదేశాల ప్రకారం కొనసాగుతోంది. ప్రతి నియోజకవర్గంలో ప్రజలు, విద్యార్థులు, అభిమానులు, నాయకులు ర్యాలీలుగా వెళ్లి స్థానిక MRO గారికి వినతిపత్రాలు సమర్పిస్తున్నారు. అదే క్రమంలో, నరసన్నపేట నియోజకవర్గంలో, మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణ దాస్ ఆదేశానుసారం,యువ నాయకులు, పోలాకి జడ్పీటీసీ ధర్మాన కృష్ణ చైతన్య ఆధ్వర్యంలో, 12-11-2025 తేదీన సుమారు 600 బైక్‌లతో (ఇసుక పోస్తే రాలనంత జనసంద్రం) భారీ ర్యాలీగా వెళ్లి, పోలీసులు అడ్డుకున్నా ఒప్పించి, నరసన్నపేట తహసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రం సమర్పించారు. ఈ ప్రజాస్వామ్య ర్యాలీని కూడా ఓర్చుకోలేని స్థానిక కూటమి నాయకులు పోలీసులపై వత్తిడి తీసుకువచ్చి, డాక్టర్ కృష్ణ చైతన్య సహా సుమారు 30 మంది వైఎస్సార్సీపీ నాయకులపై కేసులు పెట్టించడం నిజంగా దౌర్జన్యం తప్ప మరేమీ కాదు. ఒక డాక్టర్ గా వైద్య విద్య సమస్యలను బాగా అర్థం చేసుకున్న కృష్ణ చైతన్య , పేదవాడికి వైద్య విద్య అందించాలన్న మహదుద్దేశంతో నడిపిన ర్యాలీపై ఇలాంటి కేసులు పెట్టడం ప్రజాస్వామ్యానికి ప్రమాదం. కానీ వైఎస్సార్సీపీ నాయకులు ఈ కేసులకు భయపడరు. ప్రజా ప్రయోజనాల కోసం చేసే పోరాటం మరింత ఉత్సాహంతో కొనసాగుతుంది. ఇలాంటి దురుద్దేశపు కేసులు పెట్టించడం ద్వారా,ప్రజల్లో కూటమి ప్రభుత్వం మరింత చులకనకు గురవుతుందని, ప్రజల నమ్మకం మరింత దూరమవుతుందని నా గట్టి అభిప్రాయం వైశ్యరాజు కేశవరాజు, మండల విప్ అన్నారు.

## ప్రధాని మోదీ తోనే దేశాభివృద్ధి



**మెలియాపుట్టి, నవంబర్ 16, మేజర్‌న్యూస్:** బిహార్ గెలుపు తో ఎన్డీయే ప్రభంజనం దేశంలో మళ్ళీ కనిపించిందని పాతపట్నం నియోజకవర్గ బీజేపీ పార్టీ సమన్వయకర్త సలాన శరత్ కుమార్ అన్నారు.ఇటీవల బిహార్ ఎన్నికల్లో ఎన్డీయే గెలుపొందిన విషయం తెలిసిందే.ఆదివారం మెలియాపుట్టి మూడు రోడ్ల కూడలిలో బిజెపి పార్టీ నాయకులతో కలిసి విజయోత్సవ సంబరాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న 2029 ఎన్నికల్లో బీజేపీ ప్రభంజనం సృష్టిస్తుందని తెలిపారు. దేశ ప్రధాని మోదీ తోనే దేశం అభివృద్ధి సాధ్యమని దేశంలో అన్ని రాష్ట్రాలు విశ్వసిస్తున్నారన్నారు. స్థానిక సంస్థలకు బిజెపి నాయకులు,కార్యకర్తలు సిద్ధంగా ఉన్నామని తెలిపారు.అనంతరం జై బీజేపీ,జై మోదీ అంటూ నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సలానా రాఘవరావు, మండల అధ్యక్షులు రవికుమార్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వనజంగి రమేష్, మాజీ మండల అధ్యక్షులు నక్క వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## అపరిశుభ్రంగా గురుకులాలు అతిసారం తో విద్యార్థినిలు

### – వాంతులు విరోచనాలతో 23 మంది విద్యార్థినిలు అస్వస్థత

**కొయ్యూరు, నవంబర్ 16, మేజర్‌న్యూస్:** రాజేంద్రపాలెం గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో ఆహారం ఫుడ్ పాయిజన్ అవడంతో 23 మంది విద్యార్థినీలకు వాంతులు విరోచనాలు అయ్యాయి. కొంతమంది రాజేంద్రపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స పొందుతుండగా, పరిస్థితి విషమించిన మరి కొంతమందిని విశాఖ కేజీహెచ్ కి తరలించారు.



మధ్యాహ్నం మిగిలిన కూరలు, అదే పాత్రలో నిలవవుంచి, రాత్రి మరలా విద్యార్థినిలకు పెట్టడం వలన పాయిజన్ అయిందని సంబంధిత అధికారులు అనుమానిస్తున్నారు. ఈ సంఘటనకు సంబంధించి విద్యార్థినీలు ఇలా వివరించారు. శనివారం మధ్యాహ్నం బంగాళదుంప, గుమ్మడికాయ పప్పు తిన్నామని, మరల రాత్రి బంగాళదుంప పప్పు తిరగడం వలన వాంతులు విరోచనాలు సంక్రమించాయని విద్యార్థినీలు తెలిపారు. ఏ టి డబ్ల్యూ ఓ క్రాంతి కుమారును వివరణ కోరగా, కొంతమంది విద్యార్థులకు గత మూడు రోజులుగా జ్వరం సోకిందని, వారు రాత్రి భోజనం చేయడం వలన, అజీర్ణంతో వాంతులు విరోచనాలు సంక్రమించేయాని, మెరుగైన వైద్య సేవ నిమిత్తం ముగ్గురు విద్యార్థినీలను నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలించగా అక్కడ నుండి విశాఖ కేజీహెచ్ కు రిఫర్ చేశారని ఏ టి డబ్ల్యూ ఓ వివరణ ఇచ్చారు. ఇదిలా ఉండగా రాజేంద్రపాలెం పిహెచ్సిలో చేరిన విద్యార్థినులు ఒకే బెడ్ పై ముగ్గురు, అలాగే ఇద్దరూ సర్దుకున్న దయనీయ పరిస్థితి రాజేంద్రపాలెం ప్రాథమిక ఆసుపత్రిలో నెలకొంది. విషయం తెలుసుకున్న మండల అధ్యక్షుడు, వైసీపీ నేత బడుగు రమేష్ బాబు విద్యార్థినీలను పరామర్శించారు. మెరుగైన వైద్యం అందజేయాలని వైద్యులను కోరారు. అలాగే టిడిపి మండల అధ్యక్షుడు గొలిసింగి సత్యనారాయణ తోటి నాయకులు రాజేంద్రపాలెం సర్పంచ్ పీట సింహాచలం, పోటుకూరు సన్యాసిరావు, కొర్రు పుల్లయ్య, తదితర టిడిపి నాయకులతో కలిసి వసతి గృహాన్ని సందర్శించారు. ఆరోగ్య కేంద్రంలో చికిత్స పొందుతున్న విద్యార్థిణీలను పరామర్శించి, వివరాలు అడిగి తెలుసుకున్నారు.

## శివాలయం లో కళా మందిరం నిర్మాణానికి శంకుస్థాపన



**పెదబయలు, నవంబర్ 16, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలో గల భీమ లింగేశ్వర స్వామి ఆలయం సమీపంలో మినీ కళామందిర్ నిర్మాణానికి రూ 5 లక్షల నిధులు మంజూరు చేయడం జరిగిందని మండల జడ్పిటిసి కూడ బొంజు బాబు తెలిపారు. ఆదివారం శివాలయం ప్రాంగణంలో మినీ కళామందిరం పనులకు సంబంధించి శంకుస్థాపన చేసమని తెలిపారు . కళామందిరం నిర్మాణం జరిగితే భక్తులకు సదుపాయాలు కలుగుతుందని అన్నారు. పురాతన శివాలయంలో సరైన సదుపాయాలు లేక భక్తులు అవస్థలు పడుతున్నారని భక్తుల కోరిక మేరకు సదుపాయాలు కల్పనలో భాగంగా మినీ కళామందిరం మంజూరు చేయడం జరిగిందని తెలిపారు . దీనికి సంబంధించి ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర చొరవ తీసుకొని నిధులు మంజూరు చేశారని అన్నారు. భవిష్యత్తులో ఆలయానికి మరిన్ని సదుపాయాలు కల్పనకు కృషి చేస్తానని ఆయన అన్నారు ఈ కార్యక్రమానికి వైస్ ఎంపీపీ కొర్ర రాజబాబు, శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప సేవ పీఠం ప్రధాన గురు స్వామి నిక్కుల వెంకట సుబ్రహ్మణ్యం, శివాలయం ప్రధాన అర్చకులు శ్రీనివాస శర్మ అయ్యప్ప పీఠం నిర్మాణం అధ్యక్షులు గంపరాయి సూరయ్య మాజీ సర్పంచ్ పాంగి సింహాచలం,, రూడ లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆలోచింపచేసిన పోలీసుల అభ్యుదయ సైకిల్ ర్యాలీ



**రావికమతం, నవంబర్ 16, మేజర్‌న్యూస్:** మాదక ద్రవ్యాలు నిర్మూలన కోసం ప్రాణాలకు సైతం లెక్కచేయకుండా పనిచేస్తున్న పోలీసులు డ్రగ్స్ మహమ్మారి వలన భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని కోరుతూ పోలీసులే సైకిల్ ర్యాలీ చేపట్టడం కొత్తకోట గ్రామస్తులను ఆలోచింపజేసింది. డ్రగ్స్ వ్యతిరేకంగా జిల్లా పోలీసులు పాయకరావుపేట లో ప్రారంభించిన సైకిల్ ర్యాలీ ఆదివారం కొత్త కోటకు చేరుకుంది. చోడవరం ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.రాజు, కొత్తకోట సీఐ కోటేశ్వరరావు ల ఆధ్వర్యంలో గ్రామస్తులు పోలీస్ సిబ్బంది అధికారులు ర్యాలీకి ఘనంగా ఆహ్వానం పలికారు.. డ్రగ్స్ ఉపయోగించిన వ్యక్తుల భవిష్యత్తు నాశనం కాకుండా పోలీసులు చేపట్టిన యాత్ర పై కొత్తకోట గ్రామస్తుల లో అంతర్ మదనం చోటు చేసుకుంది. పోలీసులకు తాము కూడా సహకారాలు అందించి మత్తు పదార్థాల నిర్మూలనకు చేతనైన సహాయం చేయాలని పలువురు వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటుచేసిన బహిరంగ సభలో ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ రాజు, కొత్తకోట సిఐ కోటేశ్వరరావు లు మాట్లాడుతూ మత్తు పదార్థాలు సేవించడం, రవాణా వ్యాపారం వలన ఎన్నో కుటుంబాలు దిక్కులేని వారయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. డ్రగ్స్ కు అలవాటు పడిన యువత భవిష్యత్తు నాశనమైన ఉదాహరణలు చెప్పుకుంటూ పోతే పెద్ద గ్రంథమే అవుతుంది అన్నారు. ఇకనైనా ఇటువంటి మహమ్మారిలకు దూరంగా ఉండాలని కోరారు ఈ కార్యక్రమంలో రావిక మతం కొత్తకోట ఎస్సైలు రఘువర్మ శ్రీనివాస్, డిప్యూటీ ఎండిఓ సీతారామస్వామి తాసిల్దార్ అంబేద్కర్ తదితరులు పాల్గొన్నారు.

## రెయిన్ బో హాస్పిటల్స్ ఆధ్వర్యంలో

### – ప్రీమెచ్యూరిటీ పై అవగాహన వాకథాన్



**విశాఖపట్నం, నవంబర్ 16, మేజర్‌న్యూస్:** ప్రపంచ ప్రీమెచ్యూరిటీ దినోత్సవం సందర్భంగా రెయిన్‌బో చిల్డ్రన్స్ హాస్పిటల్ & బర్త్‌రైట్ బై రెయిన్‌బో ఆధ్వర్యంలో ప్రీమెచ్యూరిటీపై అవగాహన కలిగించే వాకథాన్‌ను నిర్వహించారు. ఈ వాకథాన్ స్థానిక రామకృష్ణ బీచ్ కాళీమాత గుడి దగ్గర ప్రారంభమై వైఎంసిఏ దగ్గర ముగిసింది. నెలలు నిండా కుండా ముందస్తుగా జన్మించు మరియు నవజాత శిశువులు గురించి, అట్టి పరిస్థితులు ఆయా కుటుంబాల పైన చూపే ప్రభావం పట్ల ఈ వాకథాన్ అవగాహన కలిగించే ప్రయత్నం చేసినది. ఈ సందర్భంగా విశాఖ లోని రెయిన్‌బో చిల్డ్రన్స్ హాస్పిటల్ కన్సల్టెంట్ నియోనాటాలజిస్ట్ డాక్టర్ వినయ్. బి మాట్లాడుతూ 2025 ఆరోగ్య సర్వే ప్రకారం భారతదేశంలో నవజాత శిశువుల మరణాలకు నెలలు నిండా కుండా జన్మించటం ఒక ప్రధాన కారణమని, దాదాపు 13 శాతం మంది పిల్లలు ముందస్తు శిశువులుగా జన్మిస్తున్నారని, 17 శాతం మంది తక్కువ బరువుతో జన్మిస్తున్నారని సర్వే సూచిస్తున్నది అన్నారు. 37 వారాల గర్భధారణకు ముందు జన్మించిన శిశువులు అనేక రకాల ఇబ్బందులు పుట్టుకతోనే ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. ఇలాటి విషయంలో సకాలంలో ప్రత్యేకమైన వైద్య సౌకర్యాలు నియోనాటల్ ఇంటెన్సివ్ కేర్ వంటివి శిశువుల ఆరోగ్య స్థితిని మెరుగుపరుస్తాయని మరియు రెయిన్‌బో చిల్డ్రన్స్ హాస్పిటల్‌లో ఆధునిక సాంకేతిక విధానాలు ఎన్ ఐసీ యూ ద్వారా ముందస్తుగా జన్మించిన ఎంతో మంది శిశువులను సంరక్షించారని చెప్పారు. రెయిన్‌బో చిల్డ్రన్స్ హాస్పిటల్‌లో ముందస్తు శిశువులకు అద్భుతమైన సంరక్షణను అందించే అనుభవజ్ఞులైన వైద్య బృందం ఉందని తెలిపారు.

## దుబాయ్ లో కాపు సంఘం ఆత్మీయ కలయిక లో పాల్గొన్న

### : ఎంవిఆర్



**అనకాపల్లి ప్రతినిధి, నవంబర్ 16, మేజర్‌న్యూస్:** మన అనుకునే వారు ఉంటే అది ఎక్కడైనా పర్వాలేదు అంటారు పెద్దలు. జీవన శైలిలో మార్పులు వలన, నిత్యం బిజీ లైఫ్ సాగిస్తున్న ప్రస్తుత పరిస్థితులలోమన వారి మధ్య కొంత సమయానినైనా గడిపితే ఆ కిక్కే వేరేగా ఉంటుంది. అటువంటి అవకాశం వస్తే మిస్ చేసుకోలేని వారే ఎక్కువగా కనిపిస్తుంటారు. అలాగే,అలాంటి అవకాశం కోసం ఎదురు చూసేవాళ్ళు ఉంటారనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదనే చెప్పవచ్చు. ఆదివారం దుబాయ్ లో కాపు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కాపు కుటుంబ సభ్యుల ఆత్మీయ కలయిక కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారవేత్త ముత్యాల వెంకటేశ్వరావు (ఎం వి ఆర్ ) అనకాపల్లి నుంచి వెళ్లి, ఆ కార్యక్రమంలో పాల్గొని తన పాత స్నేహితులను, కుటుంబ సభ్యులను చాలా కాలం తర్వాత మళ్లీ కలుసుకున్నారు. ఈ కలయికలో ఒకరినొకరు పలకరించుకుంటూ, పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఎం వి ఆర్ వారితో ఆనందంగా సమయాన్ని గడిపారు. ఈ సందర్భంగా ఎం వి ఆర్ మాట్లాడుతూ, ఇటువంటి అపూర్వమైన కార్యక్రమాలు మనకు ఉన్న స్నేహబంధాలను, కుటుంబ బంధాలను మరింత బలోపేతం చేయడానికి సహాయపడుతుందన్నారు. దీనిలో భాగంగా వివిధ రంగాల్లో స్థిరపడిన వాళ్లతో ఎం వి ఆర్ ముచ్చటించారు. దీని వలన నిర్దిష్ట విషయాలపై ఉన్నత స్థాయి చర్చలు, సమీక్షలు, పెట్టుబడులు వంటివి చర్చించే అవకాశం కలిగిందన్నారు. అదేవిధంగా, అందరూ ఆట పాటలు, చిలిపి పనులు వంటి సరదా కార్యకలాపాలలో మునిగి తేలామన్నారు. అనంతరం,అందరం ఆత్మీయ ఆతిథ్యం స్వీకరించామన్నారు. ఈ కార్యక్రమంలో దుబాయ్ దేశపు కాపు సామజిక ప్రతినిధులు, కాపు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సూత్ర వివాహ దుస్తుల ఫ్యాషన్ వస్త్ర ప్రదర్శన ప్రారంభం



**విశాఖపట్నం, నవంబర్ 16, మేజర్‌న్యూస్:** భారతదేశంలోని ప్రముఖ ఇండియన్ ఫ్యాషన్ ఎగ్జిబిషన్ సూత్రా నగరంలో నోవా టెల్ హొటల్ బీచ్ రోడ్డు వద్ద అద్వితీయమైన వివాహాది వేడుకలకు అవసరమైన వస్త్రాల ప్రదర్శనను ఏర్పాటు చేసినది. ఆదివారం ప్రారంభించిన ఈ ప్రదర్శన ఈనెల16, 17 తేదీలలో కేవలం రెండు రోజులు పాటు నిర్వహిస్తున్నట్టు నిర్వాహకులు తెలిపారు. ఈ ప్రదర్శనను ఉ.గం.10 నుంచి రా.గం.9 వరకు సందర్శకులు సందర్శించవచ్చునన్నారు. ఈ రెండు రోజుల ఫ్యాషన్ వేడుక హస్తకళ, లగ్జరీ మరియు చక్కదనం యొక్క అసాధారణ ప్రదర్శనకు హామీ ఇస్తుందని, నైపుణ్యతతో హస్తకళాత్మకంగా ప్రముఖ డిజైనర్లు రూపొందించిన ఎన్నో రకాల దుస్తులు ఇక్కడ అందుబాటులో ఉంచామన్నారు. ఈ ప్రదర్శనలో భారత దేశం నలుమూలల నుండి సేకరించి తెచ్చిన వివాహ వేడుకలకు మరియు శీతాకాలానికి అవసరమైన అన్ని రకాల దుస్తులు, వధువుకు కావలసిన అలంకరణ సామగ్రి, డిజైనర్ దుస్తులు, ప్రత్యేక వేడుకలకు ధరించు అద్భుతమైన ఫ్యాషన్ సమకాలీన వస్త్రాలు మొదలైన ఎన్నో రకాల దుస్తులు అన్నీ ఒకేచోట అందుబాటులో ఉంచామన్నారు. ఈ రెండు రోజుల ఫ్యాషన్ వస్త్ర ప్రదర్శన హస్తకళ, లగ్జరీ మరియు చక్కదనం మిలితమిన్ ఒక గొప్ప అనుభూతిని కలిగిస్తుందన్నారు. ఎగ్జిబిషన్ పూర్తిగా ఉచితమని, ఈ ప్రదర్శనలో సేఫ్టీ పింజ్ వారణాసి, అనురాగ్ గోల్డ్ జ్యువెలరీ, టెక్నో డార్జీ, కిడ్స్ వండర్‌ల్యాండ్ అడ్డిటా బోటిక్.. సాఖ్ యూనిక్ క్లాతింగ్ మొదలైన ప్రతిష్టాత్మక సంస్థలు పాల్గొన్నట్టు చెప్పారు.

## ఘనంగా శ్రీ సాయి బిల్వర్చన కార్యక్రమం



**అనందపురం, నవంబర్ 16, మేజర్‌న్యూస్:** ఆనందపురం మండలంలో బంటుపల్లి వారి కల్లాలు రోడ్డులో గల శుభశ్రీ ఫంక్షన్ హాల్ వద్ద జరిగిన శ్రీ సాయి విల్వర్చన కార్యక్రమంలోభక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. హిమాలయ యోగి సంతు వేదానంద స్వామి పురోహితుల సమక్షంలో ప్రత్యేక పూజలు నిర్వహించగా, భక్తులంతా భక్తిపూర్వకంగా నైవేద్యాలు సమర్పించారు.అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టి భక్తులకు స్వామి వారి చేతుల మీదగా ప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం విజయవంతంగా జరిగేందుకు ఆనందపురం గ్రామానికి చెందిన మామిడి తిరుమలేష్, షినగం అప్పలరాజు,శివ యోగి, శివప్రసాద్ మాస్టర్, దొంతల సత్యం, కర్రోతు సత్యం , వైజాగ్ శిష్య బృందం అన్ని ఏర్పాట్లను సమర్ధంగా నిర్వహించారు.

## ఆంధ్ర విశ్వవిద్యాలయం పూర్వ విద్యార్థుల మహోన్నత సమావేశం

**విశాఖ ఎడ్యుకేషన్, నవంబర్ 16, మేజర్‌న్యూస్:** పూర్వ విద్యార్థుల చేయూత: ఏయూ శతాబ్ది వేడుకలకు రూ.70 లక్షల విరాళం, అకడమిక్ సహకారం ఆంధ్ర విశ్వవిద్యాలయం (ఏయూ) శతాబ్ది ఉత్సవాల వేళ, పూర్వ విద్యార్థుల భాగస్వామ్యంపై నిర్వహించిన సదస్సు నేడు వైవిఎస్ మూర్తి ఆడిటోరియంలో అత్యంత విజయవంతమైంది. విశ్వవిద్యాలయం అభివృద్ధి, భవిష్యత్ ప్రణాళికలు, ముఖ్యంగా శతాబ్ది కార్యక్రమాలపై ఉపకులపతి పూర్వ విద్యార్థులతో సమావేసం అయ్యారు. ఈ సమావేశంలో పూర్వ విద్యార్థులు గణనీయమైన ఆర్థిక విరాళాలు, అకడమిక్ సహకారాన్ని అందించడానికి ముందుకు వచ్చారు. శతాబ్ది లక్ష్యాలను వివరించిన ఉపకులపతి తమ ప్రసంగంలో శతాబ్ది కార్యకలాపాల పురోగతిని, తలపెట్టిన నూతన కార్యక్రమాలను వివరించారు. అనంతరం, పూర్వ విద్యార్థులు 'సామాజిక ప్రభావాన్ని' పెంచే కీలక కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని ఆయన హృదయపూర్వకంగా విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా: గ్రామీణ అనుసంధానం కార్యక్రమం: క్లస్టర్ స్థాయి కార్యకలాపాలు గిరిజన విద్యార్థుల సంక్షేమం, నైపుణ్యాభివృద్ధికి సంబంధించిన పథకాలు, విద్యాపరమైన శ్రేష్ఠతను, సామాజిక విస్తరణను ముందుకు తీసుకెళ్లడంలో పూర్వ విద్యార్థుల అనుభవం, వనరులు ఎంతో అవసరమని ఆయన ఉద్ఘాటించారు. క్యాంపస్ అభివృద్ధికి, పరిశోధనలకు రూ. 70 లక్షల భారీ విరాళం. ఈ సదస్సులో ప్రముఖ పూర్వ విద్యార్థి, రసాయన శాస్త్రం విభాగం పూర్వ విద్యార్థి, ప్రస్తుతం అమెరికాలోని వియాట్రిస్ లో గ్లోబల్ క్వాలిటీ ఇన్వెస్టిగేషన్స్, రెగ్యులేటరీ కమ్యూనికేషన్స్ హెడ్ గా పనిచేస్తున్న డా. దేవా హెచ్. పూరణం కీలక ప్రకటన చేశారు. ఉపకులపతి విజ్ఞప్తికి స్పందిస్తూ, ఆయన మొత్తం రూ.70 లక్షల విరాళాన్ని ప్రకటించారు. క్యాంపస్ బ్యూటిఫికేషన్ కార్యక్రమం కోసం రూ.50 లక్షలు మరియు అధునాతన పరిశోధనలను



ప్రోత్సహించేందుకు పోస్ట్ డాక్టోరల్ ఫెలోషిప్ల స్థాపన కోసం రూ.20 లక్షలు. డా. పూరణం తమ పూర్వ విద్యాలయం పట్ల ఉన్న భావోద్వేగాలు, మధుర స్మృతులను పంచుకున్నారు, ఇది ఇతరులకు స్ఫూర్తినిచ్చింది.ప్రముఖులకు అభినందనలు, అకడమిక్ సహకారం. ఉపకులపతి విశ్వవిద్యాలయానికి సహకరించిన ఇతర ప్రముఖులకు కృతజ్ఞతలు తెలిపారు: ఐఐటీ ఢిల్లీ మాజీ డైరెక్టర్, సివిల్ ఇంజనీరింగ్ విభాగం పూర్వ విద్యార్థి అయిన ప్రొఫెసర్ వి.ఎస్. రాజు -ఏయూలో పోస్ట్ డాక్టోరల్ ఫెలోషిప్ ను ఏర్పాటు చేసినందుకు అభినందనలు తెలిపారు. ఐఐటీ భువనేశ్వర్ మాజీ డైరెక్టర్ ప్రొఫెసర్ ఆర్.వి. రాజ్కు కుమార్ ఇంజనీరింగ్ కళాశాల పూర్వ విద్యార్థుల సంఘానికి రూ.7.5 లక్షలు విరాళం ఇచ్చినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు విలువైన సూచనలు ఇవ్వడంతో పాటు, పలువురు విద్యా బోధన లో సహకరించడానికి ముందుకొచ్చారు. కాలేజ్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి. గిరిజ శంకర్, పూర్వ విద్యార్థుల సహకారంతో తమ కళాశాల సాధించిన విజయాలను వివరించారు.ఈ కార్యక్రమం ఆంధ్ర విశ్వవిద్యాలయానికి, ప్రపంచవ్యాప్తంగా ఉన్న దాని పూర్వ విద్యార్థుల నెట్వర్క్ మధ్య ఉన్న బంధాన్ని మరింత బలోపేతం చేసింది. రాబోయే శతాబ్దంలో వృద్ధి, సహకారం కోసం పటిష్టమైన పునాదిని వేసింది.

# వెన్నుపోటు రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్ చంద్రబాబు నాయుడు

**విశాఖ సిటీ, నవంబర్ 16, మేజర్‌న్యూస్:** ఎన్నికల ముందు విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణకు అండగా ఉంటామని, కేంద్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ ఏర్పాటైన తర్వాత ప్లాంట్ ప్రైవేటీకరణ కాకుండా అడ్డుకుంటామని హామి ఇచ్చిన చంద్రబాబు.. ఇప్పుడు ఉత్తరాంధ్రా ప్రజలకు, ఉక్కు ఉద్యోగులకు వెన్నుపోటు పొడిచారని వైయస్సార్సీపీ విశాఖ జిల్లా అధ్యక్షుడు కేకే రాజు ఆగ్రహం వ్యక్తం చేశారు. విశాఖపట్నం వైయస్సార్సీపీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ... వెన్నుపోటు రాజకీయాలకు చంద్రబాబు నాయుడు కేరాఫ్ అడ్రస్ అని.. కేవలం తన కుమారుడు రాజకీయ భవిష్యత్ కోసం ప్లాంట్ ప్రైవేటీకరణకు చంద్రబాబు సహకరిస్తున్నారని స్పష్టం చేశారు. ఇది ముమ్మాటికీ ఉత్తరాంధ్రాకు తీరని ద్రోహమని.. చంద్రబాబుపై ధ్వజమెత్తారు. విశాఖలో జరుగుతున్న పెట్టుబడుల సదస్సు అట్టర్ ఫ్లాప్ కావడంతో... చంద్రబాబు ఆ కోపాన్ని స్టీల్ ప్లాంట్ కార్మికులపై చూపిస్తున్నారని ఆక్షేపించారు. ఉత్తరాంధ్రాలో ఖరీదైన భూములను ఇప్పటికే తమ వారికి పప్పుబెల్లాల్లా కట్టబెట్టిన చంద్రబాబు కన్ను.. ఇప్పుడు లక్షల కోట్ల ఖరీదైన స్టీల్ ప్లాంట్ భూములపై పడిందని... అందుకే ప్రైవేటీకరణకు మద్ధతిస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వం ఎన్ని కుట్రలు చేసినా... వైయస్.జగన్ ఆధ్వర్యంలో స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైయస్సార్సీపీ పోరాటం చేస్తుందని కే కే రాజు స్పష్టం చేశారు. ఇంకా ఆయన ఏమన్నారంటే..

### కూటమి పెట్టుబడుల సదస్సు అట్టర్ ఫెయిల్...

కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో విశాఖలో సీఐఐ సమ్మిట్ పెట్టుబడుల సదస్సు నిర్వహిస్తున్నారు. మూడు నెలలుగా ఈ సమ్మిట్ లో వచ్చే పెట్టుబడులు గురించి, చంద్రబాబు సంపద సృష్టి గురించి, దేశ, విదేశాల్లో సైతం పర్యటించి ఆయన తనయుడు లోకేష్ ని రాజకీయంగా పైకి లేపే ప్రయత్నం చేశారు. దీని కోసం మొంధా తుపాన్ లో ప్రజల కష్టాలను సైతం పట్టించుకోలేదు. తుపాన్ లు వస్తుంటాయి, పోతుంటాయి అదేమంత పెద్ద విషయం కాదన్న రీతిలో వ్యవహరించిన ప్రభుత్వ తీరును ప్రజలందరూ గమనించారు. రెండు రోజులు జరిగిన పెట్టుబడుల సదస్సుపై... కొంతమంది ప్రతినిధులు, టీడీపీ నాయకులు, కూటమి సానుభూతిపరులైన వ్యాపారులు సైతం పెదవివిరుస్తున్నారు. వీరంతా ప్రభుత్వం ఆశించిన మేరకు సదస్సు విజయవంతం కాలేదు... ప్రభుత్వ హడావుడి తప్ప నిర్దేశించుకున్న లక్ష్యంలో కనీసం 50 శాతం పెట్టుబడులు కూడా రాలేదని చెబుతున్నారు. దానికి నిన్న చంద్రబాబు నాయుడు గారు సమ్మిట్ లో విశాఖ ఉక్కు గురించి అసహనంతో మాట్లాడిన మాటలే నిదర్శనం. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాల్లో వెన్నుపోటు అనే మాట వెంటే గుర్తుకు వచ్చేది నారా చంద్రబాబు నాయుడు మాత్రమే. కాళ్లు కడిగి కన్యాదానం చేసి, రాజకీయంగా భవిష్యత్తును ప్రసాదించిన ఎన్టీరామారావు గారికి 1995లో వెన్నుపోటు పొడిచి ముఖ్యమంత్రి పీఠం కైవసం చేసుకున్నప్పటి నుంచి.. ఇవాల్టి వరకు ప్రతి ఎన్నికల ముందు ప్రజలకు తియ్యనైన మాటలతో నమ్మించి... తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన మాట నిలబెట్టుకోకుండా ప్రజలను వంచించడం చంద్రబాబు నైజం. అదే ఆయన రాజకీయం.



### లక్షల కోట్ల ఖరీదైన స్టీల్ ప్లాంట్ భూములపై చంద్రబాబు కన్ను

అదే విధంగా 2024 ఎన్నికల ప్రచారంలో చంద్రబాబు నాయుడు విశాఖ ఉక్కుకు సంబంధించి మాట్లాడిన మాటలు అందరూ చూశారు. వాటన్నింటినీ మర్చిపోయి... నిన్న స్టీల్ ప్లాంట్ ను తెల్లఏనుగుతో పోల్చుతూ... ప్లాంట్ కార్మికులే నష్టాలకు కారణం అని మాట్లాడారు. ఒకవైపు ఆంధ్రుల ఆత్మాభిమానం, ఆంధ్రుల హక్కు, విశాఖ ఉక్కు అన్న నినాదంతో వేలాదిమంది రైతులు, వేలాది ఎకరాల భూములను ఈ రాష్ట్ర భవిష్యత్ కోసం త్యాగం చేయడంతో పాటు, 32 మంది ప్రాణత్యాగాల ఫలితంగా విశాఖ ఉక్కును సాధించుకుంటే... ఇవాళ చంద్రబాబు నాయుడు ఆంధ్రుల ఆత్మగౌరవాన్ని తన కొడుకు రాజకీయ భవిష్యత్తు కోసం ఢిల్లీ వీధుల్లో తాకట్టు పెడుతున్నారు. ఉక్కు ప్రైవేటీకరణ విషయంలో కేంద్ర ప్రభుత్వానికి పూర్తి సహాయసహకారాలు అందిస్తున్నారు.

### ఎన్నికల్లో ఇచ్చిన హామీలేమయ్యాయి...

చంద్రబాబు, పవన్ కళ్యాణ్ తో పాటు కూటమి నేతలను సూటిగా ఒక్కటే ప్రశ్నిస్తున్నాం. ఎన్నికల్లో మీరు చెప్పిన మాటలేంటి? పచ్చి అబద్దాలు, తియ్యని మాటలు చెప్పి.. ఎన్నికల్లో గెలిచిన తర్వాత కనీస చిత్తశుద్ధి లేకుండా, ఏకపక్షంగా స్వార్ధపూరిత రాజకీయాలకు మీ వైఖరే నిదర్శనం. విశాఖ ఉక్కుపై చంద్రబాబు, లోకేష్, పవన్ కళ్యాణ్ తో పాటు కేంద్ర మంత్రి వర్గంలో ఉన్న రామ్మోహన్ నాయుడు విపరీతంగా ప్రగల్భాలు పలికారు. డబుల్ ఇంజన్ సర్కారు ఆధ్వర్వంలో స్టీల్ ప్లాంట్ కు కేప్టివ్ మైన్స్ కేటాయిస్తామన్నారు. కేంద్రంలో ప్రధాని మోదీని ఒప్పించి... పూర్తిగా స్టీల్ ప్లాంట్ ఉద్యోగులు, కాంట్రాక్ట్ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటు స్టీల్ ప్లాంట్ ను ప్రభుత్వ రంగంలోనే కొనసాగిస్తాం.. ఆ మేరకు కేంద్రంలో ఒప్పందం చేసుకున్నామని మాట్లాడారు. కానీ ఇవాళ ఉత్తరాంధ్ర ప్రజలను పచ్చి మోసం చేస్తున్నారు. ఈప్రాంత ప్రజలను కూటమి నేతలు ఎంత చులకనగా చూస్తున్నారంటే... జనసేన పార్టీ అధ్యక్షుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ విశాఖపట్నంలో పార్టీ ప్లీనరీ సమావేశం పెట్టి... పదే, పదే స్టీల్ ప్లాంట్ గురించి మాట్లాడకూడదు.. మోదీ, అమిత్ షాలు చాలా బిజీగా ఉంటారు. వాళ్లకు కొద్దిగా బ్రీఫ్ చేస్తే సరిపోదుంతని మాట్లాడతారు. మరోవైపు సీఎం చంద్రబాబేమో... పెట్టుబడులు సదస్సు ఫెయిల్ కావడంతో మీ ఆవేశాన్ని, అహంకారాన్ని ఉక్కు ఉద్యోగులు, కాంట్రాక్ట్ కార్మికుల మీద చూపిస్తూ... వారిమీద నిందలు వేస్తున్నారు. మీకు కేంద్ర ప్రభుత్వం మీ మీద ఆధారపడి నడుస్తున్నా మీరు కేంద్రాన్ని ప్రశ్నించే పరిస్థితిలో లేరు. మీరు 2014-19 వరకు దోచుకుని, దాచుకున్న మీ అవినీతి, గతంలో మీ మీదున్న కేసుల నేపథ్యంలో, మీ ఆస్తులను కాపాడుకోవడానికి విశాఖ ఉక్కు, ఉత్తరాంధ్ర ప్రాంత భవిష్యత్తును ప్రశ్నార్ధకం చేస్తున్నారు.

### మీ లొసుగులు కోసం రాజీ...

స్టీల్ ప్లాంట్ గురించి ఎన్నికల ముందు మీరు చెప్పినదేమిటి.. ఇవాళ మీరేం చెబుతున్నారని పాత్రికేయుల ప్రశ్నిస్తే మీకు బుద్ధుందా అని వారిపైనా చంద్రబాబు నాయుడు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాడు. పనిచేయకుండా పడుకుంటే ఎలా లాభాల్లోకి వస్తుందంటూ కార్మికుల మీద నోరు పారేసుకున్నారు. కూటమి ప్రభుత్వం ప్రజల ఇచ్చిన అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ పాలన మరిచి మొద్దు నిద్రపోతుంది. అభివృద్ధి, సంక్షేమం, శాంతి భద్రతలను గాలికొదిలి... వ్యవస్థలను నిర్వీర్యం చేశారు. ఇప్పుడు స్టీల్ ప్లాంట్ విషయంలో కూడా ఇచ్చిన హామీలు అమలుచేయలేక... ఆడలేక మిద్దెలను ఓడిపోమ్మన్నట్టు... మీడియాపై విరుచుకుపడుతున్నారు. ఇవాళ చంద్రబాబుకు కేంద్రంతో లొసుగులు, లావాదేవీలు లేకపోతే.. ఏపీ రాష్ట్ర భవిష్యత్తు కోసమే మీరు కేంద్రంతో పొత్తు పెట్టుకున్నట్లైతే... విశాఖ స్టీల్ ప్లాంట్ కోసం మీ మద్ధతు ఉపసంహరించుకుంటామని చెప్పండి. తక్షణమే కేంద్రం దిగి వస్తుంది. అవన్నీ మర్చిపోయి.. సమస్యను పక్కదోవ పట్టించడం కోసం.. అధికార అహంకారంతో మాట్లాడుతున్న మీ మాటలను తీవ్రంగా ఖండిస్తున్నాం. పెట్టుబడుల పేరుతో మీరు ప్రజలను మోసం చేస్తున్నారు. మీకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే... ఉత్తరాంధ్రా ప్రాంత అభివృద్ధికి కట్టుబడి ఉన్నామనుకుంటే.. ఆంధ్ర అభివృద్ధికి గ్రోత్ ఇంజన్ లాంటి విశాఖ స్టీల్ ప్లాంట్ కాపాడ్డానికి చిత్తశుద్ధితో పనిచేయండి. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ జరగకుండా ప్రభుత్వ రంగంలో కొనసాగేలా మేం బీజేపీపై ఒత్తడి తెస్తామని, స్టీల్ ప్లాంట్ కి సొంత ఘనులు తీసుకొచ్చి తీరుతామని, ప్లాంట్ ప్రైవేటీకరణ జరగదని పవన్ కళ్యాణ్ ఎన్నికల్లో పదే, పదే హామీ ఇచ్చారు. ఎన్నికలకు మందు అనేక హామీలిచ్చిన చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లు కార్మిక సంఘాల ప్రధాన డిమాండ్లను నెరవేరుస్తూ ప్లాంట్ ప్రవైటీకరణ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవడంతోపాటు, కార్మికులపై మీరు మాట్లాడిన మాటలను వెనక్కి తీసుకుని క్షమాపణ చెప్పాలి. ప్లాంట్ ను 32 విభాగాలుగా విభజించి ప్రైవేటీకరణ కోసం పిలిచిన టెండర్లను కూడా రద్దు చేయాలి. ఇంకా మొదలుకాని మిట్టల్ ప్లాంట్ కు నా చొరవతోనే సొంత గనులు కేటాయించారని నిస్సిగ్గుగా చెప్పుకుంటున్న చంద్రబాబు నాయుడు ప్రభుత్వ రంగంలో ఉన్న విశాఖ ఉక్కుకు ఎందుకు సొంత గనులు కోసం ప్రయత్నించడం లేదని కే కే రాజు నిలదీశారు. కార్మికులకిచ్చిన హామీ మేరకు ప్లాంట్ ప్రైవేటుపరం కాకుండా చంద్రబాబు ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని కేకే రాజు డిమాండ్ చేశారు. లేని పక్షంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో విశాఖ ఉక్కు పరిశ్రమ పరిరక్షణకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేసారు. స్టీల్ పరిరక్షణ సమితి రూపొందించే కార్యాచరణ ప్రణాళికకు అండగా ఉంటామని కే కే రాజు తేల్చి చెప్పారు.ఈ సమావేశంలో సమన్వయ కర్త తిప్పల శ్రీనివాస్ దేవన్ రెడ్డి , మొల్లి అప్పారావు తదితరాలు పాల్గొన్నారు.